# భగవద్గీత-పరిచయం

ఓం :భగవద్గీత 18 అధ్యాయముల నిత్యానుసరణీయ భగవద్ వాక్కు.సనాతన ధర్మము అనుసరించేవారికే పరిమితముగాక అన్య మతముల, అన్ని వర్గముల మానవు లకు మార్గదర్శన కలుగజేయు సత్యదర్శని.భగవద్స్వరూపము నిర్ణయించి మానవులలో నాస్తికులు లేకుండ చేయగల గ్రంథము. అందరు భగవద్గీత హిందువుల మతగ్రంథమని ,బైబిల్, ఖురాన్ ల తో పోల్చుకుని అస్దేముందో కూడ తెలుసుకునే ప్రయత్నం చేయరు .సనాతన ధర్మపరులకు ఆరాధనీయ గ్రంధమైతే మిగిలినవారికి సహితం ఆచరణీయ సూత్రాలను బోధించే గ్రంథము.

భగవద్గీత ప్రతిపాదించే సూత్రాలు అందరికి ఆమోదయోగ్యమైనవే అనుటలో అతిశయోక్తి లేదు. ఆ సూత్రాలు ఇవి: 1.ఈ విశ్వం , విశ్వంలో నున్న చరాచర వస్తుసముదాయం అంతా బ్రహ్మము తో నిండివుంది. బ్రహ్మమే అంతయు అంతేకాక అంతయు బ్రహ్మమే.దీనినే సచ్చిదానందామని,మహేశ్వరుడని, జగన్మాత అనీ పిలుచుకుంటారు.

2 . అందువలన ఈ విశ్వములో వున్న అన్ని జీవరాసులు , అందలి అంతర్భాగమైన మానవ జీవులూ బ్రహమే.

ఈ రెండు ప్రతిపాదనలవలన బ్రహ్మము కాలాతీతము,అప్రమేయము మరియు అపరిమితము అవుతున్నది

3. ఈ జీవరాశికి తాము బ్రహ్మమని తెలియకపోవడానికి కారణం **మాయ** . ఈ తెలుసుకోనకపోయే పరిస్థితి ని **అవిద్య, అజ్ఞానం** అంటారు.

4 ఈ జీవరాసులన్నిటి కంటెను మానవ జీవి ఉత్కృష్టము.మానవ జీవికి బుద్ధి అనేది మిగాతజీవులకులేని గొప్పవిశేషం. దానివలన మానవుడు స్వయం నిర్ణయం చేసికునే వెసులుబాటు వున్నది .

5 ఈ జీవరాసుల ఉత్పత్తి,జీవనము వాటి వాటి **కర్మ**లవల్లనే లభిస్తున్నవి.

4, 5 ప్రతిపాదనలవలన మానవ జీవితం మలచుకోవడానికి కొంతవరకు వీలున్నది అని తెలిసికోవలయును.మానవులు అంతా తమకి ఆనందం కావాలనే ప్రతి నిమిషం కోరుకుంటారు. బ్రహ్మము సత్చిదానందము. ఆనందం కోరుకునే మానవుడు తనకు ఎల్లప్పుడూ వుండే ఆనందమే కోరుకుంటాడు.అనగా అట్టి ఆనందము సచ్చిదానందము దొరికినప్పుడే సాధ్యము. కావున ప్రతిమానవుడు బ్రహ్మమును పొందటమనే దానిని తన ద్యేయముగా జీవనము చేయవలేననుది ప్రతిపాదిమ్పబడుచున్నది. అంతేకాక ప్రతిజీవి ఎప్పుఉదోతప్పక ఈ ఆనందమెట్లు పొందవలయుననే ప్రశ్నవేయును.ముందుగా జీవి మానవ జన్మమేత్జన్మమెత్తి తర్వాతగాని ఈ శోధన లేక సాధన చేయవీలులేదని గ్రహించావలయును. ఎందుకంటే ఈ సాధన మనస్సు మీద ఆధారపది ఉంటుంది. అందువల్ల మానవ జీవితము దొరకిన జీవి తనకొచ్చిన అవకాసం ఉపయోగించుకొని తన ఉనికిని తెలుసుకొనేందుకు ప్రయత్నిస్తాడని, దానికి ఒక సమగ్ర పద్ధతి అవసరం ఉంటుందనీ తెలుసుకున్న పూజ్యులు, పూర్వులు, మహాత్ములు తసము అనుభవము ద్వారా తెలుసుకున్న, వేదప్రదిపాదితమైన సత్యమును ఇప్పటి మానవాళికి తెలుపు గ్రంథము భగవద్గీత.

# భగవద్గీత-పరిచయం

ధర్మము: ఏ దైతే ధరిస్తుందో దానిని ధర్మమని అంటారు. ఉదాహరణకి నీటి కి రుచి రంగు లేవు అనేవి నీటి ధర్మము. మానవుడు సమాజ జీవి. సమాజంలో ఒకరికొకరితో సంఘర్షణ లేకుండా బ్రతకటానికి కొన్ని కట్టుబాట్లు నిర్ణయించుకుంటారు. అ కట్టుబాట్లే సమాజానికి ధర్మములు. ధర్మములకు తర తమ భేదములు లేవు. మానవులు తోటి మానవులను చంపుట (శరీరమును నాశనము చేయుట ), తినుట అధర్మమము అని నిర్ణయించిన తరువాత ఎవరైనా ఆపని చేసిన సమాజ పరిధిలో దండనకు పాత్రులవుతారు. అదే యుద్ధములో ఒకరినొకరుచంపుట అధర్మము కాదని సమాజము నిర్ణయించినది కావున ఆ క్రియకు శిక్ష లేదు. అనగా ధర్మ మనేది సమయానికి,సందర్భమునకు వేరుగావుండి, ఏది ధర్మమో ఏది అధర్మమో నిర్ణయించుట వ్యక్తికీ వదలబడింది. ఆ వ్యక్తీ సామాజిక ధర్మాలు వ్యక్తీ ధర్మాలు , పరిస్తితి ని అనుసరించి నిర్నయించాలి. అతనిలి నిర్ణయించటం తెలియకపోతే సహాయం తీసుకోవాలి. చాల వరకు ధర్మమనేది వినికిడివల్లను,అబ్యాసము వల్లను అధ్యయనము వల్లను వస్తుంది. ప్రతి ప్రాణికి ధర్మముంటుంది.మానవునికి ధర్మమూ విషయములో చాల నిష్కర్షగా చెప్పవలసిన ధర్మములు చాల వున్నాయి.మానవ పుట్టుకవలన ముఖ్యమైన ధర్మము తనకివ్వబడిన మనస్సును సక్రమముగాతనకు ఉపయోగేతట్లును, ప్రగతి పథములో నడిపించేతటందుకు ఇతరజీవులను ఎవిధము గా బాధించనట్లును పనిచేయించాలి. మానవుడు కుటుంబము వ్యవస్థ లో భాగము కనుక కుటుంబ వ్యవస్థ ధర్మమూ కూడ పాటించాలి. మానవ సమాజం చేసిన నియంత్రణ కూడ మానవునకు పాటించవలసిన ధర్మము. ఈ ధర్మము వేదము రూపొందించిన పరిధి లో ఉండాలి, ఎందుకంటే వేదము సర్వధర్మములకు ధర్మము.

ప్రగతిపథం లో మానవ పయనమనగా మానవుడు అనవర్తము కోరుకునే ఆనందము సంపూర్ణ ఆనందము లేక సచ్చిదానందము గా నుండే స్థితి కి చేరుట. మానవులందరూ ఈ చింతన చేయకపోవడం కొంత ఆశ్చర్య కారణనముతుంది. అందరు మానవులూ ఒకే కర్మను చేసి వుండరుగదా! కాని మానవజన్మ పొందటము సత్కర్మవల్లనే వీలగునని తర్కము ప్రకారము తెలిసికొనవలయును. మానవుల లో అందరూ ఒకేవిధముగా ఉండరు. వారు వారివారి కర్మలననుసరించి ప్రారబ్ద కర్మ ఏర్పడగా మానవ జన్మ పొందుతున్నారు. వారిలో కొందరు మాత్రమువారి నిజమైన పథం తెలుసుకుని పయనిస్తారు.అధికమైన మానవాళి ఆ దారి తెలిసికోలేక ప్రాపంచిక సంబంధమైన క్షణిక ఆనంద మిచ్చే అర్థము తోప్రాతిపదిక గా వున్న కామ్యములను (కోరికలను ) తీర్చుకోనుతయే ధ్యేయముగా జీవించి తమ సంచిత కర్మను పెంచుకొని మోహము నకు లోబడి జన్మ మృత్యు చక్రములో తిరుగుతుంటారు. మానవులు ఏ దశలో వున్నా వారికి సరియైన మార్గము చూపే ఏకైక గ్రంథము భగవద్గీత. మానవుని ధ్యేయము సచ్చిదానందము ను పొందుట లేక చేరుట ఎందుకు ముఖ్యమో, దానిని ఎట్లు పొందాలో తెల్పే గ్రంథము. ఇందు మానవులలోనున్న తర తమ భేదములు గుర్తించి వారి వారి రుచుల కు అనుగుణంగా వారికి తగిన మార్గము సుచించుతుంది ఒకవేళ మానవుడు భగవద్గీత ను నిరసింపదలచిన దానిని చదివిన తరువాత మాత్రమే చేయాలిగ దా! చదవకుండా దానిపై అభిప్రాయము ప్రకటింప బూనటం అవివేకమనిపించుకోదా? నిరక్షరాస్యులకు గీత లోని పర మార్థము తెలిసికొనుట వినుట తో సాధ్యమేకడా.

# భగవద్గీత-పరిచయం

మానవునకు ఆకలి తీరి మిగిలిన అవసరములు తీరిన తరువాత సంతుష్టుడు కావలయునుగాదా! కాని అధికమైన ధనము, అత్యంత అధికారము కలిగిన తరువాత కూడా సంతుష్టి కలుగక తెలియనిదానికై ప్రయత్నము చేయడం లేదా ఇంకా ఎక్కువ ధనము కోసరము , ఆ ధనమును రక్షించు కొరకు అధికారము ఇట్లు ఒకదాని తర్వాత ఒకటి కోరుతూసేవుంటాడు. ఈ కోరికలకు మితములేదు. అందువలన ఆనందము కలుగదు. కలుగాకపోగా దుఃఖము మిగులుతుంది. ఈ విషయము అనుభవువములో అందరు గమనించే దయినా,*సహజముగా దానిని గుర్తించక మరల ఎట్లుక్రొత్త కోరికతో ఆనందము పొంద ప్రయత్ని స్తునేవుంటాడు. ఇట్లెందుకు జరుగుతుంది ? తెలుసుకోవాలనే కుతూహలం అందరికి కాకపోయినా కొందరికైనా వుంటుంది. అనంత* కాలములో ఒకప్పుడు కాకపోయినా పేరొక్కప్పుడు మానవుడు తప్పక ఈ ప్రశ్నలకు సమాధానాలు ,ఆ అపరిమిత ఆనందం సాధ్యమా , సాధ్యమైతే ఎట్లు దానిని పొందాలి యని కోరుతాడు.

భగవద్గీత సరిగా వీటినే ద్రుష్టిలోనుంచుకుని విపులముగా ఈ ప్రశ్నల కేకాక , జీవుల ఉత్పత్తి, దానికి మూలము ,వాని గమ్యము, అందుకు మార్గములు సూచింతిస్తూ, దానిని చేరుట పరమ కర్తవ్యమ్ అని చెప్పు గ్రంథము.

సాధారనముగా మనకు (సనాతన-హిందువులకు) దేవాలయాలు అంటే ఏమిటో తెలుసు. అక్కడ దేవుడుంటాడని అందువల దానిని దేవాలయమని అంటారని అర్థమేగాదా. దేవుడు అనగానే మనకు మన పెద్దల వల్ల వచ్చిన జ్ఞానము తో ఉన్న అవగాహన. ఆ దేవుడు విష్ణువో, శివుడో ,గణపతియో లేక మరేదైనా పేరుతొ పిలవబడే దేవుడని స్పురిస్తుంది. అనగా మన మనస్సులో ఆ దేవుని ఉహాత్మకమైన చిత్రం కనిపిస్తుంది. సరిగా ఇందుకోసమే మనము చేయు ప్రయాస అంతయు. దేవుడన్న పదానికి అర్థము కాంతిని ప్రసారంచేయునదని అర్థము. కాని మనకు ఆ అర్థము తో పనిలేకుండా కనపడు(అంతరంగమున) ఒక మూర్తి ని దేవుడంటున్నాము. మనము కాంతిని ప్రసారముచేసి మన మనస్సును తద్వారా బుద్దిని కాంతిచేత ప్రభావింపచేయ శక్తిని దేవళం లో చూసే మూర్తి గా తెలుసుకుంటే జ్ఞానవంతులము అగుదుము. సరిగా అదే భగవద్గీత నిర్వచించే భగవంతుడు. భగవద్గీత దేవుడిని పరమాత్మ లేక పరబ్రహ్మం లేక బ్రహ్మము అంటుంది. దేవాలయములో మనము ఉంచిన మూర్తి ఒక ప్రతీక అనీ దానికి మూలము గుర్తింప ప్రయత్నము చేయ మానవాళికి కర్తవ్యమ్ అనీ కూడా గీతచేప్పుతున్నది.మానవులు నిరంతరం కోరుకునేది సుఖము,సంతోషం. అవి ప్రపంచికమైన,భౌతికమైన వస్తువులు కోరికలు తిరుట తో ఆ సంతోషం దొరుకుననుకొని దానివెంటనే పరుగిడుతారు. కాని అట్లు పొందిన సంతోషం దానికైచేసిన శ్రమ కు పట్టు కాలమంత కూడా ఉండక శ్రమ మాత్రము మిగులుతుంది. శాశ్విత ఆనందము కావాలంటే ఏమి చేయాలి అనే ఆలోచన వచ్చునుగదా! ఆ ఆలోచన తీసుకువెళ్ళే స్థానమునే పారమాత్మ పదము అనితెలుసుకోవలసివుంటుంది. అది కర్తవ్యమ్ అని ఎందుకు అంటున్నారంటే దానికి కారణం, మానవులకు ఆ అవకాసం వున్నది,పొందవీలుతుంది గనుక. మానవులు ఎప్పుడో ఒకప్పుడు ఈ నిర్ణయం తీసుకోవలసివస్తుంది. అది తప్పదు. అందుఆ వలన మానవుడు శాశ్వత నందనిలయమైన పారమాత్మ పదము చేరుకునే మార్గములు సూచిస్తున్నది భగవద్గీత. సనాతన ధర్మమూ అనుసరించేవారు పేదములు

# భగవద్గీత-పరిచయం

పరబ్రహ్మ ముఖము నుండి వేలువదినవని ,పరబ్రహ్మమేనని గుర్తిస్తారు. బౌద్ధ ధర్మమూ, జినధర్మము అనుసరించేవారు సహితం వేదముల జ్ఞానాన్ని వొప్పుకుంటూనే వేదములు పరబ్రహ్మనుండి రాలేదు అవి మానవులచే సంకలనము చేయబడ్డవనీ చెప్పుతారు.

భగవద్గీత మహాభారతము లో భీష్మ పర్వఅంతర్గతము. గీత బోధించిన శ్రీకృష్ణుడు అప్పటికే భగవానుడని, యోగీశ్వరుడు అందరు గుర్తించారు. బోదన చేయబడ్డ అర్జునుడు, శ్రీకృష్ణుమేనబావగా. చేల్లిలి భర్తగా.మీదుమిక్కిలి స్నేహితుడుగా పరిగనిమ్పబడి అతి ప్రేమపాత్రుడై , ఆయనను సారథిగా పొందాడు. ఆయనను మహావీరుడుగా,యోగీస్వరడుగా అనుభవముచేత తెలుసుకోన్నవాడై, తమకు హితుడుగా మంత్రిగా గుర్తించినవాడు.ధర్మరాజు మిగిలినిన పాండవులు, ద్రౌపది,కుంతీ కూడ పరమాత్మ అనే దృఢ విశ్వాసం గలవారు. భీష్ముడు ,ద్రోణుడు అటువంటి భావననే కలిగిఉన్నవారు. అనగా ఆనాటి సమాజం మొత్తము శ్రీకృష్ణుని పరమాత్మగానే భావించడం కనపడుతూ ఉన్నది. రాయబారము సమయములో విశ్వరూప సందర్శనము ధృతరాష్ట్రునకు కనువిప్పుగాలిగినా గ్రుడ్డిగానే వుండదలచినవాడు. పాండవులు యుద్ధము తప్పదని తెలుసుకున్నా,సంధికి ప్రయత్నించి విఫలులైనారు.ముఖ్యముగా ధర్మరాజు దాయాదులైన కరవులతో ,భీష్మ పితమహునితో , గురు ద్రోణాచార్యునితో ,క్రిపాచార్యునితో చేయవలసిన యుద్ధము అందరికి నాశాహేతువని తెలిసి యుద్ధము అలర్జ్యావార్యము క్షత్రియుడుగా తన ధర్మమనీ ఒప్పుకున్నాడు.కానీ మిగిలిన పాండవులు, ద్రౌపది యుద్ధము చేయవలెననే పట్టుదల కలిగి ఉన్నవారు. అర్జునుడు కూడా యుద్ధమునకు సన్నద్ధుడై,సారధిగా శ్రీకృష్ణుని తో యుద్ధరంగము ప్రవేశించినాడు. పాండవులు కానీ కౌర వులు కానీ యుద్ధములో భీముడు, అర్జునుడు లకు మాత్రమె చాల ప్రాముఖ్యత ఇచ్చారు.పాండవుల పక్షాన్నవుండుతంవల్లనే పాండవులకు విజయం తప్పదని భీష్మునికి. ద్రోణునకు,కృపునకు తెలుసును.ముఖ్యముగా గొప్ప వీరులై న భీష్మ. ద్రోణ కృప,అశ్వథామ,కర్ణ లను గెల్వగలవాడు అర్జునుడొక్కడే.

ఈ నేపథ్యము లో కురుక్షేత్రం యుద్ధభూమి గా ఎంచుకుని ఇరువర్గాల వారు యు ద్ధమురథమును ఉభయ నకు సిద్ధమై ఉన్నప్పుడు అర్జునుడు రథం సేనల మధ్యకు తీసుకువెళ్ళి అందరిని పరికించిచుసేవిధముగా నుంచమని సారధినికోరుతాడు.

యుద్ధము జరుగు ప్రదేశము హస్తినాపురమునకు దూరంగావుండి, హస్తినపురము లోనున్న ధృతరాష్ట్రునకు,,గాంధారికి యుద్ధవిషయములు తెలియ వీలులేదు .అందువలన వేదవ్యాస మహర్షి, ధృతరాష్ట్రునికి నమ్మిన మంత్రి ఐన సంజయునికి ఈ పని అప్పగించాడు. సంజయుడు యుద్ధభుమిలో సంచరించుటకు ,అట్లు తిరుగుతున్నా సంజయునకు అస్త్ర శస్త్రముల నుండి రక్షణ, వీరులు చేయు యుద్ధగతి, వీరుల ఆలోచనలు తెలియునట్లు సంజయునికి వరమిచ్చి, వార్తలు ధృతరాష్ట్రునకు, గాంధారికి ఎప్పటికప్పుడు తెలిసే పద్ధతి చూపించారు.

1. మొదటి అధ్యాయము –అర్జున విషాద యోగము –మొత్తము శ్లోకములు 47

# భగవద్గీత-పరిచయం

ఈ అధ్యాయము అర్జున విషాదయోగాముగా పేరు పెట్టడములో ఔచిత్యము విచారించాలి. భగవద్గీత అర్జుననకు కలిగినక విషాదము, ధర్మ సంశయము, దానికి పర్యవసానముగా గీత ప్రబోధము వచ్చాయి. మానవునకు సంతోషము, సుఖము మిగిలినవిషయాలను పట్టించుకో నివ్వవు. అతనికి అప్పుడు ఎవ్వరి అవసరము అక్కరలేదు. సహాయము దుఃఖము,సందిగ్ధము కర్తవ్య విముఖత అనే సందర్భములో తప్పక కావలసి ఉండును. ఆ సహాయము అందటమే యోగము.

ధృతరాష్ట్రుడు యుద్ధము ప్రారంభవము కానున్నదని తెలిసినవాడగుతచేత, ఆ సమయములో ఎవరు ప్రారంభించిరో ఎవరెవరు ఏమి మాట్లాడినారో తెలుసుకోదలచి సంజయుని అడిగెను. ఏమదిగెనో వినండి. సంజయా! ధర్మక్షేత్రమైన కురుక్షేత్రములో యుద్ధమునకు సిద్ధమైన మావారు మరియు పాండవులు ఏమిచేయుచున్నారు? రెండు మాటలు కొంచము వింతగా ఉంటవి. మావారు అనగానే పాండవులను విరోధులుగా మార్చివేసాడు ధ్రుతరాష్ట్రుడు. తన తమ్ముని కొడుకులను విరోధులుగా చేయడంలోనే ఆయన ధర్మగుణము పోగొట్టుకున్నాడని అర్థవుతున్నది. తండ్రిలేని పిల్లలు, తనవద్దనే యుండి తనకు మిక్కిలి గురావము నెరపి తమ తండ్రిలాగా చుచుకున్న పాండవులను విరోధులుగా చెప్పడం అతని అసూయకు అధర్మమ బుద్ధికి తార్కాణము. అటువంటి వాడు ధర్మక్షేత్రమైన కురుక్షేత్రం అంటున్నాడు.ఆయనకి ధర్మముతో పని ఏమి? కురుక్షేత్రమంటే సరిపోతుంది గాదా. తానూ అధర్మము చేయుచున్నాడు. తనపుత్రుడు చేసే అన్ని అధర్మమములకు తానె కారణమై, తానేసమర్ధించి. సంధి చేయలేక ( సంధి చేయ ఆజ్ఞాపింపక) యుద్ధమే కోర్రుకున్న ధృతరాష్ట్రుడు ధర్మము సంగతి ఎందుకు ఎత్తినాడు?అనగా తానూ అధర్మము చేసినా పాండవులు అధర్మము ఇంతవరకు చేయని కారణంగానూ, ఇక ముందుకూడా చేయకుండా ఉండాలనే ఉద్దేశ్యము విదితము. శ్రీకృష్ణుడు పాండవ పక్షములో ఉండుటవల్ల ధర్మయుద్ధము వారిచేత చేయించాలి అని కూడా తన కోరికగా తెలుస్తున్నది. పాండవులు ధర్మ యుద్ధము చేసినయదల వారు భీష్మ, ద్రోణ, కృప జయద్రధులను జయింపలేరు. అప్పుడు తనవారు ఎట్లు ఓడేదరు? పాండవులు, శ్రీకృష్ణుడు తప్పక ధర్మమే మార్గముగా యుద్ధము చేయ నిర్ణయింతురనే విశ్వాసం తో సంజయుని అడుగుతున్నాడు.

సంజయుడు చెప్పుచున్నాడు.

ఉభయ సేనలు ఎదురెదురుగా యుద్దసన్నద్ధులై అజ్ఞలకోసం ఎదురచూచుతున్నారు. అప్పుడు దుర్యోధనుడు ద్రోణాచార్యుని వద్దకు వచ్చి" ఆచార్యా ,పాండుపుత్రులు గొప్పదైన సైన్యమునకు మీ శిష్యుడైన దృష్టద్యుమ్నుడు సర్వ సేనాదిపతిగా చేసికొని యుద్ధమునకు సన్నద్ధులైనారు. అందలి సూరులను మీకు చుపిస్తున్నాను. భీమ, అర్జున లతో ఉన్న ఆ సేనలో యుయుధానుడు(సాత్యకి),విరాటుడు,ద్రుపదుడు అనే మహారధులున్నారు. వీరేకాకుండా ధృష్టకేతు చేకితాన,కాసి రాజు అనే వీరులున్నారు.పురుజిత్, కుంతిభోజ శైబ్య అనే నరపుంగవులున్నారు. యుధామన్య,విక్రాన్త,ఉత్తభౌమ, అనే వీరులు కూడా వున్నారు.సుభద్ర కుమారుడైన అభిమన్యు, ద్రుపడి కుమారులైన ఉపపాండవులు ఉన్నారు. వీరందరూ మహారాధులే. మన పక్షమున వున్న వీరులను మీకొక్కసారి జ్ఞాపకం చేస్తాను.

# భగవద్గీత-పరిచయం

మీరు ,భిష్మలు,కర్ణ ,కృపాచార్య,సమితింజయ,అశ్వధామ,వికర్ణ ,సోమదట్టుని కుమారుడైన భూరిశ్రవ.వీరే కాక నా కోసం ప్రాణాలు త్యజించి వచ్చిన వీరులెందరో ఉన్నారు.వారందరూ వివిధ శాస్త్ర అస్త్రాలు ఉపయోగించడంలో నేర్పరులై యుద్ధమునందు అనుభవుము పొందినవారు.మన బలం భిష్మున చే రక్షించాబదుడుటచే అపరిమితము. భీమ అర్జునుల చే రక్షింపబడటచే వారి సేన చాల పరిమితమైనది. అందువలన మీరందరూ భీష్మునకు రక్షగా ఉండవలసినది."

**దుర్యోధనుడు చెప్పిన విషయంలో ఏ మాత్రం పొరపాటు లేదు. భీష్ముడు వరము తో స్వాధీన మరణుడు. ఆయనను ఎవరు చంపలేరు. ఆయన మాత్రం మహావీరుడు అగుటచే, పరశురామ శిష్యుడై అన్ని అస్త్రములు పొందినవాదగుతచేత ఎవరు ఆయనను గెలవలేరు. అట్లే ద్రోణాచార్య కూడ పరశురామ శిష్యుడు ,అన్ని అస్త్రములు పొంది అజేయుడు.కృపాచార్య అశ్వర్థామ చిరంజీవులు. అందువలన మరణము లేనివారు.భూరిశ్రవుడు గొప్ప యోదుదేకాక యోగి కూడా. పాండవులు గెలుపుకై వీరినందరినీ గెల్చుట లేక చంపుట జరగవలెను. కాని అది ధర్మయుద్ధములో సాధ్యముకాదు .దుర్యోధనుని ధైర్యము ఏమిటో ఇప్పుడు తెలియ చేశాడు.**

భీష్మ , కౌరవసేనల సర్వసైన్యద్యక్షుడుగా యుద్ధము ప్రారంభము చేయ సంకేతముగా తన శంఖము పూరించి, సింహనాదము చేసెను.ఆ సంకేతము వింటూనే ఇరుప్రక్కలగల యోదులంతా శంఖనాదములు చేయగా , మిగిలిని సేనయంతయు వివిధ వాద్యములతో గొప్ప ధ్వనిని చేశాయి.

ఆ సమయములో అర్జునుడు "అచ్యుతా, రెండు సేనల మధ్య గా నుండునట్లు మన రథం నిలుపవలసినది. నేను యుద్ధము లో పాల్గొనే వీరులందరినీ ఒకపరి చూడదలచుకున్నాను.ఈ యుద్ధము నందు దుర్బుద్ధి గల దుర్యోధనుని పక్షమున యుద్ధము చేయ వచ్చిన వీరులను ఒక్కసారి చూడాలి."

రథము రెండుసేనల మధ్య నిలిపి శ్రీకృష్ణుడు అర్జునునితో రెండుసేనల లోని వీరులను బాగా చూడమన్నాడు. అర్జునుడు చెప్పుతున్నాడు .

" ఓ కృష్ణా,యుద్ధమునకు సిద్దమైనస్వజనాన్ని అందరిని చూచుచున్నాను. నా శరీరములోని అన్నింగములు కంపించుచున్నవి.నా నోరు ఎండిపోవుచున్నది. నా రోమములు నిక్కపొడుచుకుంటున్నవి. ఈ యుద్ధములో నేను స్వజనులను చంపి పొందే రాజ్యముతో గానీ ,సుఖములతోగానీ నాకేమిసంతోశం కలుగదు. ఎదురుగా పుజనీయులైన గురువులు,భీష్మ పితామహుడు కనపడుచున్నారు. వారు వందన యోగ్యులేకాని,వారికి నష్టము చేయలేనుగాదా. మిగిలిన సైన్యములో ఎతుచూచిననూ ననకు బంధువుల్లు తండ్రులు,తాతలు. మామలు మిత్రులే కనపడుచున్నారు. వీరు నన్ను చమ్పవచిననూ నేను వీరిని చంపలేను. దుష్టులైన దుర్యోధనాదు లు నాకు బంధువులేకదా. వారిని .చంపుట మిత్రులను చంపుటవల్ల నాకుపాపమే వచ్చునుగాదా. వారందరూ లోభ కారణముగా పాపమునుమూతగాట్టుకొందలచిన, నేను అటువంటి పాపమును చేసి కులక్షయమునకు కారణము కాజాలను. కులనష్టమైనప్పుడు సనాతనమైన కులధర్మము నశించును. దానివలన కులస్త్రీలు ధర్మములేక వనసంకరణ గావింతురు. వర్ణసంకర కారకులు,

బంధునాశకులు నరకమునకు పోవుదురు. అట్లు వర్ణ సంకరమైనప్పుడు పితరులకు పిన్డప్రదానములుండవు. పితరులు వారి మార్గము చేడిపోవటచే పతనమగుడురు. దీనివలన స్దనాతనధర్మము, జాతిధర్మమూ కూడా నశించును. నేను నరకమునకుపోవుతెగాక, అన్ని ధర్మములు చెడుటకు కారకుడనగుచున్నాను. దీనికన్న దుర్యోధనును చేతిలో చచ్చుట మేలు “

సంజయుడు “ఈ మాటలు చెప్పి అర్జునుడు గాండీవము వదలి నేలపై కూలబడెను. అర్జునుడు బంధుజన మునకు తానూ ఎట్టిపరిస్థితిలోను నష్టముకలిగించి ధర్మనాశనముకు కారణము కాననియు,,యుద్ధము చేయననియు చెప్పెను” అని ధృతరాష్ట్రునకు సర్వము విశదీకరించెను . సంజయునకు ఏ మూలనో కొంచము ఆశ ఉన్నది. ధృతరాష్ట్రుడు, అర్జునుని మాటలతో తనబందువులగురించి తలచి యుద్ధము విరమింపచేయునో అని. సర్వ ధర్మములు తెలిసిన ధృతరాష్ట్రుడు అర్జునుడు చెప్పిన ధర్మగ్లాని చేయడుగాదా. కాని ఆయనయందు ఏవిధమైన బాధ గాని విచారము కాని సంజయునకు కన్పించలేదు.

**అర్జునునకు కలిగిన సందేహము రెండువిధవులుగా కనపడుచున్నది. మొదటిది తన స్వజనమును చంపి ఆతత్తాయి కాకూడదు.రెండు తన యుద్ధమువలన ధర్మమూ నాశనమై కులము,జాతి ధర్మభ్రష్టులై వర్ణసంకరము కలిగించి తద్వారా శ్రుతి వలన కలిగిన సనాతన ధర్మమునకే నష్టము చేయుచున్నానని. ధర్మము శ్రుతి, స్మృతి ల వాళ్ళ తెలియవలెను. శ్రుతి చెప్పు ధర్మమూ అన్ని ధర్మములకంటే మిన్న.స్మృతి చెప్పు ధర్మమూ జాతికి, కులమునకు సంబంధించినది. ధర్మవిరుద్ధము ఎక్కడో ఒక కుటుంబము లేక కులము నందు జరిగినా దాని పర్యవసానము శ్రుతి చెప్పు ధర్మమునకే ముప్పు వాటిల్లగలదని అర్జునుడు నిరుపించుచున్నాడు. ఇక్కడ కులము అనగా కొన్నికుటుంబముల సముదాయమని తెలియుచున్నది. ఈ విషయము జ్ఞానులందరూ విచారింప వలయును. అన్ని ధర్మములకు మూలమైన ధర్మము శ్రుతి. ఆధర్మము మీరరాదు. కారణము అది విశ్వము నకంటకు వర్తించు ధర్మము.**

2. **రెండవఅధ్యాయము- సాంఖ్య యోగము --- 72** శ్లోకములు

తిరిగి మరల సంజయుడు ధృతరాష్ట్రునకు చెప్పుచున్నాడు.” అర్జునుడు కరుణాపూర్ణమైన,అశ్రువులతో నిండిన కన్నులు కలిగి క్రింద కూర్చున్న వానిని చూసి మధుసూదనుడు ఇట్లు మాట్లాడుతున్నాడు.

శ్రీ భగవానుడు చెప్పుచున్నాడు.” అర్జునా!పామరులకు కలిగే ఈమోహము నీకు తగదు.దీనిని పిరికితనము,కీర్తిలేనిపరిస్థితి , అనార్యము స్వర్గము పొందని స్థితి అని ఎరుగవా! పరంతపా! పిరికితనము వదలి యుద్ధముచేయుము “.

అర్జునుడు చెప్పుచ్చున్నాడు .” గురువులు,పూజ్యులైన భీష్మ ద్రోణులను చంపి పొందే ఈ రాజ్యము రక్తసిక్తమైనది కదా. దాని కన్నా బిచ్చ మేతుకొని జీవించటం మంచిది కదా. అట్లే బంధువులైన ధృతరాష్ట్ర పుతులన్దిరిని చంపి పొందే

సుఖములు ఆనందయోగ్యమేనా. నేను నీకు శిష్యుడను.నిన్నే నమ్ముకున్నాను.నీకు శరణాగతుడను.ధర్మాధర్మములు తెలియక వున్నాను. కార్పణ్య దోషమున పిరికితనము కలిగి కర్తవ్యము తెలియక వున్నాను. నాకు మార్గము నిర్దేశించి నన్ను శాశించుము. ఈ శోకము నా ఇంద్రియములను దహించి వేయుచున్నవి.రాజ్యము వచ్చిననూ, స్వర్గము ప్రాప్తించినను నాకు ఈ శోకము తీరునట్లులేదు.

సంజయుడు చెప్పుచున్నాడు ." ఓ మహారాజ, ఇట్లు పలికి అర్జునుడు, నేను యుద్ధము చేయను అని **ప్రకటించి మునముువహించెను. అటుపిమ్మట శ్రీకృష్ణుడు అర్జున్ని ఉద్దేశించి చెప్పదొడగెను."**

**మరల సంజయుడు యుద్ధమాపుటకు తనవంతు ప్రయత్నము చేయుచున్నాడు. కాని ధృతరాష్ట్రు ని నుండి ఏ విధమైన స్పందన కనబడక, సంజయుడు నమ్మకమైన బంటు కావున ,తిరిగి శ్రీకృష్ణుడు ఏమిచేప్పుచున్నాడో నివేడింప దొడగెను.**

శ్రిభగావానుడు చెప్పుచున్నాడు." అర్జునా! నీవు జ్ఞానివలె మాట్లాడుతూ,అజ్ఞా నీవలె శోకమునకు గురి ఆవు చున్నావు.జ్ఞా నులైన వారు ప్రాణ ములు పోయినవారి గురించి గాని ప్రాణమున్నవారి గురించి గాని శోకించచరు. ఎందుకనగా, నీవుగాని, నేనుగాని, ఈ రాజులందరుకాని ఇదివరలో ఉండిరి.ఇక ముందున కూడా ఉండ రని చెప్ప వీలులేదు. జీవునకు బాల్యము,యవ్వనము,కౌమారము అనే దశలలో శరీరము వేరు వేరు గా ఉండుట మనము చూచుచున్నాము. అట్లే జీవునకు ప్రస్తుతమున్న శరీరముకూడా. అనగా మరణానంతరము( అనగా ప్రానములుపోయిన పిమ్మట) వేరొక శరీరము వచ్చును. ధీరుడు వీనికి కలత చెందడు. ఇంద్రియములవల్ల శీతోష్ణ సుఖదుఃఖ ములు ఏర్పడుతవే. అవి నాశమగు గుణములు కలిగి ఉన్నవి. అవి ఉత్పత్తి అగుచు నాశనము పొందుచున్నవి. వాటిని నీవు పట్టించుకోన అవసరములేదు. **దీరుడైనవానికి ఈ విషయ ఇంద్రియముల వలన గలిగే అనిత్యమైన వాటితో చేలనముండదు. <u>అట్టివాడు మొక్షార్హుడు</u>.**

**నాసతో విద్యతే భావో నాభావో విద్యతే సతః ; ఉభయోరపి ద్రుష్టో అంతఃత్వనయొస్తత్త్వదర్శిభిహి 16**

*అసత్యమైన దానికి ఉనికిలేదు.సత్యమైనడానికి నాశనము లేదు. ఈ రెండు విషయములు తత్వ జ్ఞానికి తెలుసును.* ( ఇక్కడ తెలుసోకోనవలసిన పదములు తర్కము నిశితముగా పరిశీలింప వలెను. సత అనగా ఎల్లప్పుడూ ఉండునది. భుతకాలములో, వర్తమానములో భవిష్యత్లోనూ ఉన్నుదానిని సత్యము అందురు. సత్యము నాశరహితము. అసత్యమనగా సత్యము కానిది. అనగా నాసముకలిగినది. ఇవి తార్కిక సంబంధమై ప్రత్యేక అర్థముతోనున్నదని గమనించవలెను).

అవినాశి తు తద్విద్ధి యేన సర్వమిదం తతం ;వినాశమవ్యయస్యాస్య న కశ్చిత్ కర్తుమర్హతి. 17

దేనిచేత ఈ సర్వము వ్యాపింపబడి యున్నదో అది ఎన్నటికి నాశములేనిది.సత్యము. దానిని ఎవ్వరు నాశనము చేయలేరు.( దీనిసే- నాశారహితమై అన్నిటియందును వ్యాపించి ఉండునో, సత్యమో, అట్టిదానిని పరమాత్మ లేక పరబ్రహ్మము అని అనవలెను—భగవంతుడు లేక దేవుడు నకు నిర్వచనము).

**అంతవంత ఏమే దేహా నిత్యస్యోక్తాః శరీరిణః ;అనాశినో అప్రమేయస్య తస్మాద్యుధ్యస్వ భారత.** 18

ఓ భారతా! ఈ దేహములో అన్నియును నశిస్తునవే.కాని అవినాశుడును, అప్రమేయుడును. సత్యుడు గానున్న దేహస్తుడున్నాడు. అందువలన నేవు యుద్ధము చేయుము.( ఆ నాశనములేని దేహస్తుడు జీవత్మగా తెలియబడును).

**య ఏవం వేత్తిహంతారం మన్యతే యశ్చైనం హతం; ఉభౌ తౌ న విజానీతో నాయం హంతి న హన్యతే. 19**

ఎవ్వడైతే దీనిని (ఆత్మను) చంపుచున్నానను.కుంటున్నాడో,వేరొకడు దీనిచే చంపబడుచున్నానుకుంటున్నాడో, ఇద్దరు అజ్ఞానులే. ఇది చంపదు, చంపబడదు.

**న జాయతే మ్రియతే వా కదాచిత్** నాయం భూత్వా భవితా వా న **భూయః ;అజో నిత్యః శాశ్వతో అయం పురాణో న హన్యతే హన్యమానే శరీరే . 20**

దీనికి(ఆత్మ) పుట్టుకలేదు, చావులేదు. దీనికి జీవితమూ లేదు. ఏది నిత్యము,శాశ్వతము. అతి పురాతనమైనది .ఇది శరీరం చంపబడిననూ (శరీరము నాశనమైననూ) చావదు. 21,22 శ్లోకములలో శ్రీ భగవానుడు తన తర్కముయొక్కప్రతిభ చుపించుచు చెప్పుతున్నాడు.ఇది(ఆత్మ)జననము,మరనములేక నిత్యమై ఉండుటవల్ల దానిని నీవు ఎట్లు చంపించెదవు ,ఎట్లు చంపెదవు?జీర్ణమైన ఉడుపులు వదలి కొత్త బట్టలు కట్టు కున్నట్లే ఒక శరీరం విడిచి వేరొక శారేరము పొందుట జరుగుచున్నది. **మనము దీనికి నిదర్శనము** పరోక్షముగా **చూడగలము. మానవుడు శిశువుగా,బాలులుగా,యవ్వనవంతుడుగా ముసలివరుగా వున్న పర్సితులలో శరీరం ఒకటిగా యుండక వేర్వేరు గా వుండునుగదా . ఒకే వ్యక్తీ తన జీవిత కాలములో అనేక శరీరములు పొందుట చుచుచునేయున్నముకదా.అటులనే శరీరము నాశనమై నతర్వాత(మరణము చెందిన తర్వాత) మరణములేనిది వేరొక శరీముపొందవలుయునుకదా.**

**నైనం చ్చిందంతి శాస్త్రాణి నైనం దహతి పావకః; న చైనం క్లేదయంత్యాపో న శోషయతి మారుతః** 23**

దీనిని (ఆత్మను) ఏ శస్త్రము ఖండించదాలదు,అగ్ని దహించలేదు, జలము తడుపలేదు,వాయువు ఎండగట్టలేదు. ఇది నిత్యమైనది.అంతటా వ్యాపించియున్నది.చలించనిది, శ్తిరమైనది, సనాతనమైనది(24). ఇది ఇంద్రియములకు గాని మనశ్శునకు గాని అందదు.విచారములు లేనిది . అటువంటిదానిని నీవెట్లు తెలిశికోగాలవు? ఎట్లు తెలియనిదానికై శోకిం చెదవు?(25) శ్రీ భగవానుడు మనమందరమూ వితండవాదన చేయువారమనియే నిర్ణయించి అర్జునుని సంబోధించి మనలకు చెప్పుచున్నాడు.ఇంతవరకు ఇది(ఆత్మ) జనన మరణ రహితమనీ, ఇంద్రియములతో గానీ, మనస్సుతో కానీ

తెలుసుకోలేనందున , దేనికై విచారించుచున్నావని అడిగెను. ఒకవేళ మనము అది (ఆత్మ)జనన మరణాలు కలిగినదని అంటే (ఆత్మను శరీరము అని నమ్మితే )—ఆత్మ శరీరము కాదను సత్యమును విస్మరించిన – ఈ తరువాత చెప్పుచున్నది వినవలయును.శ్రీ భగవానుడు చెప్పుచున్నాడు ." అర్జునా, ఒకవేళ నీవు జనన మరణము ఉన్నవని నమ్మినప్పటికి,( వాదన కోసరమే) నీవు శోకించ అవసరము లేదు (26). ఎందుకనగా

**జాతస్య హి ధ్రువో మృత్యు ధృవం జన్మ మృతస్య చ ; తస్మదపరిహార్యే అర్తే న త్వం శోచితుమర్హసి 27******

పుట్టినది ప్రతిదియు మరణించును.మరణించిన ప్రతిదియు తిరిగి జన్మించును. అందువలన నీప్రతిదియు శోకించుట తగదు.(పుట్టిన ప్రతిదియు మరణించట మనకు తెలియును,కాని మరణించిన ప్రతిదియు పుట్టుట మన అనుభవములో లేదు. ఈ విషయమును ఎట్లు నిర్ధారించగలము? ఇక్కడ కర్మ వల్ల తిరిగి జన్మ తప్పదని తెలుసుకోవలెను. ఒకవేళ కర్మ రాహిత్యము చెందినఏమగును? ఈ ప్రశాం కు గూడ సమాధానము గీత యే చెప్పును.ప్రాణులన్నియు పుట్టుటకు ముందు, మరణించిన తరువాత నీకు (మనకు) వ్యక్తము గావు . ఈ వ్యక్తమైన కొద్ది జీవితము గల వారికోసము నీవెందుకు శోకించుట?(28). ఎవరో మహాత్ముడు దీనిని(ఆత్మను) ఆశ్చర్య కరమైనదిగా చూచును.వేరొక మహాత్ముడు దీని తత్వమును ఆశ్చర్యకరముగా వర్ణించును. మరొకడు ఆశ్చర్యముగా ఈ విషయము వినును. ఈ ముగ్గురు కూడా దాని (ఆత్మ) విషయము పూర్తిగా తెలియదు.(29). ఓ , భారతా! ప్రతి దేహమున ఉండు దీనిని (ఆత్మను)చంప వీలుకాదు. కనుక ఏ ప్రాణిని గురించి కూడా నీవు శోకించ నవసరము లేదు.(౩౦) . నీవు ధర్మమును గురించి భయపడుతున్నఎడల,,నీస్వధర్మము ధర్మయుద్ధము కర్తవ్యము గా నిర్ణయించింది. ఎందుకనగా నీవు క్షత్రియుడవు.(31). యాద్రుచ్చికముగా (అనుకోకుండా) వచ్చిన ఈ యుద్ధము అదృష్టవంతులైన క్షత్రియులకే లభించును. ఈ యుద్ధము తెరచియున్న స్వర్గ ద్వారము వంటిది(32).ఒకవేళ నీవు యుద్ధము చేయకపోయిన నీ స్వధర్మమును చేయకపోయినందుకు వచ్చు పాపము సంక్రమించును.(౩౩). లోకులెల్లరును నీ అధర్మమును గురించి చెప్పుకుంటూనే ఉంటారు. అటువంటి అప్రదిష్ట కన్న చావు మేలు(34).ఇక్కడ యుద్ధరంగములో నున్న వీరులందరును నిన్ను గొప్ప వీరుడుగా ప్రశంసిన్చుచున్నారు. నీవు యుద్ధము నుండి విరమించుకున్న వారందరూ నిన్ను పిరికివాదివని గేలి చేసెదరు.(35).శత్రువులు నీ సామర్ధ్యమును నిందించి అనరాని మాటలు అంటారు.అది ఎంత దుఖకరము?(36). చనిపోవడమే జరిగితే స్వర్గము దొరుకు తుంది.గెలిచిన రాజ్యప్రాప్తి అవుతుంది. అందువలన , ఓ కౌంతేయా, నీవు యుద్ధము చేయుము (37) జయాపజయములు,లాభనష్టములు సుఖదుఃఖములు సమబుద్ధితో స్వీకరించి యుద్ధముచేసిన నీకు పాపము లేవియ అంటవు(38).ఇంతవరకు నీకు సాంఖ్య యోగములో చెప్పిన బుద్ధి విశేషమును వివరించితిని .ఇప్పుడు కర్మయోగాములో చెప్పినబుద్ధి విశేషమును చెప్పెదను,వినుము(39).ఈ కర్మయోగము (కర్మయోగామనగా కర్మను చేయుచునే దానియందు, దాని ఫలమునందు ఆసక్తిలేకయునండుట) మొదలిడినప్పుడు దీనికి బిజనాశనము లేదు. ఏ కొద్ది కర్మయోగము చేసినను అది గొప్పదైన భయమునుండి రక్షించును.(40). కాని బుద్ధి ఏకాగ్రతగాల్గినప్పుడే ఈ యోగము మంచి ఫలితమిస్తుంది. భోగాలాలసులైనవారికి బుడ్డి పరిపరి విధముల చంచలమై

యోగమునందు ధ్యాస ఉండదు.(41). **కర్మయోగమునకు ముఖ్యముగా నిశ్చ లమైనబుద్ధి అవసరమంతున్నాడు శ్రీభగావానుడు . వేదవాద ప్రియులైన వారు,కర్మకాండతో పొందే స్వర్గము మిన్న అని వాదింతురు**.కర్మయోగమనగానే మానవులు యజ్ఞ యాగాది కర్మలని అనుకోని వాటితో ప్రాప్తించే స్వర్గము మిన్న యని భావించెదరు(42). భోగాములందు,కోరికలుగలవారు ఎటువంటి కర్మలతో వారి కోర్కెలు తిర్చుకున్నపటికి కర్మ ఫలము సంతరించుకుంటారు (43).భోగైశ్వర్యములయండు అభిలాష ఉన్నవారికి బుద్ధి,వాటి తో కలిగే మనస్సు యొక్క చంచలత్వముచేత స్తిరముగానుండదు.(44). అర్జునా ! వేదములు త్రిగుణా చర్చలతో ఉందును. నీవు పూర్తి సత్వగుణము పొందినవాడపై ద్వందములైన శితోష్ణములు సుఖదుఃఖముల కు అతీతుడపై వ్యగ్రుడపై, దేనిపైనా కాంక్ష లేక ఉండును.(45) సర్వ ప్రదేశములు వరదనీటి తో నిండియున్నప్పుడు అక్కడున్న సరోవరములో నీటి కెంత విలువ యుండునో ,సతమేరిగిన బ్రాహ్మణునకు వేదములతో అంతే అవసరముంటుంది.(46) **సత్యమెరిగిన బ్రాహ్మణు డనగా, పరమాత్మను తెలిసికొన్న వాడనియు , పరమాత్మను తెలిసికోన్నవానికి వేదములన్నియును తెలిసినట్లేకదా.పరమాత్మకును వేదములకునకును భేదము లేదుగదా.**

**కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన ; మా కర్మ ఫల హేతుర్భూహ్ మా తే సంగో అస్త్వకర్మాణి (47).****

కర్మ చేయుటకే నీకు అధికారమున్నది. దాని ఫలముపై నీకెట్టి అధికారములేదు . అనగా కర్మ చేయునపుడు ఫలా పేక్ష ఉన్నయెడల, ఆ ఫలమునకు ఆ కర్మ కారణమై నీకు కర్మ అంటుకుంటుంది. ఫలముపై అధికారము కోరనప్పుడు నీకా కర్మ ఎట్లు అంటుకొనును? అంతేగాక ఫలితము ఆశించినది రాకపోవచ్చును.అందువలన,ఓ అర్జునా! మోహము వీడి యోగమునందు స్థితుడపై ఫలాపేక్ష లేకుండా ద్వందములయందు సమదృష్టి కలిగి నీ కర్తవ్యమును పాటించుము.(48).**యోగామనగా సమదృష్టి కలిగి ఉండుటయే అని గుర్తించవలెను.ధనుంజయా! బుద్ధి యోగము కంటేను ప్రతిఫలాపేక్ష తో చేయు కర్మ హీనమైనది. ఫలాపేక్ష తో కర్మలు చేయువారు అత్యంత దీనులు. అందువలన నీవు సమత్వ బుద్ధితో ప్రతిఫలాపేక్ష లేని (బుద్ధియోగము) కర్మను చేయుము (49).** సమత్వ బుద్ధియుక్తుడైనవాడు (బుద్ధియోగము పాటించువాడు) కర్మల వాళ్ళ వచ్చు పుణ్య పాపములను ఈ లోకములోనే విడుచును ( అనగా పుణ్య పాపములు కర్తకు అంటవు.అవి ఈ దేహం వదలిన తరువాత వెంట రావు.). కనుక నీవు ఈ యోగయుక్తుడవు కమ్ము (50). బుద్ధియోగమునునుసరించు ఉత్తమపురుషులు కర్మఫలములను త్యజించి బంధములు పోగొట్టుకుని దుఃఖ రహిత మైన **పదమును** చేరుకుంటారు.( జనన మరణ చక్రమునుండి విడివడి అమితానంద దాయకమైన మోక్షము పొందెదరు )(51). ఎప్పుడైతే నీవు మొహమనేడి మాలిన్యమునుండి విముక్తుడవయ్యేదవో , అప్పుడు నీవు వినిచున్న, వినబోవు స్వర్గ సుఖములయందు విముఖుడవౌడువు(52). అనేకమైన సంభాషణా జనితములైన వాటిచే చలితమైన బుద్ధి ఎప్పుడు నిస్చలత్వముపొందునో అప్పుడు నీకు ఈ బుద్ధియోగము సిద్దిన్చినదని తెలిసికొనుము (53).**బుద్ధి యోగము సిద్ధి కి నిదర్శనము బుద్ధి యొక్క ఆచలతయే .**

# భగవద్గీత-పరిచయం

అర్జునుడు చెప్పుచున్నాడు.:"ఓ , కేశవా! బుద్ధియోగముతో సమాధి స్టితిపొందిన స్థితప్రజ్ఞ పొందిన వాడేవిధముగా కూర్చోనును,ఏవిధముగా భాషించును,ఈవిధముగా చరించును?(54)." **అర్జునునకు ఇప్పుడు విషయం మీద ఆసక్తి కలిగి,శ్రీ భగవానును బోధ అర్థమగుచున్నదని వ్యక్తము.**

శ్రీ భగవానుడు చెప్పుచున్నాడు." అర్జునా! మనస్సు లోని అన్ని కోర్కెలు నశించి ఆత్మ తోనే ఆత్మ సంతుష్టి చెందిన మానవుడు స్థితప్రజ్ఞ పొందినవాడగును(55 **). ఇంతవరకు తత్ లేక అది గా వాడుచున్న దానిని పరమాత్మ గా జీవియందున్న అవినాశయైన దానిని ఆత్మగా తెలియజేయుచున్నాడు.**ఆత్మ,పరమాత్మ కు భిన్నము కాదని సూచిం పుచూ అది, తత్ ను ఆత్మకు బదులు వాడుచున్నాడు.దుఃఖములయందు క్రుంగిపోనివాడుగాను,సుఖమందు పొంగిపోనివాడుగాను,అనురాగము,భయము,క్రోధము లేనివాడును స్థితప్రజ్ఞ పొందినవాడని తెలియుము(56).ఎవరైతే దేనియందును మమత గాని ఆసక్తి గాని లేక ,అనుకూలపారిస్థితి లో సంతోషము, ప్రతికూలపరోస్తితులలో దుఃఖము లేక ఉండునో వాడు స్థిత ప్రజ్ఞత పొందినవాడని తెలుసుకో(57). తాబేలు ఎట్లు తనఅంగములన్నిటినిలోనికి తీసుకుంటు న్నదో, అట్లే మనుజుడు తన ఇంద్ర్యములనన్నిటిని వాటి ప్రాపంచిక విషయముల నుంచి ఉపసంహరించి ఉంచుకున్నాడో అట్టి మనుజుడు తన బుద్ధిని స్థిరముగా నుమ్ముచుకోన్నాడని తెలియుము(58).ప్రాపంచిక విషయములు గ్రహించని పురుషుడు (ఇంద్రియనిబద్దత తో విషయ పరిగ్రహణ నిరోధించినప్పుడు ),రాగమునకతీతుడు. కాని అతనికి వాటి పై ధ్యాస ఉండనే ఉంటుంది.. ఆ మనుజుడు స్థితప్రజ్ఞ పొందినవాడైన, పరమాత్మను తెలిసికోనుటవల్ల ఆ ధ్యాస కూడా తొలగిపోవును(59). ఓ,అర్జునా! ఇంద్రియములు బహు శక్తివంతములగుటచే, అవి బలవంతముగా మనస్సు).ను ఇంద్రియార్థముల వంకకు లాగుతూనే ఉంటవి(60). అన్ని ఇంద్రియములను నియంత్రించి యోగయుక్తుడై (ధ్యానములో) నాయందు (పరమాత్మయందు ) మనస్సు నిలుపునో వాని బుద్ధి నిశ్చలముగా నుండును(61).ప్రాపంచిక విషయాల యందు మనస్సును వదలిన ,మనుజునకు వాటిపై కోరిక కల్గుతుంది.ఆ కోరికలు క్రోదానికి కారణమగుచున్నది(62).క్రోధము వల్ల మోహము పుట్టుచున్నది. దానివల్ల స్మృతి విద్వంసమై బుద్ధి నాశనమగుచున్నది. ఆ పిదప మనుజుడు పతనమౌ(పరమాత్మ ను చేరుకునే ప్రయత్నములో)తున్నాడు(63) .ఇంద్రియములను నియంత్రించిన పురుషుడు రాగ ద్వేషములులేక , ఇంద్రియములు విషయములు తెలుపుచున్న నూ ప్రశాం తతను పోగొట్టుకోనడు(64).ఈ యోగమునందు ప్రశాంతి వలన సాధకునకు సర్వ దుఃఖ ములు తొలగి అతని బుద్ధి స్థిరమై యున్దగలదు (65).యోగాయుక్తుడు కాలేని వానికి బుద్ధి స్థిరముగానుండక అతని ఆలోచనలు చలితమై అశాంతిని కలుగజేయును.అట్టివానికి సుఖమెక్కడ నుండి వచ్చును?(66).ఇంద్రియములు అడుపోలేని పరిస్థితిలో మనస్సు గాలికి కొట్టుకోనిగా బోవు నావవలె యుండి అతని ప్రజ్ఞ నశించును(67). కనుక ఓ అర్జునా! ఇంద్రియములను ఇంద్రియ సాధించే ప్రాపంచిక విషయాస్లానువిశ్స్యాలనుండి నిగ్రహించిన మానవుని బుద్ధి స్థిరముగా నుండును(68). అన్ని జీవులూ రాత్రి గా తలచే సమయము యోగికి పగలుగాను, వాటికి పగలుగా ఉన్నప్పుడు యోగికి రాత్రిగానూఉండును . అనగా సర్వజీవులు ప్రాపంచిక విషయాలలో మునిగియున్నప్పుడు యోగి నిశ్చలుడై శాంతి పొందును.జీవులూ నిద్రసక్తులైనప్పుడు యోగి సర్వమునందు జాగరూకుడై ఉండును (69).సముద్రము

ప్రశంతముగానుండి,ఎక్కడనుం ఛి నీరు వచ్చి కలసినా తన ప్రశాంతత పోగొట్టుకోనదో అట్లే అన్నిభోగాములు స్థితప్రజ్ఞ గలిగిన యోగియందు ఏ వికారము కలుగాచేయక వానియందు కలిసిపోతవి(70).కోరికలనెల్ల త్యజించి, మమకారములు లేక, అహంకారములేక శబ్దములయందు స్పృహలేని వానికి శాంతి లభించును(71).అర్జునా! బ్రాహ్మి స్థితి అనగా ఇదియే . ఈ స్థితి ని పొందిన యోగి ఎన్నటికి మొహితుడుకాడు.శరీర విసర్జన సమయమునందు ఈ స్థితి కలిగిన బ్రహ్మానందము గల మోక్షము ను పొందుచున్నాడు(72).

**ఈ అధ్యాయము లో సాంఖ్యము గా చెప్పబడుచున్న విషయము కొంత విశ్లేషణ కు అవకాశ మిచ్చుచున్నది . సాంఖ్యము ద్వందములైన ప్రకృతి, పురుషుడు ప్రాతిపదికగా చెప్పబడిన దర్శనము. భగవద్గీత లో దీనిని ప్రస్తావించడము కొంత ఆశ్చర్యమును కలుగజేస్తుంది. అర్జునుడు తాను,భగవంతుడు వేరు అనే బుద్ధితో శ్రీ భగవానుని కర్తవ్యము ఆదేశింప కోరినప్పుడు అతనున్న స్థితిని పరిగణములోనికి తీసుకొని బోదన చేయబడ్డది. అందువలన అతనికి ద్వంద పద్ధతి ప్రకారము కర్తవ్యము యుద్ధము చేయుటయే అని సిద్ధాంతము చేసి,తరువాత జీవికి,పరమాత్మకి గల సంబంధము చెప్పి, తదనంతరము మానవుడు తనధర్మమును చేయుచునే, పరమాత్మను చేరుకొని అపరిమితానందము పొందుట కర్తవ్యమని బోధించుటలో పునాది వేయు పద్ధతి :నిష్కామ కర్మచేయుట ధర్మమని చెప్పుతున్నాడు.కొందరు సాంఖ్య మును జ్ఞాన యోగమని అంటున్నారు. సాంఖ్యము, యోగము రెండుదనముర్శన ము లై ధ్యానమునకు తద్ద్వారా సమాధి కి ఉపకరించి జ్ఞాన సముపార్జనకు తోడుపడుతుంది. శ్రీ భగవానుడు దీనిని బుద్ధి యోగముగా వర్ణించి (శంకర భగవత్పాదులు కూడ ఇట్లే భావిమ్చుట వలన సాంఖ్యము పూర్తిగా జ్ఞానయోగాముకాక జ్ఞానయోగాముకు ఉపకరించు సాధనగా గుర్తించుట ఆగునేమో) అర్జునునకు బోధించుచున్నాడు.**

### **3 .మూడవ అధ్యాయము –కర్మయోగము ----** మొత్తముశ్లోకములు- **43**

అర్జునుడు చెప్పుచున్నాడు." నీవు బుద్ధియోగం కర్మయోగముకన్న మిన్న అనే భావముకలిగి ఉండి కూడా నన్ను కర్మ ఎందుకు చేయమంటున్నావు? నీవు బోధించిన మార్గములు నన్ను వికలము చేసి అనిశ్చిత పరిస్థితి కలుగ జేసింది. నాయందు దయతో నాకు శ్రేష్టమైన మార్గమును సూచింపుము"(1,2).

శ్రీ భగవానుడు చెప్పుచున్నాడు." నాచే పూర్వము రెండువిధముల యోగములు చెప్పబడినవి. సాంఖ్య యోగము చేత మోక్ష కామినులకు.కర్మయోగాముచేత యోగులకు రెండు మార్గములు(యోగమనగా కలయిక )(3) పురుషుడు కర్మలు చేయకయున్న నిష్కర్మయుతుడు కాలేదు. అట్లే కర్మ సంన్యాసము చేసిన సిద్ధిని పొందుట లేదు(4).మనుజుడు ప్రకృతి గుణములవల్ల కర్మ చేయక ఉండలేడు.కర్మచేయక ఒక్క క్షణమైనా మనుజు డుండలేడు(5)..**ఆహార సముపార్జన,రక్షణ అనేవి ప్రతి మనుజుని కర్మ చేయక ఉండనీయవుగదా.** బలవంతముగా కర్మేం ద్రియాలను నియంత్రించి,మనస్సు తో స్మరిస్తూ ఉండే మూడుని మిధ్యాచారి అని అందురు(6).మనస్సు తో ఇంద్రియములను నియంచేయవలసిన త్రించి, అర్జునా! ఆసక్తి రహితముగా కర్మలు చేయువాడు ఉత్తముడు (7).నీవు

# భగవద్గీత-పరిచయం

నియతమైన కర్మ చేయుము. అట్లు చేయకపోయిన శరీర యాత్ర ఎట్లు జరుగును?కర్మవలన బంధము ఏర్పడు చున్నదనునది ఇక్కడ వర్తింపదు(8).**నియమిత కర్మ అనగా నీకు ధర్మముగా చేయవలసిన** కర్మ.యజ్ఞార్థము చేయుకర్మలు బంధకారనములు కావు. ఏ ఇతరకర్మలైనా బంధనమునకు తద్ద్వారా కర్మసంక్రమనకు దారి తీయును. నీవు, అర్జునా! ఫలాపేక్ష లేక కర్మలు చేయుము(9).**యజ్ఞార్థము చేయు కర్మలు నియమిత కర్మలు.** ప్రజాపతి (సృష్టికర్త) పూర్వము సృష్టితో యజ్ఞమును కామధేనువు ఇచ్చి మానవులకు దీనవలన కామధేనువు వలె యజ్ఞము అన్నికోర్కెలు తీరునని చెప్పెను(10). **యజ్ఞము నియమితము గా పరిగణించి చేసిన కోరికలు తీరుతూ బంధ రహితమగునని తెలియవలెను. అనగా కోరికలతో చేయు యజ్ఞము బంధకారనమ, కోరికలులేక నియమిత కర్మ గా చేయు యజ్ఞము బంధములేక కోరికలు తీర్చునని తెలియవలెను.** అట్టి నియమిత యజ్ఞము చేయుటచే నీవు దేవతలను త్రుప్తిపరచదవు. దేవతలు నీకు తృప్తి చేయుదురు(11). పరస్పరము) చేయు ఈ కర్మకు బంధ మెట్లుండును? యజ్ఞము ద్వారా తృప్తి పొందిన దేవతలు నీవు అడగకయే నీకు కావలసినవి ఇచ్చెదరు. అప్పుడు ఆ ఫలమును ఆ దేవతలకు నివేదన చేయకుండా అనుభవించిన చోరుడవగు చున్నావు(12).యజ్ఞావసిష్టముగా భోజనము చేయు మానవులు పాపరహితులు. తమకోసమే పచనముచేసికొని భోజనముచేయు మానవులు పాపము మూట కట్టుకోనుచున్నారు(13 ). అన్నమువలన సర్వ జీవులూ వస్తున్నవి.అన్నము మేఘములనుంఛి ఉద్భవ మగుచున్నది. ఆ మేఘములు యగ్నమువలన కలుగుచున్నవి.(14 ). కర్మలు వేదముల వల్ల వచ్చినవి.వేదములు అక్షర స్వరూపుని(పరమాత్మ) నుండి వచ్చినవి. అందువలన పరమాత్మ సదా యజ్ఞమునందు నిక్షిప్తమై ఉండును(15). ఈ విధముగా చక్రరోపములో నున్న సృష్టి నిసంక్రమించవు యమము లను పాటించక తనదైన పద్ధతి లో మెలిగే మానవుడు ఇంద్ర్యములోలుడై పాపకర్మను పొంది భ్రష్టుడగుచున్నాడు(16 ). అట్టి మానవుడు ఆత్మయందే క్రీడించుచు, ఆత్మ యందె సంతుష్టుడైన , వాడు జ్ఞాని యై ఏ కర్మలు చేయవలసిన అవసరము లేకుండును(17). అట్టిజ్ఞానికి కర్మల వల్ల వచ్చు ప్రయోజనముగానీ, కర్మలుచేయకపోయిన దోషములు గానీ ఏవి సంక్రమించవు(18).అందువలన నీవు ఎల్లప్పుడూ ఫలాపేక్ష లేక ణీ కర్తవ్యమును పాటించుము. అట్టిమనుజునకు పరమాత్మ సాయుజ్యం దొరుకును (19). జనకుడు మొదలగువారు కర్మలు ఆచరించూచునే మోక్షము పొందిరిగదా కాబట్టి నీవు లోక కళ్యానార్థమైకర్మలనాచరింపుము(20 ).శ్రేష్టుడైన పురుషుడు ఏది ఆచరించునో దానిని అందరు ప్రమాణముగా భావించి తాము కూడా అట్లే చరించెదరు(21 ).ఓ పార్థా! నాకు ముల్లోకములలోను చేయవలసిన కర్మలులేవు. పొందవలసినవియూ లేవు. ఐననూ నేను కర్మలు చేయుచునే యున్నాను(22). ఒకవేళ నేను కర్మలు చేయకయుండిన **జనులందరును** నన్నే అనుసరించి కర్మలు చేయరు. అం.దువల్ల గొప్ప ఆపద సంభవించును (23). ఫలాపెక్ష లేక చేయు కర్మలు, నిత్య నైమిత్తిక కర్మలు మానవులందరికీ ధర్మము. శ్రీ భగవానుడు బోధన యొ ముఖ్య అంగము గురుంఛి చెప్పుచున్నాడు. బోధన చేయువారు, స్వయముగా తాము ఆచరించిన మిగిలినివారికి నమ్మకము కలిగింఛి వారిచే ఆచరింపజేయును. నేను కర్మలూ ఆచరింపంకున్నచో లోకములందు అల్లకల్లోలము రేగి లోకములు నాశన మౌతాయి. దానివలన వర్ణ సంకరమును ప్రజా నష్టమును కలుగును. దానికి నేనే బాధ్యతవహింప వలెనుకదా!(24) అజ్ఞానులు ఫలాపెక్షచే కర్మలు చేయుదురు.కాని జ్ఞానులు

కర్మలుచేయవలసి ఉంటుంది, ఫలాపెక్షలేక లోక కల్యానమునకు(25).పరమాత్మను తెలిసికొన్న జ్ఞాని తాను ఆదర్శముగా కర్మలు చేయుచు అందరిచేత చేయింపవలెను.అజ్ఞానులు ఫలాపేక్ష తో కర్మలు చేసినా మంచిదేకాని,కర్మలు చేయకుండుట మంచిదికాదు.(26 ). జ్ఞానులు ఫలాపెక్షలేకుండ కర్మలు చేయుచూ అజ్ఞానులైన వారిచే కర్మలు చేయించుచూ, వారిని ఫలాపేక్ష రహిత కర్మల కు మళ్లించవలసిన బాధ్యత ఉన్నది అని శ్రీ భగవానుడు చెప్పుచున్నాడు .కర్మలన్నియును___ప్రక్రుతి గుణములచేత చేయబడుచున్నవి.అజ్ఞాని వాటిని తానే చేయుచున్నానని అహంభావించుచున్నాడు(27) ఓ,అర్జునా గుణకర్మ విభాజన తత్వము తెలిసిన జ్ఞాని, గుణములే ఇంద్రియప్రేరేపణచే కలుగు గుణములు గ తెలిసికొని వాటియందు ఆసక్తి చూపడు(28).ప్రక్రుతి యొక్క ప్రభావమునకు లోనై ఆ గుణముల అందును, కర్మలయందును ఆసక్తి కలిగియున్నారు. జ్ఞానులైనవారు వారిని భ్రమలకు గురిచేయరాదు(29). **జ్ఞానులైనవార, అజ్ఞానులు కర్మలపై ఆసక్తి చూపుటను తెలిసికొని వానిని తప్పుచేయుచున్నావనే భ్రమ కల్పించకూడదు. ఆ మనుజుని కర్మ చేయనివ్వ వలెను. లేనియడల కర్మలు మాను ప్రమాదము కలుగవచ్చును.** సర్వకర్మలు నాయందు నిలిపి,భయములేక, అహం లేక,మోహములేక యుద్ధము చేయుము(౩౦).శ్రద్ధ తో, అసూయలేక నేనుచెప్పిన విధముగా చేయు మానవులు సర్వ కర్మ బంధములనుండి ముక్తులౌతున్నారు(31).ఎవ్వరైతే నా మతమును అనుసరింపక చ , కర్మలు చేయుచున్నారో, వారిని భ్రష్టులని ,కష్ట నష్టములకు పాలౌతున్నారని తెలిసికొనుము(32).అన్ని ప్రాణులును వాటి వాటి ప్రక్రుతి గుణముల కారణముగా కర్మలు చేయుచున్నారు. అట్లే జ్ఞా నికూడా అతని ప్రకృతి గుణసహజముగా కర్మలు చేయుచున్నాడు. ఇక నిగ్రహమేమిచేయవలెను?(౩౩) ఇంద్రియనులు,వాటినుండి కలిగే ప్రాపంచిక **విషయాలు రాగాద్వేషములు కలిగించును.** రాగ ద్వేషములు రెండును మానవునికి విరోధులు, నష్టముకలిగించువారు(34). **పైని శ్లోకము లోని నిగ్రహము ఇక్కడ కావాలి. నిగ్రముతో రాగ ద్వేషములను త్యజింపవలెను.**

**శ్రేయాస్ స్వధర్మోనిగుణః పరధర్మాత్ స్వనుష్టితాత్; స్వధర్మే నిధనం శ్రేయఃపరధర్మో భయాపహః 35 ****

పరధర్మమందుఇష్టముతో అనుష్టించట కంటే స్వధర్మములో గుణములు లేకున్ననూ అనుష్టింపవలెను.స్వధర్మమందు మరణించుటమేలు, ఎందుకనగా పరధర్మము భయంకలిగించేది కదా!" **ఇది అర్జుననకు సూటిగా చెప్పుచున్న వాక్యము.అర్జునుడు యుద్దము మాననిశ్చయించినాడు . యుద్ధముచేయుట ధర్మబద్దమై, క్షత్రియుదగుటచేత స్వధర్మమై ఉన్నది. యుద్దము మానుట పరధర్మము.ఆ పరధర్మములో ఎటువంటి కష్టములు,నష్టములు గలవో అర్జుననకు తెలియవు. కాని స్వధర్మమైన యుద్దములో అర్జునుడుఆధారపడి మరణించినా అతనికి స్వర్గ ప్రాప్తి ఔతుంది స్వధర్మము మనుజుని గుణము పై ఆధారపడిఅతని ఉంటుంది. సత్వ,రజో, తమో గుణ ప్రభావితులైన మనుజుడు తన ధర్మమును విడిచి వేరొక ధర్మమును అనుసర్మ్పదలచిన గుణములు అతనికి విరోధులై భయానక పరిస్థితి కలుగుతుందని శ్రీ భగవానుడు అందరికి (అర్జుననకు కూడా ) చెప్పుచున్నాడు.**

అర్జునుడు చెప్పుచున్నాడు." అటులైన, ఓ వార్శ్నేయా! దేని ప్రభావమున మనుజుడు తనకిష్టములేని పరిస్థితి లో కూడా పాపము చేయుచున్నాడు?(36)."

# భగవద్గీత-పరిచయం

శ్రీ భగవానుడు చెప్పుచున్నాడు ." రజోగుణము చే ఉత్పన్నమైన కామము, క్రోధము అనే ప్రబల శత్రువులు మానవుని తృప్తి లేని పరిస్థితి కల్పించి పాపముచేయించుచున్నవి(37). అట్టి మనుజునకు, పొగచే కప్పబడిన మంట వలె, మాలిన్యముచే కప్పబడిన అద్దమువలె, మావిచే కప్పబడిన గర్భమువలె జ్ఞానము కామముచే కప్పబడియుండును(38).ఓ,అర్జునా! కామము అగ్ని వలె ఎప్పటికి చల్లారక జ్ఞానులకు నిత్య శత్రువై జ్ఞానమును మరగుపరచ ప్రయత్నించుచుండును. మనుజుని జ్ఞానము సాధారనముగా ఈ కామమే మరగుపరచుచున్నది(39).కామమునకు మనస్సు,బుద్ధి, ఇంద్రియములు నివాస స్థానములు. కామము వీనిచే జ్ఞానమును కప్పివేసి పురుషుని మొహితుడిగా చేయుచున్నది(40). ఓ, అర్జునా! నీవు ణీ ఇంద్ర్యములను పూర్తిగా వశము చేసికొనే కామమును(కోరికలను) వదలివేయుము. ఈ కోరికలే జ్ఞాన విజ్ఞానములను నశింపచేయును(41). ఇంద్ర్యములు చాల గొప్పవి.వాటికంటె మనస్సు గొప్పది. దానికంటే బుద్ధి గొప్పది. ఆ బుద్ధి కంటెను గొప్పవాడు వాడే(ఆత్మ) అని చెప్పుదురు(42).**బుద్ధి తో ఇంద్రియములను నియంత్రింపవలెను. అత్వంటి బుద్ధినికూడా నియంత్రింపగల శక్తి ఆత్మకు మాత్రమే ఉన్నది. అనగా ఆ బుద్ధిని నియంత్రణ గలిగిన పరిస్థితిలో ఆత్మ దర్శనమగును!** బుద్ధి కన్న గొప్పది పరమబుద్ధి (ఆత్మ) అని తెలుసుకొని బుద్ధితో కామములను జయింపుము(43).

4. నాల్గవ అధ్యాయము –జ్ఞాన కర్మ సంన్యాస యోగము –మొత్తము శ్లోకములు 42

శ్రీ భగవానుడు చెప్పుతున్నాడు." అవినాశియైన ఈ యోగమును పూర్వము నేను సూర్యునకు బోధించితిని.సూర్యుడు తన కొడుకైన వైవస్వత మనువునకును,మనువు తనకుమారుడైన ఇక్ష్వాకునకున బోధించెను(1).ఈ యోగము పరంపరంగా రాజర్షులు తెలిసికోనిరి. కాల క్రమమున ఈ యోగము భూలోకమున నష్టమై కనబడుటలేదు(2).ఆ యోగమును, ఉత్తమమైనదానిని, నా భక్తుడవు, సఖుడవు అగు నీకు బోధించు చున్నాను. ఇది పరమ గోప్యమైనాది, పురాతనమైనది(3)."

అర్జునుడు చెప్పుచున్నాడు." సూర్యుని జన్మ బహు పురాతనమైనది.కాని నీ జన్మ ఇప్పటిది. నీవు సూర్యునకు బోధించుట ఎట్లుజరిగెను? నేను ఎట్లు దీనిని అర్ధము చేసికొనవలయును?(4)."

శ్రీ భగవానుడు చెప్పుచున్నాడు," ఓ,పరంతపా! నీకు, నాకు అనేక జన్మలు గడిచిపోయినవి.ఆ జన్మలన్నియును నెనకు జ్ఞాపకమున్నవి. నీకు అవి స్మ్రితిలో లేవు(5). నేను నిత్యుడను.జన్మలేనివాడను.అన్నిటికి ఈశ్వరుడను. నేను నా ప్రకృతిని అధీనములోనుంచికొని నామాయ చే జన్మల నేత్తుచున్నాను(6).

యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత;అభ్యుత్తానమధర్మస్య తదాత్మానం శ్రుజామ్యాహం (7)**

# భగవద్గీత-పరిచయం

ధర్మమునకు ఎప్పుడెప్పుడు నష్టము వాటిల్లి అధర్మము పెచ్చుపెరుగుతుందో, అప్పుడు నేను (ఆపరమాత్మ గాఉన్న )శరీర గతుడుగా సృష్టించుకుంటాను. **ధర్మము ఒకపరి నిర్ణయం అయినతర్వాత ఆచరణలో కాలక్రమమున కొంత సడలుతుంది. ఆ సడలుట చివరకు ధర్మమునే కబలించే దశకు చేరుకుంతుంది.అట్టి సమయములో పరమాత్మ శరీరగతుడను.**

పవిత్రాణాయ సాధునాం వినాశాయ చ దుష్కృతాం;ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే (8)**

సాదు జనులను రక్షించేందుకు, దుష్టులను శిక్షించేందుకు ధర్మమును తిరిగి స్థాపించేందుకు నేను(పరమాత్మ)ప్రతి యుగమునందును శరీరగతుడనయ్యెదను.**సాదుజనులనగా ధర్మ్మ వర్తనులనీ దుష్టులనగా అధర్మవర్తనులనీ తెలిసి కోవాలి.** నా దివ్యమైన జన్మల్గురించి, కర్మలగురుంఛి సరిగా తెలిసికొన్న వాడు తిరిగి జన్మ ఎత్తక నాలో ఐక్యమందును (9).అనురాగాము, క్రోధము,భయము పూర్తిగా నశింపగా నాయందే బుద్ధి నిలిపి నన్ను ఆశ్రయించిన వారు,జ్ఞాన తపస్సు చే పవిత్రులైనవారు ఎంతోమంది నాలో చేరిరి(10). ఓ,పార్తా! జీవులు నన్ను ఎట్లు భజించు చున్నారో అట్లే నేను వారికి అనుగ్రహించుచున్నాను. మనుష్యులు నన్ను చేరుటకు వివిధ మార్గ,ములనెంచు కొందురు(11). ఈ లోకమున జనులు తమ కామ్యములు పొందుటకు ఇన్ద్రాది దేవతలను పూజించి వారిప్రాపంచిక కోర్కెలు శీఘ్రముగా తీర్చుకోనుచున్నారు(12).

చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణ కర్మ విభాగశః; తస్య కర్తారమపి మాం విద్ధ్యకర్తారమవ్యయం 13 **

జనులను వారి వారి గుణ కర్మలను అనుసరింఛి నేనునాలుగు వర్ణములుగా విభాజించితిని. ఐనను శాశ్వతుదనైన ఈశ్వరుడనైన నాకు ఆ విభాజనతలో కర్తుత్వము లేదు(13).నాకు కర్మఫలమందు అపేక్ష లేదు. ఆసక్తియులేదు.అందువలన కర్మఫలము నన్నంపొందినవారికి టదు. ఈ జ్ఞానము, అనగా నా(పరమాత్మ) తత్వము తెలిసిన తరువాత కర్మబందము ఉండదు(14).ముముక్షువులైనవారు నాతత్వము తెలిసికొని కర్మలు చేసిరి. నీవు కూడా వారి వలెనె నా తత్వము తెలిసికొని కర్మలు చేయుము(15).కర్మ అనగగా నేమి? ఆకర్మ అనగా నేమి? ఈ విషయము లో పండితులు కూడా మొహమునుపొందిరి. అందువలన నీకు విశదముగా కర్మ, ఆకర్మ ల గురించి బోధించేదను(16).కర్మ తత్వము, అకర్మ త్తత్వము, వికర్మ తత్వము కూడా బాగుగా తెలిసికొనవలయును.ఏలనన కర్మ తత్త్వం బహు గంభీరమైనది(17).ఎవరు కర్మలో అకర్మను , అకర్మలో కర్మను చుడగలుగునో, అట్టివాడు యోగియు, బుద్దిమంతుడు , సమతా కర్మలు చేసినవాడును అగును(18).ఎవరి కర్మలు ధర్మబద్ధమై (శృతి )కామ వాంఛ లేక జ్ఞానాగ్ని యందు దగ్ధ మగునో అట్టి వాడువానిని పండితుడని జ్ఞానులందురు(19).ఏవరు కర్మ ఫలమందుఆపేక్ష లేక నిత్య సంత్రుప్తుడై , దేనిని ఆశ్రయించక ఉండునో అట్టివాడు కర్మను కొంచెమైనా చేయుట లేదు(20).ఆశ లెకుండా,అంతఃకరణను , దేహమును జయించైనా వాడై ,అన్ని భోగములను త్యజించి శారీరిక కర్మలు చేయువాడు పాపమును పొందదు(21).ఆయచితముగా లభించినవాటితో సంతుష్టి పొంది, ద్వందాతీతుడై ,అసూయలేక, సిద్ధి

అందును అసిద్ధి అందును సమదృష్టి కలిగిన పురుషుడు కర్మలనాచారించినను, కర్మ బద్ధుడు కాదు(22).ఆసక్తి లేనివాడును,ముక్తుడును, జ్ఞానమందే చిత్తము (ఏకాగ్ర బుద్ధి)నిలిపినవాడును ఐన వాడు కేవలము అజ్ఞాముకొరకే కర్మలు చేయువాని కి కర్మలన్నియునూ విలీనమగును(నాశనమగును) (23).

బ్రహ్మార్పణం బ్రహ్మ హవిహ్ బ్రహ్మాగ్నౌ బ్రాహ్మణా హుతం:బ్రహ్మైవ తేన గంతవ్యం బ్రహ్మకర్మసమాధినా 24 ** 23శ్లోకములోకర్మఎట్లునాశనమగుచున్నదోచెప్పుచున్నాడు.యజ్ఞముబ్రహ్మము.హవిస్సుబ్రహ్మము.అర్పించువాడుబ్రహ్మము.హుతమగుచున్నదికూడాబ్రహ్మమే.బ్రహ్మకర్మసమాధిగతుడైనఅతనికిపొందదగినది బ్రహ్మమే(24).

**ఈ శ్లోకము తో అర్పణము చేయుతవల్ల కర్మ ఫలమంటదని అర్థము, ఏదైనా భోజనము చేయుదలచిన ఈ శ్లోకముతో అర్పణము చేసిన మనకు సంక్రమించిన భోజనమునకు కృతజ్ఞత చెప్పు చున్నా ము. కృతజ్ఞతచెప్పకయే గ్రహించుట చొరత్వమని ధర్మము చెప్పుచున్నది.**

యజ్ఞము రెండువిధములుగానున్నది. కొందరు యోగులు దైవతా పూజను యజ్ఞముతో చేయచున్నారు. చేయనివానికే మరికొందరు జీవుని పరబ్రహ్మ భావనతో యజ్ఞమునందు సమర్పించుకుంతున్నారు(25).కొందరు ఇంద్ర్యములనన్నియును తమతమ మనోనిగ్రహమునందు ఆజ్ఞరూపమున అర్పణచేయుచున్నారు.తత్ఫలితముగా శబ్దము మొదలగు వానిచే చలనము లేకుందురు(26).మరికొందరు జ్ఞానము చే వెలిగింపబడిన ఆత్మ సంయమమనే యోగాగ్ని యందు తమ ఇంద్రియములను, వాటివ్యాపరములను ఆహుతి చేయుచున్నారు(27).కొందరు ద్రవ్యములతో (ధనము, ధాన్యము) తో యజ్ఞము చేయుచున్నారు.కొందరు తపోరూప యజ్ఞమును, మరికొందరు స్వాధ్యాయ యజ్ఞమును చేయుచున్నారు(28).**యజ్ఞమునందు తమ తమ ఇష్టమైన లేక ఆచరింపగలిగినవి అర్పన చేయుట అనునది కర్మలనుండి ముక్తి పొందుటయే.** మరికొందరు ప్రాణాయాన పరాయునణులు ప్రాణవాయువునందు అపానవాయువును, అపానవాయువునందు ప్రాణవాయువును కలిపి అర్పించుచున్నారు(29).కొందరు నియమిత ఆహారము గ్రహించువారై ప్రాణా, అపానా లను నిరోధించి ప్రాణములను ప్రానములలోనే యజ్ఞము చేయుచున్నారు అందరు యజ్ఞభావమును తెలిసికోన్నవారే. వీరందరూ తమ యజ్ఞముల ద్వారా క్పాపములను దూరము చేయుచున్నారు(30).ఓ,అర్జునా! యజ్ఞములు చేసి యజ్ఞేశ్వర ప్రసాదము తీసికోన్నవానికి పరమాత్మయే లభ్యమగును.యజ్ఞము చేయనివామికి ఈ లోకమే ఉండదు.అట్టియెడ వానికి వేరేలోకములు ఎట్లులభ్యము?(31) **<u>యజ్ఞము చేయనివానికి ఈ లోకమే లేదన్న వాక్యమునకర్థమేమి?</u> ఇదివరకు చెప్పిన అనేక యజ్ఞస్వర్రూపములు ప్రతిమానవుడు పరమాత్మను చేరుకొనుటకు చేయు ప్రయత్నములో కర్మలు చేయుచునే బంధములు లేకుందడుట ఎట్లో చెప్పబడినది . ఒకవేళ మానవుడు పై చెప్పబడిన కర్మలు చేయని యడల పరమాత్మ లభ్యము కాడుగదా. అనగా మానవ జన్మము వృధా అగునుగాదా . ఆటువంటి మానవునకు భూలోకముతో ఏమి లాభము? భూ లోకము అతనికి లేని పరిస్థితి ఏర్పడినది గదా!** ఎటువంటి యజ్ఞములనేకములు పరబ్రహ్మ(వేదములు) ముఖ్సమునుండి వెలువడినవి.కర్మలందు పుట్టిననీవు ఈ కర్మల గురించూ తెలుసుకొనుము. దానిచే నీవు కర్మల జ్ఞానము కలిగి విముక్తుడవయ్యేదవు(32). ఓ,

అర్జునా! ద్రవ్యములచే చేయు యజ్ఞముకన్న జ్ఞానయజ్ఞ ము శ్రేష్టము.కర్మలన్నియును జ్ఞానమునందే పరిసమాప్తినొందును.(33). అట్టి జ్ఞానమును తత్వ దర్శనులైన వారినుండి నీవు వినయముతో, సమయముజూసి ,సాష్టాంగనమస్కారము చేసి ప్రశ్నించి తెలిసికోనవచ్చును (34).ఓ,పాండవా! నీవు ఈ ఆత్మ జ్ఞానము తెలిసికొన్న(35).నీవు పాపులందరిలోను మహాపాపుడవైనను, సమస్త పాపమును జ్ఞానమనే నావ తో దాటగలవు (36).ప్రజ్వలించుచున్న అగ్ని ఏవిధముగా సమిధలను బూదిదచేయుచున్నదో, అట్లే జ్ఞానాగ్ని కర్మలను దగ్ధము చేయును(37).జ్ఞానముకన్న పవిత్రము చేయగల ఈ లోకములో మరేదీ లేదు.కాలక్రమమున బుద్ధియోగామునందు సిద్ధి పొందినవాడు స్వయముగా ఆ జ్ఞానమును తన ఆత్మయందే చూడ గలుగు చున్నాడు(38).శ్రద్ధావంతుడును,ఇంద్రియనిగ్రహము కలవాడును పరబ్రహ్మ ను తెలిసికొనే ప్రయత్నములో ఉన్నవాడును ఆ జ్ఞానమును పొందుచున్నాడు.అటు పిమ్మట పరమ శాంతినిపొందుచున్నాడు(39).అజ్ఞానియునూ ,శ్రద్ధ లేనివాడునూ, సంశయములతో సతమత మైనవాడు ఈ లోకములోనూ, పరలోకములోను భ్రష్టుడు(40).ఓ, ధనుంజయా! యోగముచే విడువబడిన కర్మలు గలవాడు ,జ్ఞానముచే సంశయములను పారద్రోలినవాడు ఆత్మవ్తుంతుడై కర్మ బంధముల నుండి విముక్తి పొందును(41). కావున.ఓ, భారతా! అజ్ఞానమువలన కలిగిన ఈ సంశయములు జ్ఞానమనే ఖడ్గముతో ఛేదించి కర్మయోగమునందు ప్రవేశించి యుద్ధము చేయుము, లెమ్ము(42)"

## 5 .ఐదవ అధ్యాయము –కర్మ సంన్యాస యోగము –మొత్తము శ్లోకములు –29

అర్జునుడు చెప్పుచున్నాడు.:"ఓ, కృష్ణా! నీవు కర్మ సంన్న్యసమును ప్రశంసించి మరల కర్మ యోగమును చెప్పుచున్నావు.ఈ రెంటిలో ఏది ఉత్తమమో,నాకు ఏది ఆచరణయోగ్యమో స్పష్టముగా చెప్పుము "(1).

శ్రీ భగవానుడు చెప్పుచున్నాడు :"కర్మ సంన్యాస యోగము, కర్మయొగమూ రెండునూ మోక్షమును ఇచ్చును.కాని కర్మాసంన్యాసము కన్న కర్మ యోగమే మిన్న(2).కర్మయోగి, ఓ, మహాబాహో! ఎవ్వరినీ ద్వేషించక, ఏమియూ కాంక్షింపక సదా ఉండునో, వాడు కర్మ సంన్యాసి అని తెలుసుకోవలెను.ఏలననగా రాగ ద్వేషములు రెండును లేనువాడు ద్వంద్వాతీతుడై బంధవిముక్తుడగును(3). అవివేకులు సాంఖ్య యోగము ,కర్మ యోగము వేర్వేరు ఫలములనిచ్చునని అనుకుంటారు. కాని పండితులు అట్లు చెప్పక ,ఏ ఒక్క మార్గమునైనను బాగుగా ఆచరించువాడు రెండు యోగఫలములచే పొందునది ఒకటే (రెండు యోగముల గమ్యస్థానము ఒకటే గనుక)యని చెప్పు చున్నాడు(4).**శంకర భగవత్పాదులు సాంఖ్య యోగమును విశ్లేషించి దానిని ఇక్కడ జ్ఞాన యోగముగా చెప్పు చున్నారు. సాంఖ్య యోగములో ప్రకృతి, పురుషుడు, 24 పదార్థముల ను ప్రస్థావించగా,శంకర భాగాత్పాదులు అందు పురుషుడుపరమాత్మ రూపమనియు, సాన్ఖ్యమ్లొ చెప్పిన మహత్ మనస్సు అనియు వ్యాఖ్యానించిరి. సాంఖ్య(జ్ఞాన) యోగులు చెప్పే మోక్షము, కర్మయోగులు చెప్పు మోక్షము ఒకటే కనుక ఆ రెండిటిని ఒక్కటిగా చూచువాడే నిజమును** చూ చుచున్నాడు(5). ఓ,మహాబాహో! సంన్యాసము చే మనస్సు, కర్మెంద్రియముచేయుకర్మలలు, జ్ఞానేంద్రియములు చేయు కర్మలు త్యజించుట చాల కష్టమైనది. కర్మయోగ ముచే పరబ్రహ్మ పదము చేరుట సులభము(6). కర్మయోగి,

# భగవద్గీత-పరిచయం

పరిశుద్ధి ఆత్ముడై,జితేంద్రియుడై,తననుతాను నియంత్రించుకోగలిగి అన్ని జీవులలోనూ తన ఆత్మను చూదగలిగి కర్మలుచేసిననూ అతనికి కర్మలు అంటవు(7).పరబ్రహ్మ తత్వము తెలిసిన యోగి చుచుచూ,అఘ్రాణిచుచూ,స్పర్శ కలిగియు,భుజింపుచు, వినుచున ,నడచుచూ,నిద్రించుచూ ,శ్వాస క్రియలు చేయుచూ,భాషింపుచు, త్యజింపుచు,గ్రహిం పుచు ,కనులుమూయుచు, తెరచుచు ఉన్న పరిస్థితిలో తన ఇంద్రియములు చేయు పనులకు తానుబాధ్యుడు కాక ప్రవర్తింపును (8,9).అత్తియోగి కర్మలన్నియు పరబ్రహ్మపరము చేసి,ఫలాసక్తిలేక కర్మలు చేయువాడు తామరాకు పై నీటిబొట్టు ఏ విధముగా ఆకును అంటకయుండునో, అట్లే పాపము అంటక ఉండును(10)యోగులైనవారు , తమ ఇంద్రియములతోను,మనస్సు, బుద్ధి తోనూ కర్మలు చేయుట తమ ఆత్మ శుద్ధి కోసరమే (11). యోగి ఫలాసక్తిలేక చేయు కర్మలవల్లన తనశ్రద్ధవల్ల శాంతిని పొందుతాడు. ఫలాపేక్షతో కర్మలుచేయువాడు ఆ కర్మఫలములవ్వే బంధనము పొందుతున్నాడు(12). ఇంద్రియ నిగ్రహముతో నవద్వారములు గల శరీరముతో చేయు అన్ని కర్మలను మనస్సు తో సంన్యాసముచేసిన మానవుడు కర్మలు చేయడముగాని చేయించడంగాని కాక స్థిరముగానుండును (13).పరమాత్మ లోకములో కర్మలుచేయడముగానీ,కర్మలుగాని ఆకర్మఫలమును గానీ శ్రుజింపడు.కేవలము స్వభావము వలననే జరుగుచ్చున్నవి(14).**స్వభావముననే జరుగుచున్నవనగా మాయ మోహితుడైన పురుషుడు తన ఇంద్రియములతోను మనస్సు తోనూ చేయు కర్మలు.** పరమాత్మ కు జీవుల పాప పుణ్యములతో ఎట్టి సంబంధము లేదు. జీవులూ అజ్ఞా నముచే జ్ఞానము కప్పబడి జీవులూ భ్రమకు లోనౌచున్నారు(15).పరమాత్మ జ్ఞానము పొందిన యోగి అజ్ఞానమునుండి బయటబడుతచే పరమాత్మ వారికి సూర్యుని వలె ప్రకాశమానముగా కనపడును(16).పరమాత్మయందు స్థిరమైన బుద్ధి నిష్ఠ గలవారు అజ్ఞానము తొలగగా తాను ఆత్మ స్వరూపుడనని తెలుసుకొని పాపరహితుడై మోక్షమును పొందు చున్నాడు(17). విద్యా విన్యాసంపన్నుడైన బ్రాహ్మణునియందు, గోవు, ఏనుగు,కుక్క మొదలగు జంతువుల యందును చండాలునియందు సమదృష్టి కలవానిని జ్ఞాని గా తెలియవలెను(18). ఎవరి మనస్సు పరమాత్మ యందు స్థిరమై, సమభావముగలిగి యుండునో అట్టివాడి ఈ జన్మమునందే పరమాత్మను చేరుకొందురు (19).స్థిర బుద్ధి కలవాడును, మొహములేనివాడును ఐన బ్రహ్మ వేత్త ఇష్టమైనదానిని పొందినప్పుడు సంతోశాముగాని, అయిష్టమైనదానిని పొందినప్పుడు దుఃఖము గాని పొందడు(20).ప్రాపంచికవిషయములందు అనాసక్తుడై, ఆత్మయందే(పరమాత్మ)ధ్యానమగ్నుడై ఆనందమును పొందుచుండునో, అట్టివాడు ఆనందము అనంత ఆనందము పొందును(21) ఓ, కౌంతేయా! ఇంద్రియములవలన కలుగు సుఖములు ఆద్యంతములుకలిగి దుఃఖ హేతువులవుతున్నవో, వివేకి వానియందు ఆసక్తి చూపడు(22). ఎవరు శరీర త్యాగము చేయకముందే, కామ క్రోధములను బారి పడక నిరోధింపగలడో అట్టివాడు యోగియై, ఆనందమును పొందుచున్నాడు(23). ఎవరు ఆత్మయందే సుఖించునో, రమించునో,(ధ్యానమగ్నుడై,పరమాత్మనేచూచువాడు) అట్టివాడు బ్రహ్మ పదమును పొందిన వాడై బ్రహ్మైక్యము పొందును(24).ఋషులైన వారు, పాపరహితులై,సంశయ లేనివారి,అన్ని జీవులందు హితము కలిగినవారు బ్రహ్మమునందు కలియుచున్నారు(25). కామ క్రోధములు లేని యతులు మనోనిగ్రహముకలిగి ,ఆత్మ జ్ఞానము పొందినవారైన వారికి అన్నిటియందును బ్రహ్మమే కనబడును(26). **అన్నిటి యందును బ్రహ్మమే చూడగలిగిన**

**వానికి, కామ క్రోధములులేక మనోనిగ్రహము కలిగి బ్రహ్మజ్ఞానమును పొందినవా రౌదురు.** భౌతికమైన సుఖ భోగములు వదలి,నాశిక యందు ప్రాణ, అపాన వాయువులను నియంత్రించి, దృష్టిని భ్రూమధ్య ప్రదేశములో నిలిపి ధ్యానము చేయు సాధకునకు ఇంద్ర్యములు, బుద్ధి వశమై తద్వారా నిరంతర ధ్యానముతో కామ క్రోధ భయములు లేనివాడై మునిప్రాయుడై ,మోక్ష కాంక్షితుడైన, వానికి బ్రహ్మ సాయుజ్యము దొరుకును(27,28). **ఈ రెండు శ్లోకములలో ప్రతిమానవుడు బ్రహ్మము చేరుటకు సాధన చేయు పద్ధతిని వివరించినాడు.** యజ్ఞ, తపస్సు లను భుజింపువాడుగను, సర్వలోకములకు, సురులకు అధిపతి, హితుడు సర్వజీవులయండును సమభావముకలిగి యుండు వాడుగా పరబ్రహ్మను తెలిసికొన్న మానవుడు పరమ శాంతి లభించును**(29). ఈ శ్లోకములో సామాన్య మానవులందరికీ శాంతి లభించే మార్గము చెప్పినాడు."**

6.ఆరవ అధ్యాయము –ఆత్మ సం యమన యోగము -- మొత్తము శ్లోకములు—47

శ్రీ భగవానుడు చెప్పుచున్నాడు:"ఎవరుతనకు నియత మైన కార్యములను ఫలాపేక్ష లేక చేయునో, అట్టివాడు నిజమైన యోగి, సంన్యాసికొనుము. అగ్నికార్యములు పరిత్యజించినవాడు సంన్యాసి అనబడడు(1)ఓ.అర్జునా! సంన్యాసమని దేనిని అనేదరో దానిని యోగమనితెలిసికోనుము.సంకల్ప త్యాగాము చేయని వాడేవడును సంన్యాసి కాలేడు(2). **సంకల్ప త్యాగామనగా ఫలాపేక్ష సంకల్పమునందు కూడ లెకుండుట**.యోగారూఢ స్థితిని పొందదలిచినవానికి ఫలాపెక్షలేని కర్మయే మార్గము.యోగారూడుడైన తరువాత శమమే మోక్షప్రాప్తికి దారి (3) **శమమనగా ఇంద్రియ సంబంధమైన వ్యాపారములన్నియు మిధ్య యని తెలిసికొని లక్ష్యమును మోక్షమందే కేంద్రికరీం చుట.** ఎవ్వరైతే ఇంద్రియ గుణములకు లొంగక,కర్మలయందు ఆసక్తిలేక,సర్వ సంకల్పములు త్యాగముచేయునో, అట్టివాడు యోగాదిష్టుడని తెలియవలెను(4).మానవుడు తన ఆత్మచేతనే ఆత్మను ఉద్దరింకోనవలెను.ఆత్మను అధోగతి పాలు చేయకూడదు.ఎందుకనంగా ఆత్మకు ఆత్మయే బంధువు. అట్లే ఆత్మకు ఆత్మే శత్రువు(5).**ఆత్మను ఉద్దరింపగలది ఆత్మయే కనుక ఆత్మ, ఆత్మకు బంధువు అగును. ఆత్మను అదోగాతిపాలు చేయునది ఆత్మయే కనుక, ఆత్మ శత్రువు అవు తున్నది.** ఆఎవనిచేత ఆత్మ, ఆత్మను ఉద్దరించుచున్నదో అప్పుడు ఆత్మ ఆత్మ్కకు బంధువు. ఆత్మాజ్ఞాని యైన మానవునకు ఆత్మ శత్రువు అగుటకు కారణము ఆత్మను ఉద్ధరింపకపోవుతయే(6).శీతోష్ణసుఖదుఃఖములాయందు, మానావమానముల యందు సమదృష్టికలిగి, శాంతుడైన వానికి,ఆత్మను జయించినవానికి పరమాత్మ సమాహితిడ గుచున్నాడు(7) **అన్నిటయందు సమదృష్టి కలిగి, ఎప్పుడు ప్రశాంతముగా నుండు వానికి ఆత్మనిగ్రహము కలుగు తుంది. అట్టివానికి పరమాత్మ ఎల్లప్పుడూ దగ్గరగానే ఉంటాడు.**జ్ఞాన విజ్ఞానములచేత తృప్తినొందినావాడు, ఇంద్రియములను నియంత్రించినవాడు యుక్తుడని చెప్పబడుచున్నాడు.అట్టి యోగి మట్టిని బంగారమును రాతిని ఒక్కటిగానే భావించును(8).**జ్ఞాన విజ్ఞానములందు తృప్తిపొందినవాడు పరమాత్మను తెలిసికొని అనుభవముతో త్రుప్తిపొందినవాడు.**సహ్రుదయులయందున, మిత్రులయందును, శత్రువులయందును, తటస్థులయండును, మధ్యవర్తుల యందును, బంధువులయందున,అప్రియులయందును,సాదువులయందును, పాపులయందును సమదృష్టి కలిగిన వాడు శ్రేష్టుడు(9).యోగియైనవాడు సతతము ఏకాంతమున నుండి,రహశ్యప్రదేశమున , ఇంద్రియ నిగ్రహముచేసికొని,

# భగవద్గీత-పరిచయం

ఆశలేక,ఎవ్వరినుండి ఏమియూ పరిగ్రహామింపక సత్సతము తనను తాను ద్యానమందుంచుకోనును (10). పరిశుభ్రమైన ప్రదేశమున, మిక్కిలి ఎత్తులోలేని, లోతుగాలేని సమమైన స్థలము ఎన్నుకొని, అక్కడ ఒకవస్త్రము,దానిపై చర్మము,దానిపై దర్ధలు పరచి స్థిరమైన ఆసనము చేసికొనవలయును(11).అతి ఆసనంముపై కూర్చొని,ఇంద్రియములని నిగ్రహించి,ఏకాగ్రతగల మనస్సుతో ఆత్మ శుద్ధి కోసరము యోగాభ్యాసము చేయవలెను (12).యోగాయుక్తుడైన వాడు తన శరీరమును, శిరమును నిటారుగానుంచి,కదలక, దిక్కులుచూడక,తన నాశికాగ్రము నందు దృష్టిని నిలుపవలయును(13).మనస్సును నిగ్రహించి,ప్రశాంతచిత్తుడై,భయరహితుడై,బ్రహ్మాచార్యవ్రతమును స్వీకరించి,చిత్తమును నాయందే నిలిపి, నా భక్తుడై ఉండవలెను(14).అట్టి యోగి, నియమిత మనస్సుగలవాడై,నిరం తరము యోగమందున్నవాడై,నన్నే ధ్యానిం చువాడు మోక్షమును పొందుచున్నాడు(15).ఓ, అర్జునా! యోగము అతిగాభుజింపు వానికి,అసలు తిననివానికి, ఎక్కువ నిద్రపోవువానికి,నిద్రపోనివానికి, ఏకాంతప్రదేశమున లేనివానికి సాధ్యముకాదు(16). మితాహారము, కర్మలయందు యుక్తమైన దృష్టి, యుక్తమైన నిద్ర, స్వప్నములు,జాగ్రితిగలవానికి ఈ యోగము దుఃఖహారినియగుచున్నది(17).ఎప్పుడు మనస్సు నియమితమై ఆత్మయందే నిలచియుండునో అప్పుడు సర్వ భోగములయందును నిరాదరణకలిగి యొగయుక్తుడౌచున్నాడు(18).గాలిలేని ప్రదేశములో దీపము ఎట్లు స్థిరముగానుండునో, అట్లె యోగియొక్క చిత్తము పరమాత్మ పై స్థిరముగానుండును(19).ధ్యానయోగాముచే ఎకాగ్రమైన చిత్తముచే శాంతినిటొంది, పరమాత్మ ధ్యానము ద్వారా తన ఆత్మ యందు పరమాత్మను తన ఆత్మచే దర్శించి పరమ ఆనందమును పొందుచున్నాడు(20).అట్టి పరమానందము పొందునాటి యోగి ఆ ఆనందము ఇంద్రియములచేత గాని మనస్సుచెతకానీ వ్యక్తము కాదనియును, ఒక్క జ్ఞానముచేతనే తెలిసికొని అనుభవింపవలెనని తెలిసికోనును(21) **.ధ్యానగ్రస్తుడై తన ఆత్మలో. పరమాత్మను తన ఆత్మచేతనే తెలిసికొనుట ఇంద్రియములకు గాని, మనస్సునకుగానీ సాధ్యపడదు.ఆ పరిస్థితి జ్ఞానముచేత ఎరిగి విజ్ఞానము పొందినప్పుడు మాత్రమె గుర్తింప గలిగి పరమానందము కలుగును.**పరమాత్మను తెలిసికొనీ అపరిమిత ఆనందములోనున్న యోగి అంతకన్నా ఉన్నతమైనపదము లేదని తెలిసికొని ఎటువంటి పెను దుఃఖము చేతను చలింపడు( 22). **అపరిమిత ఆనందము పొందిన తరువాత దుఃఖ మెక్కడ?** ప్రతి మానవుడు **దుఃఖమయమైన** సంసారమునుండి విముక్తి కలుగజేయు పరమాత్మ యోగమును విసుగు లేని నిశ్చయ బుద్ధితో చేయవలెను(23). సంకల్పమువలన పుట్టు అన్ని కోరికలను త్యజించి ఇంద్ర్యములను మనస్సు తో నియంత్రించవలెను(24).ధృతితో బుద్దిని నియంత్రించి.కొంచెము కొంచము గా మనస్సును పరమాత్మ యందు స్థిరముగా నిలిపి పరమాత్మ తప్ప ఏ ఇతరవిషయములు మనస్సుకు నోకకుండ ఉండునట్లు అభ్యాసము చేయవలెను(25) **ఈ రెండు శ్లోకములలో యోగమునకు ప్రాధమిక పాఠము చెప్పబడినది.** మనస్సు చంచలిం చుచు ,ఏ ఏ భౌతిక విషయాలవైపు మరలుతుందో చూచి దానిని ప్రయత్నపూర్వకముగా పరమాత్మ వంకకు మరలించవలెను . అట్లు ప్తయత్నపూర్వకముమగా మరలించైనా మనస్సును పరమాత్మ పై ఏకాగ్రత తో నుండు సాధన చేయవలెను(26) **ఈ శ్లోకములో రెండవ పాఠము చెప్పుచున్నాడు.** ప్రశాంతమైన మనస్సు గలిగినవాడు,రజోగుణము నుండి శాంతి పోందినవాడు ,కల్మషములేనివాడు, ఏకాగ్ర చిత్తముతో పరమాత్మనే తలచువాడు యోగిగా అపరిమిత ఆనందము పొందు

చున్నాడు(27). "**ఈ శ్లోకములో , 25, 26 శ్లోకములలోని పద్ధతి పాటించిన, యోగియై అపరిమిత ఆనందము పొందును."చెప్పుట ధ్యానము లో ఎప్పుడు నిస్చలతకలిగి యోగి అగుచున్నాడో చెప్పబడినది. యోగి అనగా తనమనస్సును ఏకాగ్రతతో పరమాత్మకు కలుపుటలో సఫలమైన వాడు అనితెలుసికోనవలయును.**ఈ విధముగా అభ్యాసము చేయు కల్మష రహితమైన యోగి తనం ఆత్మను పరమాత్మ తో అనుసందానము చేసి ధ్యానమగ్నుడైన , అతనికి పరమాత్మ స్వరూపమైన బ్రహ్మానందము (అపరిమితానందము ) సులభముగా లబ్యమగును(28) యోగా రుఢ్ఢుడైన మానవుడు తన ఆత్మను అన్ని జీవులయందును, అన్ని జీవులను తనయందును చూచుచు సమభావము కలిగి యుండును (29). ఎవ్వరు సర్వభూతములయందు నన్ను(పరమాత్మ) చూడగలుగుదురో,అట్లే నాయందు సర్వభూతములను చూడగలుగుచున్నారో, వారందారు సదా నన్ను చూడగలరు. నేను వారిని సదా చూతును(౩౦) సర్వ భూతములయందును నన్నే చూచుచుండిన యోగి ఏకాగ్రతతో నన్నే భజించిన యడల సర్వదా వర్తమానామందు ప్రవర్తించినా, నాయందే ప్రవర్తింపును(31). ఓ, అర్జునా! యోగి సర్వదా తన సుఖదుఃఖమూలందు సమభావము కలిగి ఇతరుల సుఖదుఃఖ ములను తనవిలాగున పరిగణించువాడైన, వానిని సర్వ శ్రేష్టుడు గా గుర్తింపుము."

అర్జునుడు చెప్పుచున్నాడు:

"యో అయం యోగస్త్వయా ప్రోక్తః సామ్యేన మదుసూదన ;ఏతస్యాహం న పశ్యామి చంచలత్వాత్ స్థితిం స్థిరాం (౩౩) చంచలం హి మనః కృష్ణ! ప్రమాధి బలవద్ధ్రుడం; తస్యాహం నిగ్రహం మన్యే వాయోరివ సుదుష్కరం " (34)

ఓ, మధుసూదన నీవు చెప్పిన సమభావవముతో వచ్చు యోగస్థితిని నా మనస్సు యొక్క చంచలత్వమువలన తెలిసికోనలేకున్నాను(౩౩). కృష్ణా!ఈ మనస్సు బహు చంచలమైనది.మొహమునుకలుగజేయుచున్నది. వాయువు వలె బహు బలీయమైనది, ధ్రుఢమైనది. దీనిని నియంత్రించుటగాని, ఆపుటగానీ సాధ్య పడునట్లులేదు(34)

శ్రీ భ గవానుడు చెప్పుచున్నాడు :"**అసంశయం మహాబాహో మనోదుర్నిగ్నం చలం ;అబ్యాసేన తుకౌంతేయ వైరాగ్యేణచ గృహ్యాతే (35).**

ఓ.మహాబాహో! మనస్సును చలింపక ఉంచడం బహుకష్టతరమినదే. కాని అభ్యాస వైరాగ్యములచే మనస్సు అచలం గా ఉండునట్లు చేయుట సాధ్యము(35) మనసుఉను నియంత్రింపలేని పురుషుడు యోగాసిద్ది పొందలేడు ప్రయత్న శీలుడై పురుషుడు అబ్యాసము చేసినచో సాధ్యమేనని నా ఉద్దేశ్యము(36)."

అర్జునుడు చెప్పుచున్నాడు: " ఓ, క్రష్ణా! నీవు చెప్పినట్లే అభ్యాసముచేసి మనస్సును స్థిరపరచే ప్రయత్నములో అవసాన దశ కలిగి యోగము సిద్ధించక మరణము కలిగినచో సాధకుని గతి ఏమి?(37).అతడు యోగ బ్రష్టుడై పరమాత్మను తెలిసికోనలేక, ఆ మార్గామునుండి జారిపడి అప్రదిష్టపాలై చెదిరిన మేఘమువలె

నశింపదుగదా!(38).కృష్ణా! ఈ సందేహము నిస్షేషముగా తీర్ప నీకే సాధ్యము. ఈ సందేహము తీర్ప వేరొకరికి సాధ్యము కాదు(39)".

శ్రీ భగవానుడు చెప్పుచున్నాడు:"ఓ, పార్థా! అటువంటి పురుషుడు ఈ లోకములోగానీ, పరలోకములోగానీ నాశనముచెందడు.పుణ్యము చేయువాడు ఎప్పుడును దుర్గతి చేరడుగదా!(40). యోగభ్రష్టుడైనావాడు తన పున్యకర్మలకు తగిన లోకమునకు మరణాంతరము చేరి బహు కాలమున్నతరువాత, మరల భూలోకములో సంపన్నమైన పుణ్య కుటుంబమున జన్మించును(41).అథవా(లేనిచో)యోగభ్రష్టుడైన పురుషుడు ఆ పుణ్యలోకము లకు వెళ్ళకనే జ్ఞానులైనయోగుల కుటుంబమున జన్మించును.ఇతువంటి జన్మలు దుర్లభముగదా!(42).అట్టి కుటుంబములలో జన్మ పొంది, పూర్వదేహ బంధము వలన ఆ బుద్ధి సంయోగమును పొందుచున్నాడు. ఆ సంస్కారము వలన తిరిగి యోగాభ్యాసమునందు సిద్ది కొరకై ప్రయత్నించుచున్నాడు(43). అట్టి జన్మను పొందినవాడి పూర్వ జన్మ వాసనవలన ద్రుస్టిపరమాత్మపై సహజముగా కలిగి వేదములలో చెప్పినరీతిన కర్మలు చేయును(44).కాని ప్రయత్నపూర్వకముగా యోగాముసిద్ధి పొందిన ఎడల ఈజన్మలోనే , అనేక జన్మల సంస్కారమువలన పాపరహితుడై, పరమపదమును చేరుచున్నాడు(45).యోగి తపస్వి కన్న గొప్పవాడు, జ్ఞాని కన్న గొప్పవాడు , సకామకర్మలను ఆచరించువానికంటేను గొప్పవాడు.అందువలన నీవు యోగివి కమ్ము(46). యోగులందరిలోను శ్రద్దావంతుడై అంతరాత్మను నా (పరమాత్మ)యందే లగ్నము చేసి భక్తీ తో భజింపుచున్నాడో, అట్టివాడు యోగులలో శ్రేష్ఠుడు.

7.ఏడవ అధ్యాయము –జ్ఞాన విజ్ఞాన యోగము---- మొత్తము శ్లోకములు ---3

శ్రీ భగవానుడు చెప్పుచున్నాడు :"అర్జునా! నా(పరమాత్మ) యందు ఆసక్తి కలవాడును,యోగాభ్యాసము చేయువాడును ,నన్నే ఆశ్రయించినవాడును ఎట్లు తెలిసికోనగాలుగునో నీకు సంశయములన్ని తీరేవిధముగా నీకు చెప్పెదను(1).ఇది తెలిసికొన్న తరువాత ఈ లోకములో తెలియవలసినదేమియులేదో విజ్ఞాన సహితమైన ఈ జ్ఞానము నిశ్శేషముగా నీకు నేను చెప్పుచున్నాను(2).**జ్ఞానమనగా వేదముచేప్పునది.విజ్ఞానమనగా అనుభవపూర్వకముగా వచ్చిన జ్ఞానము.ఇక్కడ పరమాత్మయే చెప్పుచున్నది విజ్ఞానము మరియు జ్ఞానమేకదా !** మనుషులందరిలో వేయిలో ఒక్కనికి నన్ను సిద్ధింప చేసుకోవలేనను బుద్దితో యత్నించుచున్నాడు.ఆ యత్నించువారందరిలో ఎవరకి ఒక్కరికి నా యదార్థ తత్వము బోధపడును(3).భూమి, జలము,అగ్ని,వాయువు, ఆకాశము , మనస్సు, బుద్ధి,అహంకారము అనునవి ఎనిమిదివిధములుగా నా ప్రకృతి భిన్నముగా ఉన్నది(4). ఈ అష్టవిది గా గల నా ప్రక్రుతి సామాన్యమైనది.అన్ని జీవులకు ఆధారమైనది విశ్వమంతకు నిలుపుటకు అవసరము అయిన నా ఉత్క్రుష్ట ప్రక్రుతి ని తెలిసికొనుము(5).సమస్త జీవులు ఈ సామాన్య, ఉత్క్రుష్ట ప్రకృతుల వలన పుట్టినవని తెలుసుకో. ఈ జగత్తు యొక్క పుట్టుకకు లయమునకు నేనే కారకుడను(6).**జగత్తు కు, అందుండు జీవరాసులకు, వాటి పుట్టుకకు, లయమునకు, పోషనమునకు పరమాత్మయే కారణము.** నా కన్న శ్రేష్టమైనదికాని,ఉన్నతమైనదికాని మరేదియులేదు. సూత్రాము నందు రత్నములు కూర్చు విధముగా ఈ జగత్తు లోని అన్నియు నాకు కూర్చబడినవి(7).

# భగవద్గీత-పరిచయం

**రసో ఆహ్మప్పుకౌంతేయ ప్రభాస్మి శశి సూర్యయోః ; ప్రణవ సర్వవేదేషు శబ్దః ఖే పౌరుషం నృషు** (8)**
అర్జునా! నీటియందు రసమును నేనే.సూర్యచంద్రులందు కాంతిని నేనే.వేదములన్నింటిలోను ఓంకారమును నేనే.ఆకాశామునందు శబ్దమును, మనుష్యులయందు పౌరుషమును నేనే(8).**వేదములన్నియు పరమాత్మయే. అందుండు 'ఓం' పరమాత్మయే.**భూమియందు పవిత్రమైన గంధమును నేనే. అగ్నియందు తేజస్సు తాపసులయందు తపస్సు నేనే. రాజసాస్తామసాశ్చ సమంస్త జీవులలో ఉన్న ప్రాణమును నేనే(9).ఓ, పార్థా! సర్వ భూతములకు మూలము నేనే. ఎప్పటికి ఉన్నది నేనే. బుద్ధిమంతుల బుద్ధి, తెజస్విలందు తేజస్సు నేనే(10).ఓ,భరతరిషభా! బలవంతులలో నేను కామ రాగ రహిత బలమును.సర్వ ప్రాణులయందు ధర్మవిరుద్ధముగాని కామము నైయున్నాను(11).

యేచైవ సాత్వికా భావా రాజసాస్తామసాశ్చ యే;మత్త ఏవేతి తాన్ విద్ధి న ముల త్వహం తెశుటే మయి (12)
త్రిభిర్గుణమయ్యైర్భావైః ఏభిఃసర్వమిదం జగత్; మోహితం నాభిజానాతి మామేభ్యః పరమవ్యయం (13)

త్రిగుణముల్లైన సత్త్వ,రజస్, తమో గుణములు నా నుండియే ప్రకటితమౌతున్నవి. కాని అవి నాలోలేవు. వానిలో నేను లేను.నేను గుణాతీతుడను(12).ఈ జగత్తు అంతయు త్రిగుణములవల్ల మొహింపబడుచున్నవి. జీవుల వ్నియు ఈ మొహకారణముగా మొహాతీతుడనైన నన్ను తెలిసికోనలేకపోతున్నవి(13). **పరమాత్మ గుణరహితుడు, నిత్యుడు. కాని పరమాత్మ సృష్టి స్థితి లయలకు అధికారి అగుటచే కావలసిన గుణములు ప్రకటనమౌతున్నవి.వాటివల్ల జీవులలో రాగము,ద్వేషము, తప్పుగా అర్థముచేసికొనుట అనే పలు విధముల్లైన మోహము (మాయ) చే కప్పబడుతచేత పరమాత్మను తెలియలేకున్నారు.గుణములలో పరమాత్మ లేదనుటకు అర్థము పరమాత్మ త్రిగుణముల అధికారములో లేడు అని. త్రిగుణములు నాలో లేవు అనగా గుణాతీతునియందు గుణములుగా యుండక నిబిడీకృతమై యుండుట.అది ఎట్లన తెలుపురంగులో అన్ని రంగులు నిబిడిక్రుతమైనట్లు.**దైవీ సంబంధ మైన,గుణాత్మకమైన నా మాయను దాట లేకున్నారు. కాని ఎవరైతే నా శరణు పొందుతున్నారో వారు మాయ ను దాతుచున్నారు(14).**శరణు పొందుట అనగా పూర్తిగా త్రికరణ శుద్ధిగా పరమాత్మ నే సదా సేవించుట.** దుష్టులును,మూఢ్వలునుమాయ చేత జ్ఞానము లేకపోవుటచే రాక్షస సంబంధమైన భావమును ఆశ్రయించి నీచ మానవులు నా శరణు పొందరు(15).పుణ్యులైన మానవులు నాలుగు విధముల్లైన కోర్కెలతో నన్ను భజింతురు. కొందారు ఆర్తులు.కొందరు జిజ్ఞాస కలవారు.కొందరు అర్థకాములు మరికొందరుజ్ఞానులు(16).వీరందరిలోను నిత్యయోగియు,ఏకాగ్రమైన పరమాత్మ ధ్యాసయు గల జ్ఞాని శ్రేష్టుడు.అట్టివానికి నేను ప్రియతముడను. నాకు కూడా ఆ జ్ఞాని అత్యంట ప్రియముకలిగించును(17). ఈ నాలుగువిధముల పుణ్యపురుషులూ ఉదారులే.కాని, ఇందులో జ్ఞాని సర్వదా నన్నే మనస్సు న యందే నిలిపి నా జ్ఞానమును పొందినవాదగుట చేత జ్ఞాని నా సదృశుడు. అతడు నాయందే ఉన్నాడు(18) బహు జన్మల తరువాత జ్ఞాని,నన్ను వాసుదేవునుగా(అన్ని జీవులయందుండువాడు) గుర్తించి భజింపుచున్నాడు.అట్టి మహాత్ముడు దుర్లభముగాదా !(19).తమప్రకృతిచేత నియమితులును,విషయవాంచలతో జ్ఞానము కోల్పోయినవారును వారి వారి కోర్కెల ను

అనుసరించి వివిధ దేవతలను పూజించి కోర్కెలు తీర్చుకోందురు(20). **ఇక్కడ దేవతలనగా పరమాత్మ యొక్క వివిధ తత్వములను సుచింపు వారని తెలియవలెను.**ఏ, ఏ భక్తుడు ఏ,ఏ, రూపముతో నన్ను ఆరాధింపు చు ఉన్నాడో,అట్టివానికి ఆరూపముతోనే వాని కోర్కెలు తీర్చుచుంటాను(21). అట్టి భక్తుడు శ్రద్ధతో ఆరాధింపుచు ఏ దేవతను అర్ధింపునో వానికి ఆ దేవతా స్వరూపముతోనే వానికి కోర్కెలు అనుగ్రహించుతాను(22).అల్పబుద్ధితో కోరే వన్నియు అల్పములై , వాని ఫలితములు కూడా పరిమితమై ఉండును. నన్ను మాభజించే వారికే నేను లభ్యమగు చున్నాను(23).నా యొక్క భావమైన సర్వోన్నత,శాశ్వతత, ఇంద్రియములకు అగోచరము  తెలియని వారు, బుద్ధిహీనులు నన్ను  ఒక వ్యక్తి గాను ,ఆపదలుపోందనివానిగాను తలచుచున్నారు(24).నేను యోగమాయ చే రఅందరికి కన్పించను, ఈ లోకములో తెలివిహీనులు నన్ను జన్మరహితునిగా,శాశ్వతునిగా, పరమేశ్వరునిగా తెలిసికోన లేరు(25). నేను గతించిన, వర్తమాన, భవిష్యద్ కాలములలోని జీవులందరినీ ఎరుగుదును . కాని నన్ను ఒక్కడును ఎరుగడు(26).ఓ, పరంటపా! ప్రాణులన్నియును రాగ, ద్వేష ములతోవలన ద్వందముల భ్రాంతిలోపడి అంతులేని మొహప్రభావితులౌతున్నారు(27).పాపకర్మలనుండి ముక్తులైనజనులు  పుణ్యకర్మలు చేయుచూ ద్వంద ముల మొహమునుండి బయటపడి నన్ను భజింతురు(28)ఎవరు నన్ను ఆశ్రయించి జరామరణములనుండి మోక్షమును కోరుకుంటున్నారో,వారు పరమాత్మ్ను గురించియు ,ఆత్మనుగురించియు, కర్మలగురించియు తెలిసికోన్న వారే(29) ఎవరు నన్ను అధిభూతం,అధిదైవతమ్, అధియజ్ఞం లతో కూడినవాడినని అంత్యకాలముననైన తెలిసికోన్న వాడు నన్నే చేరును(౩౦). "

8 . ఎనిమిదవ అధ్యాయము—అక్షర బ్రహ్మ యోగము    --మొత్తము శ్లోకములు –28

అర్జునుడు చెప్పుచున్నాడు :'"ఓ,పురుషోత్తమా!బ్రహ్మము అనగానేమి?ఆధ్యాత్మము అనగానేమి?కర్మ అనగా నేమి?  అధిదైవతము అని దేనిని అందురు? అధితభూతమననేమి?(1).ఓ.మధుసూదనా! అధియజ్ఞమనగానేమి?ఆ అధి యజ్ఞము మానవ శరీమునందు ఎట్లుండును? అంత్యకాలమున మనస్సును నిగ్రహము చేసిన యోగులు నిన్నెట్లు తెలిసికోనగలరు?(2)".

శ్రీ భగవానుడు చెప్పుచున్నాడు:" **బ్రహ్మమనగా సర్వశ్రేష్టము,నాశనరహితము.ఆధ్యాత్మ అనగా జీవులందుండు ఆత్మ.పరమాత్మ  అంతర్గతమైన సర్వ భూతముల పుట్టుక, వృద్ధి, లయములము కారణమైన చేష్ట ను కర్మ అందురు(1) ఓ, అర్జునా! ఉత్పత్తి, నాశనమునకుగురియగు పదార్తములన్నియును అధిబౌతికమని తెలిసికో.దైవత భావము పొందినపదార్థములు అధి దైవతములవుతవి. ఈ శరీరములో నాశరహితమైన పురుషుడే అధియగ్నము లేక ఆధ్యాత్మ గా తెలిసికో(4).అంత్యకాలమందైనను నన్నే స్మరింపుచు దేహత్యాగము చేసిన నన్నే పొందుదురు. ఇందేమియు సందే హము లేదు(5).కౌంతేయా!మనుష్యుడి శరీరము విడుచు సమయములో ఏ భావముండునో, మరుజన్మమున అదే విధముగా జన్మ పొందును(6).అందువలన అన్ని కాలములందును నన్నే(పరమాత్మ) తలపులోనుంచి యుద్ధము చేయుము. అందువలన నీవు నన్నే చేరేదవు (7)**ఓ,అర్జునా! అభ్యాసముతో కలిసిన యోగముతో , ఇతరవిషయముల యందు

# భగవద్గీత-పరిచయం

చొరకుండ  మనస్సున నా (పరమాత్మ) పైననే నిలిపి ధ్యానముచేయు పురుషుడు ఉత్తముడై నాచెంతకు చేరు చున్నాడు(8).సర్వజ్ఞుడును,సనాతనుడును, అందరిని శాసించువాడును,అణువుకంటేను సుక్ష్మమైనవాడును.అన్ని ప్రాణులను పోషింపువాడును, అచింత్యరూపుడును, సూర్య ప్రకాశము కలవాడును, చీకటికి వేరైనవాడును (9)శరీర విసర్జన సమయములో యోగాబలముచేత మనస్సును చలనములేకుండ చేసి భ్రుమధ్యమున దృష్టి నిలిపి పరమాత్మ ను ధ్యానించుతచే, ఆ పరమపురుషుడు పరమాత్మనే చేరును(10).వేదవిడులు దేనినైతే అక్షరం అంటున్నారో,రాగమును వీడిన యతులు దేనిని చేరుతున్నారో,దేనినికోరి బ్రహ్మచర్య వ్రతమును చేపట్టుచున్నారో,అట్టి దానిని నీకు సంగ్రహముగా చెప్పుచున్నాను(11).సమస్త ఇంద్రియ ద్వారములను బంధించి, మనస్సును హృదయ మందు నిలిపి, ప్రాణములను శిరస్సు పైభాగమున (సహస్రారచాక్రమున) నిలిపి పరమాత్మయందు ధ్యానగతుడై(12) పరబ్రహ్మ స్వరూపమైన ఓంకారమును జపించుచు నన్నే ధ్యానముచేయువాడు మోక్షము పొందుచున్నాడు (13). ఓ,అర్జునా! ఎవరు అనన్య మైన చిత్తముతో సతతము నన్నే(పరమాత్మ ) ధ్యానించుచునన్నారో అట్టి  నిత్యయుక్తుడైన యోగికి నేను సులభుడను(14).ఉత్తమమైన మోక్షమును పొందిన మహాత్ములు, దుఃఖమయమైన, అశాశ్వతమైన జన్మను తిరిగి పొందారు(15).అర్జునా! బ్రహ్మ లోకములవరకు ఉన్న అన్నిలోకముంనిలోకములు పునర్జన్మ ఇచ్చునవే. కాని నన్ను(పరమాత్మను) పొందినవానికి పునర్జన్మ  లేదు(16).బ్రహ్మదేవునకు, వేయి మహాయుగములు (నాలుగు యుగములు ఒక మహాయుగము)ఒక పగలు, మరి వేయిమహాయుగాములు ఒక రాత్రిగా తెలుసుకొనిఉన్నవని తెలుసుకున్న యోగులు కాలతత్వము బాగుగా ఎరిగినవారు(17).చరాచర జగత్తు , జీవులూ బ్రహ్మదేవుని పగలు నందు అవ్యక్తమై ఉత్పన్నమగును.బ్రహ్మదేవుని రాత్రియగు సమయమున ఆ వ్యక్తమైన సృష్టి అంతయు అవ్యక్తము లోనికి లీనమైపోవును(18).పార్థా! ఈ భుతసముదాయము తిరిగి తిరిగి బ్రహ్మదేవుని పగలులో పుట్టుచునే యుండును.రాత్రి సమయము వచ్చు నప్పుడు తిరిగి లయమగుచుండున (19).ఈ అవ్యక్తముకంటేను ఉత్తమమైన, సనాతనమైన అవ్యక్తము(పరమాత్మ), జీవులూ పుట్టుచు,లయమగుచు ఉన్ననూ, ఎన్నటికి నశింపడు(20).అవ్యక్త అక్షర  అని చెప్పబడ్డ పరమాత్మ ధామమే పరంధామమని(పరమగతి) తెలియబడి,  అక్కడకు చేరిన పుణ్యాత్ములు పునర్జన్మ లెకుండేదరు(21)పార్థా!అన్ని జీవులు ఆ పరమాత్మ యందే అంతర్గతమై, ఆ పరమాత్మ అంతటనువ్యాపించి యున్నాడు. అట్టి పరమాతమ ను అనన్య భక్తీ  చేతనే పొందానగును(22).ఓ, భారతశ్రేష్టా! ఏ కాలమున దేహత్యాగము చేసిన యోగులు పునర్జన్మ లేకుండా ఉండేదరో, ఏ కాలములో దేహగత్యాగముచేసిన యోగులు పునర్జన్మ పొందేదరో  నీకు చెప్పెదను(23).బ్రహ్మవేత్తలగు యోగులు జ్యోతిర్మయమార్గాముద్వార బ్రహ్మపదము పొందేదరు. ఆ మార్గమునకు అధిదేవత అగ్ని.శుక్లపక్ష ఉత్తరాయణ కాలమందు దేహత్యాగము చేసిన యోగులు పరమపదము చేరుతచే పునర్జన్మ ఉండదు(24).అట్లే కృష్ణపక్షము దక్షినాయనమునందు దేహత్యాగాముచేసిన యోగులు ధూమ్ర మార్గాముద్వార చంద్ర సంబంధ మైన  జ్యోతి ద్వారా వెళ్ళి పునర్జన్మ పొందుచున్నారు(25). ఈ రెండు మార్గాములకు శుక్ల, కృష్ణ మార్గాము లుగా సనాతనమైనవి.శుక్ల మార్గమున వెళ్ళిన వారికి పునర్జన్మలేదు. కృష్ణ మార్గాముద్వార వెళ్లినవారికి పునర్జన్మ కలుగుతుంది(26).పార్థా! ఈ రెండుమార్గములు తెలుసుకున్న యోగి మొహాముసపడడు.కావున నేవు

యోగివికమ్ము(27) ఈ తత్వ రహశ్యం తెలిసిన వానికి,.వేదపఠనము చేసిన ఫలము కంటేను,యజ్ఞ , తపస్సు చేసిన ఫలము కంటేను మిక్కిలి ఉత్తమమైన పదమును పొందేదరు(28).”

9.తొమ్మిదవ అధ్యాయము –రాజవిద్యారాజగుహ్యాయోగము –మొత్తము శ్లోకములు –34

శ్రీభగవానుడు చెప్పుచున్నాడు:” నీవు అసూయలేని వాడవు. అందువలన నీకు దేనినితెలిసికోనుతవల్ల అశుభమైన బంధమునుండి మోక్షము లభించగలదో అట్టి విజ్ఞానమయమైన జ్ఞానము, చాల రహశ్యమైనది నేను చెప్పు చున్నాను(1).ఈ జ్ఞానము విద్యలన్నితటిలో రాజైనది.రహష్యములలోకేల్ల రాజైనది.ఉత్తమమైనది.పవిత్రమైనది. **ప్రత్యక్షానుభావముతో** తెలిసికోనదగినది.ధర్మబద్ధమైనది.సులువుగా తెలిసికోనగలది.నాశారహితమైనది(2).ఓ, అర్జునా! ఈ ధరమునందు శ్రద్ధ లేని పురుషులు నన్ను(పరమాత్మను) పొందక మ్రుత్యురూపమైన సంసార బంధనములలో చిక్కుకుంటున్నారు(3).అవ్యక్తుడనైన నేను ఈ జగత్తంతయూ వ్యాపించి యున్నాను,సర్వ భూతములు నా యం దున్నవి . నేను వాటియందు లేను(4).**పరమాత్మ ఆనంతుడై అంతటా వ్యాపించినప్పుడు జీవిలో నుండ సాధ్యము కాదుగదా!** ఈ భూతములన్నియు **నాలో లేవు,కాని వాటి పుట్టుక, వృద్ధి, నాచే చెయబదుచున్ననూ,నేను వాటియందుండను. నా యోగైశ్వర్యమును చూడుము(5)ఆకాశములో ఉత్పన్నమై అంతటా వ్యాపించు వాయువు ఆకాశములోనే స్థితియైనట్లే జీవులు ఉత్పన్నమై నాయందే ఉండును(6).అర్జునా! కల్పాంతమునందు జీవులన్నియును నా ప్రకృతిలో కలసిపోయి తిరిగి కల్పము మొదలైనతర్వాత వాటి ప్రకృతి తో నే జన్మనేత్తును(7). తమ తమ ప్రక్రుతులను పొందియున్న భూతములన్నియును పరతంత్రులై మరల మరల నాచే వాటి ప్రక్రుతికనుగుణముగా సృజిం పబడుచున్నవ(8).ధనుంజయా! నాకు కర్మల యందు ఆసక్తిలేదు. నేను వాటియందు ఉదాసీనుడను .అందువలన ఆ కర్మలు నన్ను బంధింపవు(9).కౌంతేయా!నా అధ్యక్షతన ఈ చరాచరములు ప్రసవించి, ఆ జగత్తు పరిభ్రమించుచున్నది (10)నా ఉత్తమమైన తత్వమును ఎరుగక,నేను మహేశ్వరుడనని తెలియక కొందరు మూదులు, నేను మానవ శరీరము ధరించినందుకు నన్ను గౌరవించుటలేదు,నన్ను తెలిసికోనలేకున్నారు(11).వ్యర్తములైన ఆశలు,వ్యర్తమైన కర్మలు చేయుచూ,వ్యర్తమైన జ్ఞానముతో , అజ్ఞానులై మొహజనితమగు రాక్షసప్రక్రుతి, అసురప్రక్రుతి ని అవలంభించు చున్నారు(12).మహాత్ములైనవారు దైవీ ప్రకృతి (ఎక్కువసాత్విక గుణసంపన్నులు)ఆశ్రయించినవారై భూతముల కు జగత్తుకు కారణమైన నన్ను అనవరతము ఎకాగ్రతతోభజింతురు (13).అట్టి ధ్రుదవ్రతులైన వారు ఎల్లప్పుడూకొందరు నన్ను కీర్తిం చుచు, కొందరు నాగురించి వ్రతములుచేయుచు, కొందరు ప్రయత్నించుచు , మరికొందారు నమస్కరించుచు నన్ను ధ్యానము చేయుచున్నారు(14).కొందరు జ్ఞానులు విశ్వరూపుదనైన నన్ను జ్ఞాన విజ్ఞాన యగ్నముచేత ఎకముగాను, బహుధాగాను పూజింపుతూ ఉపాసించుచున్నారు(15).నేనే క్రతువును.నేనే యజ్ఞమును.నేనే పిండమును, నేనే ఔషధమును,నేనే హవిస్సును, నేనే అగ్నిని,హోమకర్మ ను కూడా నేనే(16).** నేను ఈ జగత్తుకు తండ్రిని,నేనే తల్లిని , నేనే పితామహుడను.తెలిసికోనవలసినవాడిని నేనే. పవిత్రుడను నేనే. ఓం కారమును నేనే .ఋగ్, యజుస్, సామవేదములునూ నేనే(17).పరమ గతిని భరించువాడను నేనే. నేనే ప్రభువును, సాక్షిని,మిత్రుడను,

ఆశ్రయమిచ్చువాడను,సృష్టి, స్థితి, లయలకు స్వామిని నేనే.నాశానములేనివాడను. బిజమునుకూడా(18)అర్జునా! నేనే తపింపచేయుచున్నాను(వేడిని ఇచ్చుచున్నాను). నేను వర్షించున్నాను,నేను వర్షం ను నిరోధింపుచున్నాను.నేనే మృత్యువును.నేనే అమృతమును కూడా ,నేనే సత్యమును, నేనే అసత్యమును కూడా(19).**సత్యమనగా త్రికాలములలోను ఉండునది.అసత్యమనగా సత్యము కానిది.**వేదపారాయణ చేయువారు, సోమపానముచేయు వారును, పాప రహితులును యజ్ఞములు చేసి స్వర్గము కొరకు ప్రార్థింపుచున్నారు , అట్టివారు స్వర్గాలోకగాలై దేవ భోగములు అనుభవించుచున్నారు(20).అట్లు స్వర్గాసుఖములనుభావించి, క్షిణపుణ్యులతిరిగి మర్త్యలోకమునకు వ చ్చుచున్నారు.ఇట్లు సకామ కర్మలనుశ్తింపువారు జనన, మరణ చక్రమందు తిరుగుచుందురు(21)

**అనన్యాశ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే;తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహం 22.****

అన్యచింతలు లేక ,జనులు నన్ను ఎకీభావముతో స్మరింపుచు, సేవించుచున్నారో,అట్టివారి యోగక్షేమమములు నేను భరింపుచున్నాను(22)ఓ, అర్జునా! కమాపేక్షతో ఏ దేవతలను శ్రద్ధతో పూజించినా అవి నాకే చెందుతవి. కాని ఆ పూజ అజ్ఞానపూరితమైనవి(23).ఎందుకనగా సకల యజ్ఞములకు భోక్తను, స్వామిని కూడా నేనే. వారు నా తత్వమునెరుగక పతనమగుచున్నారు(24).దేవతలను పూజింపువారు దేవలోకమునకు, పిత్రుదేవతలను పూజింపువారు పిత్రు లోకమునకు వెళ్ళెదరు.భూతప్రేతములనర్చింపువారుఅట్టివే పొందేదరు.నన్ను(పరమాత్మను) పూజింపువారు నన్నే చేరెదరు(25).

**పత్రం పుష్పం ఫలం తోయం యో మె భక్త్యా ప్రయచ్చతి;తదహం భక్త్యుపహృతం అశ్నామి ప్రయతాత్మనః (26)****

నిర్మలబుద్ధితో భక్తుడు నాకు అర్పించుపత్రముగానీ, ఫలముగానీ,పుష్పముగానీ ,నీరుగానీ నేను వెంటనే స్వీకరిం చేదను(26).ఓ,కౌంతేయా నీవు ఆచరింపు కర్మను,భుజించుఆహారమును,హోమముచేయు హవ్యమును,ననీవు చేయు దానమును,చేయు తపస్సు ను నాకే సమర్పింపుము(27). ఈ విధముగా ఆచరించి శుభాశుభ కర్మలచేత కలుగు బంధములనుండి విముక్తుదగుదువు.సంన్యాస యోగయుక్తుడవై నన్నే చేరగలవు(28).నేను సర్వ భూ తములకు సముడను.నాకు ఇష్టులులేరు.శత్రువులులేరు. కాని నన్ను భక్తితో భజింపువారు నాయందును,నేను వారియందునుఉండెదము(29).మిక్కిలి దురాచారుడైనను అనన్య భక్తితో నన్ను భజించిన అతడు సత్పురుశుడుగాభావింపబడును. ఏలనన అట్టివాడు నిశ్చలమైన బుద్ధితో ఆరాదిమ్చుచున్నాడు(౩౦) .అట్టివాదు శీఘ్రమే ధర్మవర్తనుడై,కౌన్తేయా! శాంతినిపొందుచున్నాడు.నాభక్తుడు ఎప్పటికి నాశనము కాడనితెలిసికొనుము(31). ఓ,అర్జునా!స్త్రీలు,వైశ్యులు, శూద్రులు,పాపయోనిజులు కూడా నా శరణు పొందుటవల్ల పరమగాతినే పొందేదరు(32) ఇక పుణ్యాత్ములైన బ్రాహ్మణులు , రాజర్షులు శరణుపొందినవెంటనే వారు పరమపదము చేరుదురని వేరే చెప్ప నక్కరలేదు.దుర్లభమైన మానవ జన్మ దుఃఖ భరితము. నీవు నన్ను(పరమాత్మను)భజించి దుఃఖమునుండి విముక్తి

పొందుము(౩౩).నాయందే(పరమాత్మ యందే) నీ మనస్సుని నిలిపి నా భక్తుడవు కమ్ము.నన్నే భజింపుము. నాకే నమస్కరింపుము, నాయందు మనస్సునిలుపుటవల్ల, నా పరాయణుడవైన నన్నే చేరెదవు(34).

10. పదియవ అధ్యాయము –విభూతియోగము ---మొత్తము శ్లోకములు -- 4

ఓ, మహాబాహో! ని యందు ప్రీతిచేతను ,ని హితముకోరుతచేతను , నేనే మరల నీకు చెప్పు విషయములను ఆకర్ణింపుము (1).నా ప్రభావమును(నా విస్తారణ శక్తి) దేవతలుగానీ మహర్షులు గానీ తెలయలేరు. ఎందుకననగా నేను వారికి గూడ మూలమును కదా(2)నన్ను పుట్టుకలేనివాదినిగాను, ఆదిలేనివాదినిగాను, సర్వలోక మహేశ్వరుడుగాను తెలిసికొన్న మనుజుడు జ్ఞానియని తెలుసుకో(3).బుద్ధి,జ్ఞానము,మొహములేకపోవుట,క్షమ, సత్యము, దమము,శమము,సుఖదుఃఖములు,భయము,అభయము, ఉత్పత్తి, ప్రళయము (4)అహింస,సమతా, సంతోషము తపస్సు,దానము,కీర్తి, అపకీర్తి, మొదలగు వివిధ భావములు నచేతనే కలుగుచున్నావి(5)**బుద్ధి అనగా నిర్ణయాత్మక మైన మనస్సు. జ్ఞానమనగా వేదములు చెప్పు విషయములయందు సంపూర్ణముగా తెలిసియుండుట. అత్యమనగా ఇది కాలాతీతముగా ఉండునో తెలిసికోనగాలుగుట.దమమనగా బాహ్య శరీర వ్యపారములయందు నిగ్రహము , శమమనగా అంతరింద్రియ నిగ్రహము. ఉత్పత్తి అనగా జీవుల పుట్టుక, ప్రళయమనగా బ్రహ్మదేవుని రాత్రి యగు సమయము –ఆ సమయములో జీవులన్నియు లయమగును,అహింస అనగా త్రికరణశుద్ధిగా ఏ జీవిని బాధింపకయుండుట, సమత అనగా అన్ని జీవులను తనతో సమముగా చూచుట.** సప్త ఋషులు , వారికంటే పూర్వులైన నలుగురుకుమార ఋషులు పదునాలుగుమంది మనువులు, అష్ట వసువులు వీరందరు ఈ జీవరాసుల సృష్టికి కారకులు. వారందరును నా మానసపుత్రులు(నా సంకల్పం వలన కలిగిన పుత్రులు(6).నాయోగ తత్వమును, నా మహిమను తెలుసుకోన్న వారు చలింపని యోగులై ఉండెదరు. ఇందు సందేహము లేదు(7). ఈ జగత్తు, జీవరాసులు పుట్టుతకే నేనే కారణము నేనే వాటినన్నింటిని భరించుచున్నాను. ఈ పరమార్ధము ఎరిగిన జ్ఞానులు సతతము నన్నే భజించ చున్నారు(8).నా యందే సతతము చిత్తమును నిలిపి భజింపు నా భక్తులు నాయందే ప్రాణములు నిలిపిన వారు ఒకరికొకరు నా కథలు చెప్పుకొనుట లొనూ,నన్ను కిర్తింపుతలోను సంతోషము పొందుచుందురు(9).అట్లు సతతము నన్నే ధ్యానముచేయు నా భక్తులకు నన్ను చేరుటకు కావలసిన బుద్ధియోగమును నేనే చెప్పెదను(10).ఓ.అర్జునా! నేను వారి ఆత్మయందు స్థితుడనై,వారికోసమే జ్ఞానమనే దీపికచే వారి అజ్ఞానమనే చీకటి తొలగించుచున్నాను(11)."

అర్జునుడు చెప్పుచున్నాడు:"నీవు పరబ్రహ్మవు..పరంధాముడవు.పవిత్రుడవు.పరమపురుషుడవు. నీవు శాశ్వితుడవు. దివ్యుడవు .ఆదిదేవుడవు.పరమేశ్వరుడవు(12). ఈ సత్యమును సర్వ ఋషులు, ముఖ్యముగా నారదుడు,అసితుడు ,దేవలుడు,వ్యాసుడు తెలిసికోనియున్నారు. నీవు నాకొరకు ఈ సత్యమును బోధింపు చున్నావు (13). నీవు చెప్పునదంతయు,ఋషులు తెలిసికొన్న సత్యమునే చెప్పుచున్నావని నమ్ముచున్నాను.ఓ, కేశవా! నీ స్వరూపమును దేవతలుగానీ, దానవులు గానీ తెలియలేరుగాదా!(14)**.పరమాత్మను తెలిసికొనుట దేవతలకు, దానవులకు, ఇతరులకు తెలియదు.అందరిలో జ్ఞానులైనవారికే పరమాత్మ విదితమగును.ఋషులు జ్ఞానులుగదా!** ఓ,

పురుషోత్తమా!ఓ. భూతభావనా!ఓ,భూతేశా!ఓ,దేవదేవా! ఓ,జత్పతీ! నీ తత్వమును నీవే ఎరుగుదువు(15).**ఆనంతమైన దానిని ఆనంతమే తెలిసికోనగలుగును.పరమాత్మ ఆనంతుడు. కనుక పరమాత్మను తెలిసికొనుటకు ఎవ్వరైనా ఆనంతత్వము పొందవలెను.**నీవు ఏ ఏ విభూతులచే(మహిమ) సర్వము వ్యాపించియున్నావో , వాటిని తెలియపరుప నీకే సాధ్యమౌతుంది(16). ఓ,యోగిశ్వరా! నిన్ను నిరంతరము చితనచేయుచు ఏ విధముగా నిన్ను తెలిసికోనగలను? ఏ ఏ భావములతో నిన్ను చింతింపవలయును?(17)ఓ.జనార్దనా! నీ యోగాశక్తిని గురించి, నీ విభూతులగురించి విస్తరించి చెప్పుము. ణీ అమృత వచనములను ఎంత విన్న నుతనివితీరుటలేదు(18)."

శ్రీ భగవానుడు చెప్పుచున్నాడు:" ఓ,కురుశ్రేష్టా! నీవు లెస్సగా పలికితివి. నాదివ్య విభూతులకు అంతమే లేదు.అందు ప్రధానమైన వాటిని నీకు చెప్పెదను (19).ఓ, అర్జునా! సర్వభూతములయందుండు ఆత్మను నేనే.సకల జీవుల ఆదియు, మధ్యయు, అంతమును కూడా నేనే(20).ద్వాదశ ఆదిత్యులలో నేను విష్ణువును.జ్యోతిశులలో నేను సూర్యుడను.౪౯ మాయువులలో నేను మరీచిని.నక్షత్రములయందు నేను చంద్రుడను(21).వేదములలో నేను సామవేదమును. దేవతలలో నేను ఇంద్రుడను. ఇంద్రియములలో నేను మనస్సును. ప్రానులావు నేను చైతన్యముగానున్నాను(22).ఏకాదశ రుద్రులలో నేను శివుడను.యక్ష, రాక్షసులలో నేను కుబెరుడను. అష్ట వసువులలో నేను అగ్నిని. పర్వతములలో నేను మేరుపర్వతమును(23).పురోహితులలో నేను బృహస్పతిని. సేనానాయకులలో నేను స్కందుడను. జలసముదాయములలో నేను సముద్రుడను(24)మహర్షులలో నేను భ్రుగువును.న శబ్దములలో నేను "ఓం' కారమును.యజ్ఞములలో నేను జ్ఞానయజ్ఞమును.స్తావరములలో నేను హిమాలయమునై ఉన్నాను(25).వృక్షములలో నేను అశ్వత్థ వృక్షమును. దేవరుషులలో నేను నారదుడను.గంధర్వులలో నేను చిత్రరధుడను.సిద్ధులలో నేను కపిలుడను(26). అశ్వములలో నేను ఉచ్చైశ్రవమును , గజములలో నేను ఐరావతమును. మనుషులయందు నేను రాజును(27).ఆయుధములలో నేను వజ్రాయుధమును. దేనువులలో నేను కామదేనువును. ధర్మయుక్త సంతానోత్పతికి నేను మన్మధుడను. సర్పములలో నేను వాసుకిని (28).నాగములలో నేను శేషుడను. జలచరాధిపతియైన వరుడను నేనే. పితరులలో నేను ఆర్యముడను. సంయమనము చేయువారిలో నేను యముడను(29).దైత్యులలో నేను ప్రహ్లాదుడను. గణింపువారిలో నేను కాలమును.మృగములలో నేను సింహమును. పక్షులలో నేను గరుత్మంతుడను(౩౦).పవిత్రమొనర్చువారిలో నేను వాయువును. శస్త్రదారులలో నేను శ్రీ రాముడను. మత్స్యములలో నేను మొసలిని. నడులలో నేను గంగానదిని(31).సృ ష్టి లో నేను ఆదియును,మధ్యమము, అంతమును కూడా ఐ ఉన్నాను. నేను విద్యలలో ఆధ్యాత్మ విద్యను వాడించూ వారిలో నేను వాదనను(32). అక్షరములలో నేను ప్రధమ అక్షరమైన అ ను.సమాసములలో నేను ద్వంద సమాసనమును.నేను కాలమును నేను విశ్వతోముఖుడను (33).అన్ని ప్రాణులకు మృత్యువును (శరీర విసర్జన చేయింపు) నేనే. అట్లే సమస్త ప్రాణుల పుట్టుకకు(శరీర ధారణకు) నేనే కారణమును. స్త్రీలకు కీర్తి,భాగ్యము,ధృతి, ఓర్పు వాక్కు,మేధా, స్మ్రుతి కూడా నేనే(34) సామ ఋక్కులలో నేను బృహత్సామమును. ఛందస్సులో నేను గాయత్రీ ఛందస్సును. మాసములలో మార్గశీర్షమును ఋతువులలో వసంతమును నేనే(35).నేనే ద్యూత క్రీడను. ప్రభావశాలురలో నేను ప్రభావమును. విజేతలలో నేను విజయమును.నేను

వ్యవసాయమును (అన్ని రకముల కర్మలు).నేను సాత్వికులయొక్క సత్వమును కూడా(36). వ్రిష్టి వంశము గల యాదవులలో నేను వాసుదేవుడను. పాండవులలో నేను ధనుంజయుడను.మునులలో నేను వ్యాసుడను. బుద్ధిమంతులలో నేను శుక్రాచార్యుడను(37).దం డించువారి దండమును,జయింపువారికి నీతిని నేనే(జయించైనా తరువాత కర్తవ్యము).రహస్యవిశాయములలో నేను మౌనమును . జ్ఞానవంతులయొక్క జ్ఞానమును నేనే(38).ఓ,అర్జునా! సర్వ జీవరాసులకు బీజమునునేనే. ఈ జగత్తు లో నేను లేక ఏమియులేదు (39).ఓ,పరంతపా!నా విభూతులు అనంతము. వాటిని నీకు సంక్షిప్తక్తముగా చెప్పితిని (40). ఏ జీవియందును కన్పించు విభూతియుక్తము, కాంతియుక్తము,తెజస్యుక్తము శక్తియుక్తము లలో విభూతి, కాంతి, తేజస్సు, శక్తి నేనే యని తెలిసికో(41).ఓ, అర్జునా! దీనినిగురించి ఇంతకంటే విపులముగా నీవు తెలుసోకోననస్కరలేదు. ఏలనన నా ఒక్క అంశతో అంతటా వ్యాపించియున్నాను(42)."

11 .పదునొకండవ అధ్యాయము –విశ్వరూప దర్శన యోగము ---మొత్తము శ్లోకములు –55

నీవు చెప్పినాదంతయు శ్రద్ధగా వింటిని.ఇప్పుడు నీ ఐశ్వర్యమును చూపించు రూపమును చూడ ఇచ్ఛ చెప్పితివి. అవి వినుతచే నాకు మొహముపోయినది(1).ఓ,కమలపత్రాక్షా!నీవలన జీవుల పుట్టుక,వృద్ధి,లయము పూర్తిగా తెలిసికొంటిని.అట్లే నీ శాశ్వతమైన, నాశరహితమైన మహాత్మ్యమును కూడా బహు విస్తారముగా తెలుసుకోంటిని(2).ఓ, పరమేశ్వరా!నిన్ను గురించి ది(3) ఓ.ప్రభూ! నీదివ్య రూపమును చూడ నాకుశక్యమేని ,దయచేసి ని ఆత్మ రూపమును నాకు చూపింప వలసినది(4)"

శ్రీ భగవానుడు చెప్పుచున్నాడు:" ఓ, అర్జునా! ఇప్పుడు నా అసంఖ్యాకమైన రూపములను, అనేక వర్నములు గల, దివ్యమైనట్టి నా ఆకృతులను చూదుము(5).అర్జునా! నాయందు ద్వాదశ ఆదిత్యులను, ఏకాదశ రుద్రులను, మరుత్తు లను, అశ్వనీ దేవతలను చూడుము . అట్లే ఇంతవరకుచూదబడని ఆశ్చర్యములు కూడా చూడుము(6).గుదాకేశా! నీవు ఏవికోరుకుంటున్నావో ఆ చరాచర జగత్తును నా దేహమునందు ఒకే సమయమున చూదుము(7).నన్ను ఈ కం డ్లతో నీవు నన్ను చూదలేవు అందుకని నీకు ఈ రూపము చూదుటకు దివ్య దృష్టి ఇచ్చుచున్నాను(8)."

సంజయుడు చెప్పుచున్నాడు:" రాజా! ఈ విధముగా పలికి పరమ యోగీశ్వరుడైన హరి పరమము, ఐశ్వర్యరూపమైన తన విశ్వరూపమును పార్దునికోరకు చూపెను(9). అనేకమైన ముఖములు, కన్నులు,అనేక అద్భుత దర్శనీయమైనవి,, అనేక దివ్యాభరణములు కలిగి, అనేక ఎత్తబడిన దివ్యాయుధములు కలిగి(10).దివ్యమైన మాలలతో అంతములేని శరీరముతోను,విశ్వతోముఖముతోను, ప్రకాశామానమైనది(11).ఆకాశామునుండి అనేక సూర్యుల ప్రభలకన్న ఎక్కువ ప్రభలతో ఆ విరాట్శారీరము వెలుగొందుచున్నది(12). ఆ సమయమున అర్జునుడు ఆ దేవేదేవును విరాట్రూపమందు జగత్తు యొక్క అన్ని భాగములు ఒక్కచోట చూడగలిగెను(13)అటుతరువాత అర్జునుడు

# భగవద్గీత-పరిచయం

పరమాత్మయొక్క విశ్వరూపమును విస్మయముతోను పులకిత వాదనముతోను చూచి, శిరస్సు వంచి చేతులు జోడించి ఇట్లనెను(14)

."అర్జునుడు చెప్పుచున్నాడు:" ఓ, దేవాదిదేవా! ణీ విరాట్ శరీరామందు సర్వదేవతలను, పద్మాసనం లోనున్న శివుని, కస్తుమలాసనస్తుడైన బ్రహ్మదేవుని, జగత్తు లోని అన్ని జీవరాసులను,ఋషులందరిని దివ్య సర్పములను కాంచుచున్నాను(15).ఓ,విశ్వేశరా! ణీ విరాట్స్వరూపములో అసంఖ్యాకములైన బాహువులు, ఉదారములు, నేత్రములు,ముఖములను చూచుచున్నాను.నీ అనంతరూపము చూచుచున్నాను(16).కిరిటమును, గదను,చక్రమును ధరించిన న నీతెజోమయరూపము,చూడశక్యముగానిది,అగ్ని సూర్య ప్రభాజాలల తోను, అప్రమేయునిగాను, అంతట వ్యాపించిన నిన్ను చూచుచున్నాను(17).నీవు నాశరహితుడవు. పరమాత్వవు. తెలిసికో వలసినవాడవు. నీవే ఈ విశ్వమునకు ఆధారము. నీవు శాశ్వత ధర్మ గోప్తుడవు (ధర్మమును అవలింబింప చేయు వాడవు). నేవు నిత్యుడవు. సనాతనుడవు. ఇది నా అభిప్రాయము(18).నీవు ఆదిమధ్యాంతరహితుడవు. మహాశక్తి మంతుడవు.అనంతబాహువులు , సూర్యచంద్రులు నీ నేత్రములుగా ఉన్న ని ముఖముఅగ్నివలె ప్రజ్వలింపుచున్నది. ఈ విశ్వమును తపింపచేయుచున్న నిన్ను నేను చూచుచున్నాను(19).మహాత్మా!నీవు భూమ్యాకాశముల మధ్య అంతయు నిండి, అన్ని దిక్కులకు వ్యాపించి భయంకరమైన రూపముగల నిన్ను చూచి ముల్లోకములు భయభ్రాంతు లౌతున్నారు(20).ఈ సూరులందరూ నీలో ప్రవేశించుతున్నారు. కొందారు భయ విహ్వాలుఅలై చేతులుజోదింఛి నిన్ను ప్రార్దించుచున్నారు. మహఋషులు సిద్దులు నీకు స్వస్తి పలుకుచు వినమ్రులై ఉన్నారు(21).రుద్రులు, ఆదిత్యులు, వసువులు, సిద్ధులు, సాధ్యులు, మరుత్తులు , అశ్వని దేవతలు, పితరులు, గంధర్వులు మొదలైనవారందారును విస్మయముతో నీ విరాట్రూపమును వీక్షింపుచున్నారు(22).ఓ,మహాబాహో! అనేక ముఖములు, అనేకమైన **ఉదరములు, అనేకమైన బాహువులు, తొడలు, కాళ్ళు అనేకమైన భీకరమైన కోరలు గల నీ మహాత్రూపము చూఛినావలెనే అందరూ భయపడు చున్నారు(23).ఓ, విష్ణు!(అంతటావ్యాపించినావాడు) ఆకాశమును అంటియున్న నీ శరీరము అనేకరంగులుకలిగి, తెజో వంతమై, ప్రజ్వలింపు నేత్రములుగల నీ ఆకారమును చూచుచున్న నాకు** ధైర్యము సడలి, ఆలోచనాశక్తి కూడా తగ్గుచున్నాది(24).ఓ,జగన్నివాసా! భయంకరమైన ని కోరలు,ప్రళయాగ్నిపోలిన ణీ ముఖములుచూచుచు నాకు దిక్కు తోచక సుఖమును పొందజాలక ఉన్నాను. నీవు నా యందు అనుగ్రహము వ్హుపుము(25). ఇక్కడాక్ చేరిన ధృతరాష్ట్ర పుత్రులందరును, భీష్మ, ద్రోణ,సూతసుత సమేతముగా అందరు వీరులును, మనపక్షములోనున్న అందరు యోధులును(26 ).భయంకరమైన కోరలుగల ణీ ముఖములలోనికి పరువిడుచున్నారు.కొందరి తలలు నీకోరలమధ్య చూర్ణము కాగా మర్కొందరు నీ కోరలలో చిక్కుకొని యున్నారు(27). అన్ని నదులు వేగముగా సముద్రమునందు ప్రవేశించు చున్నట్లే, ఇక్కడ ఉన్న యోధులు,రాజవరేన్యులు నీ నోటిలోనికి బహు వేగముగా జారుచున్నారు(28). దీపమునందు భస్మమగుటకు పరుగిడు మిదతలసముహామువలె, వీరందరూ నాశనమగుటకు నీ భయంకరమైన కోరలుగల నీ నోటిలో ప్రవేశింపుచున్నారు(29).హే!విష్ణో! అన్ని దిక్కులనుండి వచుచున్న వన్నియును, అన్నిలోకములని నీవు మ్రింగుచు, మధ్య మధ్య చప్పరింపుచు

అస్వాదించున్నావు.సమగ్రమైన ప్రచండ కాంతులు జగత్తుని తపింపచేయుచున్నది(30).ఓ,పరమాత్మా! ఉగ్రరూపమున ఉన్న నీవెవరో నాకు తెలిజేయుము.నీకు వందనము చేయుచున్నాను, నాకు ప్రసన్నడవు గమ్ము. ఆది పురుషుడవైన,నీ జ్ఞానము తెలియుటలేదు. నాకు ఆ జ్ఞానమును ప్రసాదింపుము(31)."

శ్రీ భగవానుడు చెప్పుచున్నాడు:" లోకసంహారకుడనై కాలుని రూపమున (యముడు లేక కాలము) నేను వారిని సంహరించుటకై ప్రవర్తింపుచున్నాను. ఏ యోధులు ప్రతిపక్షములో ఉండిరో వారందరు నీ ప్రమేయములేకయే ఉండరు(32). **అర్జునుడు లేకున్ననూ కాలమనే యముడు వారందరిని నాశనము చేయును.మానవులందరు కాల మునకు బద్ధులై, శరీరము తప్పక విడువవలెను.** అందువలన, అర్జునా, నీవు లేచి యుద్దము చేయుము.శత్రువులను జయించి, కీర్తిని రాజ్యమును పొందుము.నీవు నిమిత్తమాత్రుడవు.వారందారు ఇదివరకే నాచే (కాలముచే) చంపబదిరి(33).ఇదివరకే నాచే చంపబడ్డ భీష్మ, ద్రోణ,కర్ణ మొదలగువారందరిని నీవు చంపుము. నీకు ఈ యుద్దములో అవశ్యము గెలుపు కలుగుతుంది(34)."

సంజయుడు చెప్పుచున్నాడు:"ఓ,రాజా! పరమాత్మ (కేశవ)మాటలువిని అర్జునుడు వణకుచు చేతులు జోడించి నమస్కరించేను. తిరిగి గద్గదస్వరముతో, భయపడుతూ , ప్రణమిల్లి ఇట్లు పలుకుచున్నాడు(35)."

అర్జునుడు చెప్పుచున్నాడు:"ఓ,హృషికేశా! నీ మహాత్మ్యముచేత జగత్తంతయు ప్రమోదముతో ఉన్నది. అనురాగముతో పొంగిపోతున్నది.భయ విహ్వాలులైన రాక్షసులు పారిపోతున్నారు. సిద్దగణములు నీకు నమస్కరింపు చున్నారు (36).ఓ, మహాత్మా! నీవు అనంతుడవు,సర్వశ్రేష్టుడవు. జగన్నివాసుడవు,సత్, అసత్ ల స్వరూపివి. అక్షర పరబ్రహ్మవు. బ్రహ్మదేవునికి కూడా మూలమైనవాడవు. చాల గోప్పవాడవు.అట్టి నీకు నమస్కరింపక వారే ట్లుండేదరు?(37).ఓ,అనంతరూపా! నీవు ఆదిదేవుడవు, సనాతనుడవు, పురానపురుషుడవు. నీవు ఈ విశ్వమునకు ఆధారమువు.సర్వజ్ఞడవు. తెలియదగిన,పొందతగిన వాడవు. నీవు విశ్వమంతయు వ్యాపించియున్నావు(38).నివి వాయువువు.నీవు అగ్నివి. నీవు వరుణుడవు.యముడవు, ప్రజాపతియైన బ్రహ్మదేవుడవు. నీవు ప్రపితామహుడవు. నీకు నమస్కారములు. అనేకవేల నమస్కారములు(39).ఓ, సర్వస్వరూపా! నీకు ముందునుండి, వెనుకనుండి, అన్నిదిక్కులనుండి నమస్కరించుచున్నాను.ఏలనన నీవు అంతటా వ్యాపించి ఉన్నావుగదా!(40).నీ మహిమ తెలియక నిన్ను ప్రేమచేత, ఓ,కృష్ణా!, ఓ, యాదవా!. ఓ, సఖా అని మర్యాదలేక సంబోధించి(41). విహారములయం దును, ఏకాంతమందును, పదుగురు మధ్యను నిన్ను సంబోధించి అవజ్ఞ చేసితిని.నన్ను మనసారా క్షమింపుము (42).అతిప్రభావముగల ఓ,పరమాత్మ స్వరూపా! కృష్ణా!ఈ సమస్త చరాచర జగత్తుకు నివే తండ్రివి, గురువువి,సర్వ శ్రేష్టుడవు, పూజ్యుడవు.ఈ ముల్లోకములలోను నీకంటే గొప్పవాడు లేదు(43).కాబట్టి, ఓ, ప్రభూ!నీ పాదములచెంత ప్రణమిల్లి నిన్ను నాపై దయయుంచకోరుతున్నాను.తండ్రి తనయుని, మిత్రుడు మిత్రునిభార్యను, భర్త క్షమించునట్లు నన్ను క్షమింపుము(44).అపూర్వమై, ఎన్నడు దర్శింపని నీ రూపము చూసి మిక్కిలి సంతసము చెందితిని. ఈ

రూపముచుచుతచేత నాకు భయము కలిగి మనస్సు చెదరినవాడనైనాను.నా పై కరుణించి నాకు నీ దివ్యరూపముతో దర్శనము చేయుము(45).కిరీటము, శంఖము, చక్రము, గడ ధరించిన నీ రూపమును నాకు చూపింపవలసినది. ఓ.మహాబాహో,నీ చతుర్భుజ రూపమును చూపింపుము(46). “

శ్రీ భగవానుడు చెప్పుచున్నాడు:”ఓ,అర్జునా! నీ పై అనుగ్రహముతో నేను నా విరాట్ స్వరూపమును చూపితిని. ఇది తేజోమయమై, ఆద్యమై అనంతమైనది.దీనిని ఇంతకూ పూర్వమేవ్వరును దర్శింపలేదు(47).**కౌరవసభలో విశ్వరూప ప్రదర్శన జరిగింది. కాని అందు పరమాత్మ యొక్క కాలపురుష స్వభావము లేదు. అందువలన ఈ రూపమేవ్వరును చూడలేదు.**ఓ, అర్జునా! ఈ లోకములో తీవ్ర తపస్సుతో గానీ, వేదాధ్యనముచేగాని ,యజ్ఞ యగాదుల చేకాని, దానము చేకాని,పుణ్యకర్మలచెకానీ, ఈ రూపము నీకు తక్క ఇతరులకేవ్వరికి చుదశక్యముగాదు(48). నా ఈ భయంకర రూపము చూసి నీవు వ్యధచెందినావు.నీవు ఇప్పుడు నా సౌమ్య రూపమైన చతుర్భుజ రూపమును చూడుము(49).”

సంజయుడు చెప్పుచున్నాడు :” వాసుదేవుడు ఈ విధముగా పలికి తన భయంకర రూపమును ఉపసంహరించి,సౌమ్య రూపము ధరించి భయగ్రస్తుడైన అర్జునుని ఓదార్చెను(50).”

అర్జునుడుచెప్పుచున్నాడు:’ఓ.జనార్దనా!ఇప్పుడు నీ మానుషరూపము చూసి నేను ప్రసన్నచిత్తుడనగు చున్నాను. నేను ప్రకృతి స్థితి చేరుకున్నాను(51).”

శ్రీ భగవానుడు చెప్పుచున్నాడు:”నీవు చూచుచున్న ఈ చతుర్భుజములతో నున్న మానుషరూపం ఇతరులకు దుర్లభము.దేవతలు సహితం ఈ రూపమును చూడ ఇచ్చగించెదరు(52 ). నీవు చూచుచున్న నా రూపము, తపస్సుచేకాని, దానముచేకాని,వేదాధ్యనముచేకాని,యజ్ఞయాగాదులచేకాని సాధ్యము కాదు(53).ఓ,పరంతపా! నా ఈ రూపము చూచుటకు,నా జ్ఞానమును(బ్రహ్మ)పొందుటకు,నన్ను చేరుటకు జ్ఞానముచేతనే సాధ్యము(54). ఓ,అర్జునా! నాకోసారమే కర్మలుచేయువాడును,నాయందుఆసక్తిగలవాడును, సర్వభూతములయందు వైరము లేని వాడును, అన్ని బంధములు విదిచినవాడును నా వద్దకు రాగాలుగుచున్నాడు(55).

12 . పన్నెండవ అధ్యాయము –భక్తి యోగము ----మొత్తము శ్లోకములు –20

అర్జునుడు చెప్పుచున్నాడు:’ నిరంతరము నీ యందే చిత్తముంచి, నిన్నే ధ్యానించుచున్నారో(సగుణోపాసన) వారిలో, వ్యక్తముగాని నాశనములేని పరబ్రహ్మగా ఉపాసిమ్చుతున్నారో వారిలో(నిర్గుణోపాసన) ఎవరు ఉత్తము మార్గమన నుండిరో ఎట్లు నిర్ణయింతుము? (1).”

శ్రీ భగవానుడు చెప్పుచున్నాడు:”

**”మయ్యావేశ్య మనో యే మాం నిత్యయుక్తా ఉపాసతే;శ్రద్దయా పరమోపేతాః తే మె యుక్తతమా మతాః–(2)**

నాయందు మనస్సు నిలిపి నిత్యయుక్తులై, ఉత్త శ్రద్ధతో నన్ను ఉపాసించుచున్నారో(సగుణ)వారు ఉత్తమ యోగులుగా తెలిసికో(2).

**యే త్యక్షరమనిర్దేశ్యం అవ్యక్తం పర్యుపాసతే;సర్వత్రగమచింత్యం చ కూటస్టమచలం ధృవం –(3)**

ఎవరైతే నిర్వచింపలేనిది, అవ్యక్తమైనది, సర్వవ్యాపి, స్థిరమైనది, ధ్రువమైనది కూటస్థమైనది ,మనస్సుకు, బుద్ధికి అందనిది ఐన పరబ్రహ్మను (3)ఉపాసింతురో వారందరూ అన్ని జీవులకూ హితముచేయుచూ నన్నే చేరెదరు(4).కాని అవ్యక్త పరబ్రహ్మను చిత్తము నిలిపి ఉపాసనచేయుట బహుకష్టము.ఏలనన దేహాభిమానులకు దేహభ్రాంతి వదలుట కష్టము(5).ఓ,పార్థా! ఎవ్వరైతే నేనేపరమగతియని,సర్వకర్మలను నాకు అర్పించి.ఏకాంతముగా యోగాముతో నన్నే ధ్యానించెదరో, **నా యందు మనస్సు స్థిరముగా నుంచెదరో అట్టివారిని సంసార సాగారమునుండి ముక్తి త్వరలోనే ప్రసాదించుచున్నాను(నిర్గుణ ఉపాసన)(6). అట్లే నాయందు మనస్సు లగ్నము చేసి అనవరతము నన్ను ధ్యానించెడి నాభక్తులను కూడా సంసారబంధనలుండి ముక్తికలిగించుతాను(సగుణోపాసన))(7). నా యందే మనస్సుని నిలుపుము. నాయందే బుద్దిని ప్రవేశపెట్టుము. ఆ తరువాత నీవు నాయందే ఉండెదవు (8).ఓ,అర్జునా! నీవు** మనస్సును నాయందు నిశ్చలముగానుంచలేకున్న అభ్యాసయోగాముచే దానిని సాధింపుము (9).అభ్యాసము కూడా చేయలేని పరిస్థితిలో కర్మలన్నియును నాకొరకే చేయుము. దానివలన నీకుసిద్ధి పొందగలవు(10).**ఫలాశ వదలి చేయుకర్మలన్నియును పరమాత్మార్పణము చేయమని అర్థము**. ఈ అభ్యాసయోగాముగూడ చేయలేకపోయిన, నిగ్రహవంతుడవై, కర్మఫలాపేక్ష లేక కర్మలు చేయుము(11).అభ్యాసముకంటేను జ్ఞానము శ్రేష్టము. జ్ఞానముకంటేను ధ్యానము ఉత్తమము. ధ్యానము కంటేను కర్మఫల త్యాగము మిక్కిలి గొప్పది. ఎందువలన అనగా కర్మఫల త్యాగమువలన శాంతి లబించును (12).**కర్మఫల త్యాగము వలన కర్మచేయుచున్నను కర్మ అంటక, మానవుడు కర్మఫల ముక్తుడగుతచే పరమాత్మ ను చేర గలుగును**. సర్వ భూతములయందు ద్వేషము లేక మైత్రి, కరుణగలవాడు.మమత అహంకారములేనివాడు ద్వందములైన సుఖ దుఃఖ ములపై సమదృష్టి కలవాడు,క్షమాగుణముగాలవాడు(13) సదా సంతుష్టిగాలవాడు, యోగి,ఆత్మనిగ్రహముకలవాడు, దృఢసంకల్పముగాలవాడు,నాయందు స్థిరముగా మనస్సు,బుద్ధి నిలుపు వాడు ,ఈ గుణములుగల నా భక్తుడు నాకు అత్యంత ప్రియతముడు(14 ఎవనివలన లోకము భయపడనవసరము లేదో, లోకమువల్ల ఎవరు భయపడనవసరములేదో,సంతోషము, భయము, క్రోధమునుండి ఎవరు ముక్తుడో,అట్టి వాడు నాకు ప్రియమైనవాడు(15). కోరికలులేనివాడును,శుచి,సమర్ధుడు,విచారములేనివాడును,సంతోష దుఃఖ ములవంటి వాని యందు ఉదాసీనుడు,సర్వ కర్మల కర్తృత్వం విడిచినవాడును ఐన నా భక్తుడు నాకు ప్రియతముడు(16),ఎవడు శోకం పొందడో,దేనియందు ద్వేషభావములేకుండునో,ఏమియూ ఆసించడో,శుభాశుభ కర్మలు త్యాగము చేసెనో, అట్టివాడు నాకు ఇష్టుడు(17).శత్రువులయండు,మిత్రులయందు సమభావముకలిగి,మానావమానములు వంటి ద్వందముల యందు సమదృష్టిగలవాడు(18)నిందా స్తుతి లయందు తుల్య భావముగాలిగినవాడు,సంతుష్టుడు,మౌని ,భౌతిక

విషయములయందు ఆసక్తిలేనివాడు స్థిరమైనబుద్ధిగాలవాడు, భక్తుడు నాకు ఇష్టుడు(19).శ్రద్ధావంతులై,నాయందు ఆసక్తిగాలిగి పైనచెప్పిన ధర్మామ్రుతము ఎవరు సేవింతురో అట్టి నా భక్తుడు నాకు ఇష్టుడు(20).

13. పదమూడవ అధ్యాయము –క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగ యోగము –మొత్తము శ్లోకములు --34

శ్రీ భగవానుడు చెప్పుచున్నాడు:

**ఇదం శరీరం కౌంతేయ క్షేత్రమిత్యభిదీయతే; ఏతద్యోవేత్తి తం ప్రాహుఃక్షేత్రజ్ఞ ఇతి తద్విదః (1)**

( ఈ శ్లోకానికి శంకరభాగావత్పాదులు విశ్లేషణ చేయలేదు. ఈశ్లోకముతో భగవద్గీతలో 701 శ్లోకములున్నవి.కాని భగవద్గీత లో 700 శ్లోకములున్నట్లు ప్రాచుర్యముంది.ఈ శ్లోకము వదలిననూ బోధనకేట్టి అంతరాయము లేదు.) ఓ,కౌన్తేయా! ఈశరీరము క్షేత్రమని తెలుసుకో. ఈక్షేత్రమును తెలుసుకొన్నవాడు క్షేత్రజ్ఞుడు అగును(1).ఓ, అర్జునా! అన్ని క్షేత్రములయందు ఉన్నవాడను నేనే. క్షత్రము, క్షేత్రజ్ఞ ల జ్ఞానమే జ్ఞానమని నా మతము(2). ఆ క్షేత్రము ఎదో,ఎటువంటి వికారముగలదియో ఎచ్చతనుండి ఎక్కడికో, ఆ క్షేత్రగ్నుదేవరో, వాని ప్రభావమేట్టిదో నీకు సంక్షిప్తముగా వివరించేదను(3)ఋషులు క్షేత్ర-క్షేత్రజ్ఞుల గురించి సహేతుకముగా భిన్న భిన్న వివరణలు ఇచ్చియుండిరి.వేదములు సహితము నిశ్చయముగా, సహేతువుగా దానినిగురించి వివరించినవి. బ్రహ్మసూత్రములు కూడా నిశ్చయించి చెప్పినవి(4).పంచభూతములు,బుద్ధి అహంకారము అనునవి అవ్యక్తములు.(వీనినే సప్త ఋషులుగా భావించెదరు) పడి ఇంద్రియములు, మనస్సు అనునవి ఇంద్రియగోచరములు.(5).ఇచ్చా, ద్వేష,సుఖ, దుఃఖ సంఘాత,చేతనా,ధృతి, అను వికారములతో కూడినదియే క్షేత్రము(6).అభిమానములేకుండుట, దంభములేకుండుట,అహింస,సహనము, ఋజువర్తనము,ఆచార్యోపాసన,శౌచము,స్థైర్యము.ఆత్మనిగ్రహము(7),ఇంద్రియవిషయములోవైరాగ్యము, అహంకారము లేకుండుట, జనన, మరణ,జరా,రోగాదులయందు దుఃఖదోషములు తెలిసికొనుట(8).భార్యా, పుత్రా,గృహము మొదలగువానియందుమోహములేకుండుట, ఇష్టా, అయిష్టా విషయములలో సమభావన (9).నాయందు (పరమాత్మ యందు)అనన్య యోగముచే స్థిరమైన భక్తీ, ఏకాంట ప్రదేశములలో ఉండ కోరిక, విషయాసక్తులైన జనులయందు ఇష్టములేకుండుట(10).**ఆధ్యాత్మ జ్ఞానమునందు నిత్య స్థిరుడై ఉండుట, పరమాత్మజ్ఞాన స్వరూపానుభవము జ్ఞానమం దురు. మిగిలినవన్నియును అజ్ఞానమని తెలిసికొనుము(11).**తెలియదగినదేదయో,దేనివలనపరమాత్మ సాయుజ్యము దొరకునో (మోక్షము)అట్టిదానిని నీకు చెప్పుచున్నాన. ఆదిలేని ఆ పరబ్రహ్మ, సత్యము, అసత్యమునకందనిది ఐన పరబ్రహ్మ తత్వమును చెప్పుతున్నాను(12). అది సర్వత్రా కాళ్ళు,చేతులు చాచుకున్నదై,అంతటా నోరులు, చెవులు, ముఖములుగాలిగి సర్వ వ్యాప్తియై ఉన్నది(13).ఆ పరమాత్మ సర్వేంద్రియ గుణములను తెలిసికోనగాలిగి వాటికి అతీతుడై, ఆసక్తి రహితుడై జగత్తుకు ఆధారమౌతున్నది. ఆ పరబ్రహ్మ గుణాతీతమైనను, ప్రకృతివలన గుణములను అనుభవించును(14). **పరబ్రహ్మ గుణాతతీతమైనప్పటికి, ప్రకృతి ఇచ్చిన (జీవిశరీరములో ఉండే ) కాలు, చేతులు, ముఖములు అంతటా ఉండుటవల్ల గుణములను అనుభావించున్నాదని తెలిసికొనవలయును.**చరాచర భూతముల న్నిటి

యందును బాహ్యామునన్నూ,అంతరమునను ఉండునది పరమాత్మయే.చరాచరములు కలిగించునదికూడా పరమాత్మయే.అతిసూక్ష్మమైనదిగానుండి కనుపింప శక్యము గాకయుండునది పరామాత్మయే.ఆపరమాత్మ, అతి దగ్గరగాను, అతి దూరముగాను కూడా నుండును(15).పరమాత్మ భూతములయందు విభజింపబనట్లున్ననూ, ఆ పరమాత్మయే భూతములన్నిటికి పుట్టుక,భరించుట, హరించుట చేయుచున్నది(16).ఆ పరమాత్మ, తెలిసికోబడవలసినది, జ్యోతులన్నింటికీ జ్యోతినిచ్చునటువంటిది, ఆ పరమాత్మయే జ్ఞానము, జ్ఞేయము (తెలుసు కోనబడునది),జ్ఞానమునకు గమ్యస్థానము,సర్వభూతముఅలయందున్నదని చెప్పబడుచున్నది(17).ఇది జ్ఞానము, జ్ఞేయములగురించి సంగ్రహముగా చెప్పితిని. ఈ విషయములు తెలిసికొన్న నా భక్తుడు నా(పరమాత్మ) భావమును తెలిసికొనుటకు అర్హుడు(18).ప్రకృతిని, పురుషుని ఆదిలేనివారుగా గ్రహింపుము. వికారక్కులును, గుణములును ప్రక్రుతివలన కలుగుచున్నవని తెలిసికొనుము(19).**పరమాత్మయే ప్రక్రుతి గా ఉన్న విషయము ముందే చెప్పిన పరమాత్మ స్వరూపము వల్లతెలియనగును.అంతయు పరమాత్మ అని చెప్పటవల్ల, ప్రక్రుతి కూడఅ పరమాత్మ రూపమే.** ప్రక్రుతి కార్య, కారణములకు హేత్వని తెలిసికో.పురుషుడు ఆ కార్యముల వాళ్ళ సంభవించు సుఖ దుఃఖ ములకే భోక్త (అనుభావింపువాడు)గా గుర్తింపుము(20).పురుషుడు ప్రక్రుతియందే ఉండి ప్రకృతి చే పుట్టిన గుణములను అనుభ వించుచున్నాడు. అతని సుకృత దుష్కృత యోనులయందు పుట్టుక ఈ గుణ సాంగత్యమువలన కలుగుచున్నది(21) ఈ దేహమునందు పురుషుడే సాక్షియు, అనుమతింపువాడును,అనుభావింపువాడును,మహేశ్వరుడును పరమాత్మ అనియును తెలిసికొనుము(22).ఎవరు ఇటుల పురుషును అతని గుణసహితముగా ప్రక్రుతి తత్త్వమును తెలిసి కొనునో, అట్టివాడు వర్తమానములో జీవించుచున్నను (అనగా ధర్మయుక్తమైన కర్మలు చేయుచుండినను) పునర్జన్మ ఉండదు(23).కొందరు ధ్యానమునందు ఆత్మయందు ఆత్మచేత పరమాత్మనుచూచుచున్నారు.కొందరు సాంఖ్యము తో ((అనగా పురుషుడు, ప్రక్రుతి,వారి అనుభవ విశేషముచే) పరమాత్మను సేవించుచున్నారు.మరికొందరు భక్తియోగముచే ఆ పరమాత్మను దర్శింపగలరు(24) అన్యులు ఇది గ్రహింపలేక ఇతరులవలన విని ఉపాసించు తున్నారు. ఇట్లు శృతి చేత తెలుసుకున్నవారు కూడా మృత్యువును దాటుచున్నారు(పరమాత్మను చేరు చున్నారు)(25).ఓ,భారతవీరా! స్థావరజంగమం రూపమైనవన్ని పుట్టుచున్నది క్షేత్ర, క్షేత్రజ్ఞ సంయోగామునుండి అని తెలిసికొమ్ము(26).సర్వభూతములయందు ఒకేవిధముగా నుండు పరమేశ్వరుడు భూతములు నాశానమౌతున్నను దు తానూ నాశనము కాడనిచూచువాడే నిజముగా చుచుచున్నాడు(నిజాము తెలిసికొంతున్నాడు(27). అన్ని జీవు లందు సమముగా స్థితి యైన పరమేశ్వరుడు సమత్మభావముతో చూడగాగలడో,అట్టివాడు తన ఆత్మనాశనము చేయడు ( అనగా తన ఆత్మ నాశనము కాదనియు, అది పరమాత్మకన్న భిన్నము కాదనియు తెలిసికోనును)(28). అన్ని కర్మలు,అన్నివిధముల ప్రక్రుతిచేతనే చేయబడుచున్నవని తనఆత్మ కర్తగాలేదని ఎవరుతెలిసికొందురో చూడ గలిగిన వాడు చూచుచున్నాడు(29).ఎప్పుడు జీవులన్నియును వేరు వేరు గా ఉన్నను అవిఅన్నియు పరమాత్మ నుండి యే వచ్చినవని ఆపరమాత్మవల్లనే విస్తరించుచున్నవని తెలిసికోన్నప్పుడే పరమాత్మను చేరుకుంటాడు(30) నాశరహితుడైన పరమాత్ముడు జీవులయందున్నప్పుడు, నిర్గుణుడగుటవల్లను,అనాది యగుటవల్లను కర్మలుచేయక

వాటితో ఎట్టిసంబంధములేక ఉండును(31).**కర్మలు గుణములు కారణముగా జరుగును**.సర్వత్ర ఉన్న ఆకాశమునకు సూక్షమైనవి ఎట్లు అంటుకోవో, అట్లే దేహమందున్న ఆత్మ బహు సూక్ష్మమైనందువల్ల,దేహము చే చేయబడు కర్మలకు అంటుకోదు(32).**ఇక్కడ ఆకాశము కర్మలతోనూ, ఆత్మ సూక్ష్మ మైనది గాను చూపబడుచున్నది.**ఓ, అర్జునా! ఎట్లు ఒక్క సూర్యుడు అంతటా ప్రకాశము వెదజల్లుతున్నాడో, అట్లే ఆత్మ దేహమంతా ప్రకాశావంతముచేయుచున్నది(33).జ్ఞాన చక్షువులచే ఎవరు క్షేత్ర, క్షేత్రజ్ఞ ములయందు ఈ రీతిగా ఉన్న అంతరమును తెలిసికోనేదరో, భూతప్రక్రుతి తెలిసికొని మోక్షము పొందుతారు(32)."

14.పదునాల్గవ అధ్యాయము –గుణత్రయ విభాగ యోగము ---మొత్తము శ్లోకములు --27

శ్రీ భగవానుడు చెప్పుచున్నాడు:" దేనిని తెలిసికొని సర్వ మునులు ఈ సంసారమున ఉత్తమైన సిద్ధిని పొందిరో,ఉత్తమమైన జ్ఞానములలోకేల్ల ఉత్తమమైన జ్ఞానమును నీకు మరల చెప్పుచున్నాను(1).ఈ జ్ఞానమును ఆశ్రయించి నా(పరమాత్మ) సాయుజ్యము పొందిన సృష్టియందు పుట్టారు.ప్రలయమందు గిట్టరు(2)**పుట్టుట అనగా శరీరము ధరించుట,గిట్టుతయనగా శరీరమును విసర్జింపుట గా తెలియవలెను.**ఓ,అర్జునా!నామాయ(పరబ్రహ్మ యొక్క మహత్)వలన సృష్టి జరుగును;అన్ని జీవులూ ఈ మూలప్రకృతి యైన మాయ యందే ఉండును.అక్కడ చేతనకలిగిన బీజముంచెదను.అప్పుడు సర్వ జీవులూ ఉత్పత్తి అవుతున్నవి(3).ఓ,అర్జునా! సర్వ యోనులందు మూర్తులు పుట్టుచున్నవో,వాటికి మాయ యే కారణము.నేను(పరమాత్మ)బీజప్రదానముచేయుటచే తండ్రి గా భావిమ్పవలెను.ఆ మాయ తల్లిగా భావింపబడును(4)ఓ,మహాబాహో!సత్వ, రజస్, తమో గుణములు ప్రక్కృతి(మాయ)నుండి ఉత్పన్న మగును. అవి నాశరహిత జీవాత్మను దేహమునకు బంధింపుచున్నవి(5).ఓ,అర్జునా! ఆ సత్వగుణము నిర్మలమై, గునములయందు ప్రకాశమును గలిగించునదియు,నిర్వికారమై సుఖాభిలాషచేతను,జ్ఞానాభిలాషచేతను బంధింపు చున్నది(6).ఓ, అర్జునా! రజోగుణము రాగాత్మకమైనది.విషయాసక్తి వలన పుట్టుచున్నది.అది ఆత్మను కర్మల పై ఆసక్తి తో బంధింపుచున్నది(7).ఓ,అర్జునా! తమోగుణము అజ్ఞానము వలన జనించును. అది ఆత్మను దేహభ్రాంతి కలుగజేసి మరపుచేతను,నిద్రచేతను, అలసత్వముచేతను బంధించును(8).ఓ,భారతా! సత్వగుణము సుఖమునందు, రజోగుణము కర్మలయందు చేర్చుచున్నవి తమోగుణము జ్ఞానమును పూర్తిగా కప్పివేసి ప్రమాదములోనికి తీసికొని పోతుంది(9). ఓ,అర్జునా! సత్వగుణము, రజో, తమోగుణములను తిరస్కరించివృద్ధిచెందుతుంది.రజోగుణము సత్వ, తమోగుణములను తిరస్కతించివృద్ధి చెందును. అట్లే తమోగుణము సత్వ, రజోగుణములని తిరస్కరించి వృద్ధి పొందు ను(10).ఈ దేహమునందు సర్వద్వారములయమలందు ఎప్పుడు జ్ఞానము ప్రకాశామానమగునో,అప్పుడు సత్వ గుణము వృద్ధిచెందినది యని తెలిసికో(11).రజోగుణము వ్రుద్దినోందిన లోభము,ప్రవ్వృత్తి (స్వార్ధ చింతన)ఫలాపెక్షతో కార్యనిర్వాహణ, అశాంతి, విషయభోగాములందు అభిలాష కాలుగుతవి(12).తమోగుణము వృద్ధినొందినప్పుడు అంతఃకరణ,ఇంద్రయ ములయందు వివేచనాశక్తి నశింధి కర్తవ్యకర్మాలయందు విముఖత ఏర్పడును(13).సత్వగుణ సంపన్నుడు మరణించిన తరువాత (శరీర విసర్జన తరువాత),లేక ప్రళయముతరువాత అతడు ఉత్తమకర్మలు చేసిన

పుణ్యవంతులు వెళ్ళు లోకములకు వెళ్ళెదరు(14).రజోగుణము వృద్ధి చెందిన మానవుడు మరణించినచో(శరీర విసర్జన చేసినచో),లేక ప్రళయముతరువాత అతడు కర్మాసక్తులైన మానవలోకములో జన్మించును. తమోగుణము వృద్దినోం దిన మానవుడు మరణము తరువాత (శరీర విసర్జన తరువాత),లేక ప్రళయముతరువాత పశు, పక్ష్యాడి నీచయోని యందు జన్మించును (15).సుక్రుతమైన కర్మల వలన సాత్విక ఫలములు(సుఖము, జ్ఞానము,వైరాగ్యము ), రాజసకర్మలవల్ల దుఃఖము,తామసకర్మవల్ల అజ్ఞానము లభ్యము(16).సత్వగుణమువల్ల జ్ఞానము,రజోగుణమువల్ల లోభము, తామసగుణమువల్ల అజ్ఞానము,మోహము, ప్రమాదము కలుగుతవి(17).సత్వగుణములవారు ఊ ర్ధ్వ లోకములకు వెళ్ళెదరు. రాజోగునమువారు మర్త్యలోకమందే ఉండెదరు.ప్రమాద , నిద్రాసక్తులని తమోగునమువారు అధోగతి పాలౌతున్నారు(18).గుణములే గుణములందు వర్తించుచున్నవని,త్రిగునములే కర్మ కు కారణమని తెలిసి కొని, ద్రష్ట యైనవాడు గుణాతీతమైన నా (పరమాత్మ) తత్వమును తెలిసికోనును.అప్పుడతడు నా భావమునే పొందు చున్నాడు(19). శరీరమ త్రిగునములవల్లనే వచుచున్నదని తెలిసికొని ,ఈ త్రిగునములను అధిగామించిన వాడు, జన్మ,మృత్యు, జర దుఃఖముల బారినుండి తప్పించుకొని అమృతత్వము పొందును(20)."

అర్జునుడు చెప్పుచున్నాడు:"ఆ త్రిగుణములకు అతీతుడేట్లుండును?ఏ ఆచారములు పాటించును?ఎట్లు వ్యవహరించును?మానవుడు ఆ త్రిగునములను ఎట్లు అధిగమించును?(21)."

శ్రీ భగవానుడు చెప్పుచున్నాడు:"ఓ,అర్జునా! అతివాదు,సంప్రాప్తమైన ప్రకాశమును(జ్ఞానమును), మోహమును తమంతతాముఏర్పడినప్పుడు వాటినిద్వేషింపడు. అవి ప్రాప్తింపనప్పుడు కాంక్షిపడు(22).గుణములకు, వాటివల్ పనిచేయు ఇంద్రియముల వ్యాపారంలకు తటస్తుడై సాక్షి గా ఉండును.గుణములే గుణములయందు చరిం పుచున్నవని తెలిసికోనును,(23).అందువలన తాను స్థిరముగా ఉండి, మట్టి రాయి,బంగారములను ఒకే దృష్టి తో చూడగలిగి యుండును.అట్టివాడు ధీరుడైన జ్ఞాని.నిందా స్తుతులకు అతీతుడు(24). **మనావమానము లయం దును,మిత్రులు, శత్రులందును సమభావముగాలిగి నియమిత కర్మలు ఆచరింపుచు ,వాటి కర్తుత్వమందు నిరాపేక్ష గలిగినవాడును ఐన వాడు త్రిగుణాతీతుడని తెలియవలెను(25).**ఏకాంతమున,భక్తియోగమున నన్నే(పరమాత్మనే) ఎవ్వరు సేవించుతున్నారో అట్టివాడు, ఈ త్రిగుణములకు అతీతుడై బ్రహ్మత్వమునకు (పరబ్రహ్మ సాయుజ్యము నకు, మోక్షమునకు) అర్హుడగుచున్నాడు(26).**నేను,అమృతత్వమునకు,అవ్యయమైన పరబ్రహ్మపదమునకు శాశ్వతమైన ధర్మము నకు, అచంచలమైన సుఖము(ఆనందము)నకు ఆశ్రయుడను . "**

15 .పదునైదవ అధ్యాయము –పురుషోత్తమ యోగము—మొత్తము శ్లోకములు—20.**

**ఊర్ధ్వమూలమధశ్శకామ్ అశ్వత్తం ప్రహురవ్యమ్;ఛందాంసి యశ్య పర్ణాని యస్తం వేద స వేదవిత్ (1)**

శ్రీ భగవానుడు చెప్పుచున్నాడు:" ఊర్ధ్వ మూలము, అతః శాఖలు గల అశ్వద్ధ వృక్షము, ఆకులు వేదములు గా గలది నాశరహితమని చెప్పుతారు,దీనిని పరిపూర్ణముగా తెలిసికొన్న మానవుడు,వేదమును పూర్తిగా తెలిసినవాడు

# భగవద్గీత-పరిచయం

(1).అశ్వత్థ వృక్షము ను గురించి కఠోపనిషద్ ప్రస్తావించినది, ఈ ఉపమానము సంసారము, పరమాత్మను విశదపరచటానికి ఉపయోగించుచున్నారు.అశ్వత్థ (తెలుగులో రావి) చెట్టు భగవద్స్వరూపమని పరమాత్మ చెప్పియున్నాడు. దాని శాఖలు(కొమ్మలు) గుణములచే వృద్ధిపొందుచున్నవి. విషయములనే చివుళ్ళు కలిగినది అది క్రిందికి పైకి కూడ వ్యాపించి ఉంటుంది. దాని మూలములు (వ్రేళ్ళు) కర్మానుబంధనమై మనుష్య లోకమునందు భూమీ పై విస్తరించి యుండును(2). ఈలోకములో అశ్వత్థవృక్షముయొక్క రూపము తెలిసికోనలేవు. అదేవిధముగా ఆదియు, మధ్యయు, అంతమును తెలియకున్నవి.దృఢమైన వేళ్ళతో స్థిరముగానున్న ఈ వక్షమును అసంగ శాస్త్రముచే చేదించి (3) ఆ తరువాత ఎక్కడకువెళ్ళిన తిరిగిరారో, అట్టి ప్రదేశ ప్రాప్తికోసరము ఆద్యుడైన ఆ పురుషుని శరణు పొందు తున్నారు. ఆ పరమపపద మార్గమును అన్వేషణ చేయవలెను(4). అభిమానమునులెనివారునూ,, మొహము లెనివారునూ,సంగత్వదోషమును జయించినవారునూ, ఆధ్యాత్మ జ్ఞానము కలిగినవారునూ,కామములను త్యజించిన వారునూ,సుఖ దుఃఖ రూపములైన ద్వందములనుండి విముక్తిపపొందినవారునూ,జ్ఞానులు నశింపని ఆ పరమపదము పొందుచున్నారు(5).మానవుడు దేనినిపొంది తిరిగి రాడో ఆ పరమపదము,సూర్యుడు ప్రకాశామివ్వలేని, చంద్రుడు కాంతి ఇవ్వలేని, అగ్ని భాసమానముచేయలేని నా పదము (పరమాత్మ పదము, పరందామము ఉపయోగించు (6). నా అంశయే జీవలోకమునందు ప్రతిజేవిలొనూ స్థితిగలిగి ప్రకృతితోకలిసి మనస్సు, జ్ఞానేంద్రియములను ఆకర్షింపుచున్నది(7). ఈశ్వరుడు (పరమాత్మ అంశ) ఎప్పుడు శరీరగాతుదగునో, ఎప్పుడు శరీరమునుండి నిర్గమించునో , వాయువు ఒకచోటినుండి వేరొకచోటికి వీచి గంధమును తనతో తీసుకు వెళ్ళినట్లే,అట్లే ఈశ్వరుడుపంచ జ్ఞానేంద్రియ ములను, మనస్సును తీసికోనివేళ్ళును (8 ).జీవులలోనుండుజీవాత్మ(పరమాత్మ అంశ)పంచ జ్ఞానేంద్రియముల తొనూ, మనస్సు తొనూ శబ్దాది విషయములను అనుభవిం చును(9). జీవాత్మ శరీర ధారణ చేయునపుడు, శరీర విసర్జన చేయునప్పుడు,శరీరమందు స్థితుడై విషయభోగములననుభవించునప్పుడు అగ్నానులైనవారు జీవాత్మను గుర్తింప లేరు. జ్ఞానులే గుర్తింపగలరు(10) సదా అభ్యాసపరులైన యోగులు తమ ఆత్మయందు పరమాత్మను చూచు చున్నారు. ఆత్మజ్ఞానములేని అవివేకులు అభ్యాసముచేసినను ఆ ఆత్మను కనుగోనజాలరు(11). సర్వ పపంచమును ప్రకాశవంతము చేయు సూర్యునువేలుగు,చంద్రుని కాంతి, అగ్ని యొక్క తేజస్సు నా(పరమాత్మ)వల్లనే వచ్చు చున్నవి(12) .నేను భూమియందు ప్రవేశించి నా ఓజస్సుతో సకల ,భూతములను ధరించి, పోషించుచున్నాను. రస స్వరూపుడైన చంద్రుడనై సర్వ ఓషధులకు పుష్టినిచ్చుచున్నాను(13).

**అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహమాశ్రితః;ప్రాణాపాన సమాయుక్తః పచమామ్యన్నంచతుర్విధమ్ 14**.**

నేను వైశ్వానరుడనై ప్రాణుల జఠరాగ్ని రూపమున ఆవేశించి ప్రాణాపాన వాయువులతో కలసి నాలుగు విధము లైన భోజనమును జీర్ణము చేయుచున్నాను(14)(నాలుగు విధముల అన్నమానగా, భక్ష్యం, భోజ్యం, లేహ్యం,చోష్యం). నేను సమస్త ప్రాణులయొక్క హృదయకుహరమందుండి మరపు , జ్ఞాపకము , జ్ఞానము లకు కారణమై ఉన్నాను.వేదములచేత తెలియబడినవాడను,వేదాంత కర్తను,వేదవిదుడను (15).సర్వభూతములయందును క్షరుడు,

అక్షరుడు అను రెండు విధముల పురుషులు ఉన్నారు.సర్వ ప్రాణల శరీరములు క్షరుడౌ పురుషుడనీ,కూటస్థమం దుండు పురుషుడు అక్షరుడనీ తెలియవలెను(16).ఏవరు అవినాశి యై,మూడు లోకములను భరించుచున్నాడో,అట్టి ఈశ్వరుడు పరమాత్ముడని, ఉత్తముడనీ తెలిసికొనవలయును(17).**పరమాత్మ.పరమేశ్వరుడు, ఉత్తముడు అనే నాశ రహిత పరమాత్మ అంశయే,కూతస్తామందున్న అవినాశ జీవాత్మ.** ఏ కారణమున నేను క్షరుడను గానో,క్షరమగు దానికంటే శ్రేష్టుడను, అక్షరునికన్న (జీవునియందున్న ఆత్మ) కన్న ఉత్తముడను కనుక వేదములవల్ల పురుషో త్తము డనబడుచున్నాను(18).ఓ,అర్జునా!ఎవరు నన్ను పురుషోత్తముడు గా తెలిసికోన్నాడో అతను జ్ఞాని. జ్ఞానియైనవాడు నన్ను పురుషోత్తముడు గా తెలిసికోనును. అట్టి జ్ఞాని నన్ను వాసుదేవునిగా(అన్ని భూతములయందు స్థితి యైన వాడు) తెలిసికొని భజింపుచున్నాడు(19).ఓ, లే, కృతకృత్యుడవుకమ్ము(20)."

16 పదునాఅవ అధ్యాయము –దేవాసుర సంపద్విభాగయోగము –మొత్తము శ్లోకములు 24

శ్రీ భగవానుడు చెప్పుచున్నాడు:"భయములేకుండుట,సత్వసంసుద్ధి,జ్ఞానయోగమందు ధ్రుఢత్వాము,దానము, ఇంద్రియనిగ్రహము,యజ్ఞము, వేదాధ్యయనము,తపస్సు, అర్జవము(ఋజువర్తనము)(1)అహింస, సత్యము, కోపము లేకుండుట .శాంతి, త్యాగము, అపైశునము(చాడి లుచేప్పకుండుట),అన్ని భూ తములల్యందు దయ, లోలత్వము లేకుండుట, సిగ్గు, మార్దవము.చపలత్వములేకుండుట(2) తేజస్సఓర్మి,ధైర్యము(ధృతి ),శౌచము,ద్రోహబుద్దిలేక గర్వములేక, మొదలైన దైవీ సంపదతో పుట్టినవాని గా తెలిసికొనుము, అర్జునా!(3).కపటము,త్రిఅజ్ఞానము, దర్పము,క్రోధము,పౌరుషము మొదలైనవాటితో పుట్టినవాడు అసురి ప్రవృత్తి కలవాడు(4).దైవీ సంపద ముక్తి దాయ కము, అసురీ సంపద బంధకారణమని తెలిసికొనుము అర్జునా!నేవు దైవీ సంపదతో జన్మించినవాడవు ,కనుక దుఃఖ పడకు(5). ఓ,అర్జునా! ఈ లోకములో రెండు విధములైన మనుజులున్నారు. దైవిలక్శ్నములుకలవారు కొందరు,అసురీ లక్షణములు కలవారు కొందరు.అసురీ లక్షణములు గలవారు కొందరు. దైవీ లక్షనములగురింఛి చెప్పితిని. ఇప్పుడు అసురీ లక్షనములగురింఛి చెప్పెదను, వినుము(6)అసురీ స్వభావముగాలవారియందు ప్రవృట్టి,నివృత్తి తెలియనేరరు. వారియందు శౌచము లేదు. ఆచారములేదు. సత్యము కూడా లేదు(7).వారు ఈ జగత్తు అసత్యమనీ,ఈశ్వరుడు లెదనీ,కామప్రేరిత స్త్రీ పురుష సంగమము వల్లనే సృష్టి జరుగుతుందనీ,కావున సృష్టికి కామముకన్న వేరోకతిలేదని వాదించువారు అసురీ ప్రవృత్తి గలవారని తెలియవలెను(8).ఈ దృష్టితో,చెడిన మనస్సుగాలవారై,ఉగ్రకర్మలుచెయుచూ, అల్పబుద్దిగాలవారై జగత్తును వినాశనము చేయ పుట్టుచున్నారు(9).డంభము, దురభిమానము,మదము మొదలగు అసురీ లక్షణములతో తమ కోరికలు నేరవేరుతకు ఎత్తి కార్యములుచేయుతకైన సిద్దపడుదురు.దురాచారములను తమ మొహమువలన గ్రహించి ప్రవర్తించెదరు(10).అపరిమితమైన చింతతో, ప్రలయంతమువరకు కామ భోగములె ఉత్తమమనీ, అవియే పరమార్థమనీ భావింఛి(11)వారు ఆశపాశ బంధితులలై కామ క్రోధములకు లోనై, కామ భోగములకోరకై, అన్యాయముగా ధనసంపాదన కోరుచున్నారు(12).ఇప్పుడు నేను కోరినది లభించినది ఇట్లే నేను కోరికలు తీర్చుకోనగలను అనే భావనతో తన దగ్గర చాల ధనమున్నదనియును, ఇంకా ఎక్కువ సంపాదింప గలననియు

అనుకుంటారు(13).'నేను ఈ శత్రువును వధించితిని.ఇంకను శత్రువులను వధింపగలను.నేనే సర్వాది పతిని.నేనే ఈశ్వరుడని, నేను బలవంతుడను.నేనే సిద్దుడను, నేనే సుఖిని.'(14)' నేనే ధనవంతుడను. నేను యజ్ఞము చేసెదను.నాతో సమానుడు లేదు. నేను దానమిచ్చేదను.నేను సంతోషించెదను, అని అజ్ఞానాందులై(15)అనేకములైన మొహభ్రాంతులకు లోనై ,కామభిగాములయండు మునిగి మలినపూరితులై నరకమున పాడుచున్నారు'(16). అట్టివారు,ఆత్మస్తుతి పరాయణులై,ధన మధాందులై దాంబికముతో, ,శాస్త్ర విరుద్ధముగా ,యజ్ఞములుచేయుచు తన గొప్పతనము చాటింపుకొంటారు(17).అహంకారము,బలము, దర్పము,కామము,క్రోధములను ఆశ్రయించినవారై తనయండును,ఇతర్లయండును ఉన్న నన్ను అసూయతో చుచుచూ ద్వేషిచెదరు (18) అట్లు పరమాత్మను ద్వేషింపు నరాధములు తిరిగి తిరిగి ఈ అసురీ యోనులలోనే జన్మపొండెదరోదేదరు(19).ఓ,అర్జునా, ఈ రాక్షస ప్రక్రుతియున్న మనుజులు ప్రతిజన్మయండును అసురీ యోనులలోనే జన్మించుతూ చివరికి అధోగతి పాలగుచున్నారు(20). కామ,క్రోధ,లోభాములనే ఈ ముడునూ మనుజునకు ప్రబలశత్రువులు, నరక ద్వార ములు.ఈ మూడునూ ఆత్మ నాశన కారులై మనుజుని అధోగతికి లాగుతవి.కనుక ఈ మూడింటినీ త్యజింపవలెను(21).ఓ,అర్జునా! ఈ మూడింటిని అధిగమించినవాడు శుభ కర్మలే ఆచరించును. అప్పుడు అతనికి పరమపదము పొంద వీలగుచున్నది(22)శాత్రవిధిని అతిక్రమించి విశ్రుంఖలముగా ప్రచ్వర్తించూ మనుజుడు సిద్ధిని పొందజాలడు.సుఖమును కూడా పొందలేడు. మోక్షము పొందలేడు(23).కర్తవ్యాకర్తవ్యములను తెలిసికొనుటకు శాస్త్రమే ఆధారము,ప్రమాణము. కావున నీవు శాస్త్ర ప్రమాణ ముగా ఆచరించి, నీ కర్తవ్యమును పాటింపుము(24)."

17.పదునేడవ అధ్యాయము –శ్రద్దా త్రయ విభాగ యోగము ---మొత్తము శ్లోకములు –28

అర్జునుడు చెప్పుచున్నాడు:'"ఓ,కృష్ణా! శాస్త్ర విధిని వదలి భక్తీ శ్రద్దలతో యజ్ఞమునుగానీ, ఆరాధనగానీ కొందరు చేయుచుందురు.వారి నిష్ఠ సాత్వికమా,రాజసమా, తామసమా?(1)."

శ్రీ భగవానుడు చెప్పుచున్నాడు:" శాస్త్రోక్తము కాక కేవలము స్వభావమునననుసరించి, పుట్టిన శ్రద్ధ ,సాత్వికము, రాజసము, తామసమూ అను మూడువిధములుగానుండును(2),ఓ, అర్జునా! మానవులందరికి పుట్టుకతో ఎదో ఒక రకమైన శ్రద్ధతో ఉంటాడు, అతడు ఆ శ్రద్ధతోనే జీవితము గడుపును(3).వారిలో సాత్వికులు దేవతలను, రాజసికులు యక్ష, రాక్షసులను పూజింపుచున్నారు.తామసులు ప్రేత, భూత గణములను పూజించుచున్నారు(4).దంభము , అహంకారమ లతో,బలగర్వితులై,కోరికలయందాసక్తితో శాస్త్ర విరుద్ధముగా ఘోర తపస్సు చేయుదురు(5).శరీర గ్ర స్తు డనైన నన్ను (ఆత్మను) నిర్లక్ష్యము చేసి, శరీరమును శోషింపజేయుచు వారు అవివేకులు అసుర స్వభావము గల వారని తెలిసికొనుము(6).సర్వజనులకు వారి వారి కిష్టమైన ఆహారము కూడా మూడువిధములు.అట్లే, వారు చేయు యజ్ఞములు, దానములు, తపస్సులు కూడా మూడువిధములు(7).ఆయువు,బుద్ధి, బలము, ఆరోగ్యము,సుఖం, ప్రీతి మొదలగువానిని వృద్ధిపరచే నేయ్యి వంటిసిగ్ద పదార్తములు . ఓజస్సును వృద్ధిపరిచే స్థిరపదార్థములు, స్వభావమును

పెంచే హృదయ పదార్థములు సాత్వికులకు ఇష్టము(8). చేడుగాను, ఉప్పగానూ,పుల్లగానూ,అతివేదిగానూ, అతి కారముగానూ,రసవిహీనమై దాహమును కలుగజేయు పదార్థములు, దుఃఖ, రోగ, చింత కలుగజేయునవంటుటివి రాజసగుణమువారికి ఇష్టము(9).వందినతర్వాత ఓల జాము గడచినవి, రసహీనమైనవి, నిలువ యున్నవి, తినగామిగిలినవి,ఆశుద్ధమైనవి తామసులకు ఇష్టము(10).శాస్త్రసంమతమైనది, అగనము చేయుట తనవిధిగా గుర్తించి,ప్రతిఫలాపేక్ష లేక చేయు యజ్ఞము సాత్వికము(11).ఓ, భారతశ్రేష్టా! ఫలాపపేక్షతొనూ, వాంఛలచేత దంభము కోరకు చేయు యజ్ఞములు రాజస యజ్ఞములు(12).శాస్త్రసంమతముగానిది, అన్నదానరహితమైనది,మంత్రహీనమైనది, దక్షిణ ఇవ్వనిది,శ్రద్ధ లేని యజ్ఞము తామస యజ్ఞము(13). దేవ, బ్రాహ్మణ, గురుజన,జ్ఞానుల సేవ,శౌచము ఆర్జవము(ఋజువర్తనము),బ్రహ్మచార్యము,అహింస అనునవి శరీర సంబంధమైన తపస్సు(14). ఉద్రేకము కలుగజేయనిదియు,సత్యము,ప్రియమైనదియు,హితమైనదియు అగు వాక్యము,వేదాధ్యయనము,వాఙ్మయము వాక్ తపస్సు (15).ప్రశాంతమైన మనస్సు,సౌమ్యభావము,మౌనము, ఆత్మనిగ్రహము,భావసంశుద్ధి,అనునది మనసూ యొక్క తపస్సు(16)

**శ్రద్ధయా పరయా తప్తం తపస్తత్ త్రివిధం నరైః అఫలాకాంక్షిభిర్యుక్త్యైః సాత్వికం పరిచక్షతే 17**

ఫలాపెక్షలేని యోగులు,త్రివిధ తపస్సును బహు శ్రద్ధగా చేసిన, దానిని సాత్విక తపస్సు అందురు(17).ఇతరలునుడి సత్కారములు పొంద, గౌరవముకోరకును, పూజలుచేయించుకోనుటకును,కేవలము దంభముతో చేయు తపస్సు ఈ లోకమునందు అనిశ్చితమైన,అస్థిరమైన రాజస తపస్సు(18).మూర్ఖపు పట్టుదలతో,ఆత్మను పీదించుచూ,పరులను నాశనము కొరకు చేయు తపస్సు తామస తపస్సు(19). దేశమునందు, కాలమునందుపాత్రునకు, ప్రత్యుపకారము చేయలేని వానికి చేయు దానము సాత్విక దానము(20). ప్రత్యుపకారకాంక్షచేగాని,ఫలాపెక్షచేగాని అతికష్టముతో ఇవ్వబడుచున్న దానము రాజసిక దానము(21). దేశాకాలోచితముగాని, అపాత్రులకు,మర్యాడలేక, నిర్లక్ష్యముతో ఇవ్వబడిన దానము తామసిక దానము(22).పరబ్రహ్మ ను ఓం, తత్, సత్ అను మూడువిధములుగా చెప్పబడినది. వానిచేత బ్రాహ్మణులు, వేదములు, యజ్ఞములు పూర్వము తెలియబడినవి(23).అందువలన బ్రహ్మవాదు లయొక్క యజ్ఞములు, దానములు తపస్సు లనేవి ఓం అనిచెప్పి ఎల్లప్పుడూ ప్రవర్తించుచున్నవి(24).మొక్షాపేక్ష కలవారు ఏ ఫలమును అభిలషింపక వివిధములైన తపస్సు, దాన, యజ్ఞ క్రియలు చేయుదురు (25).ఓ, అర్జునా! సత్ అను పరమాత్మ నామము సత్యము, శ్రేష్టము అను సందర్భమున వాడబడుచున్నది. అటులనే ప్రశస్తమైన కర్మల యందు కూడా ఈ నామము వాడబడుచున్నది(26),యజ్ఞ,దాన, తపస్సు నందు ఉనికిని సత్యందురు. అట్లే పరమాత్మనుద్దేశిం చి చేయబడు కర్మలన్నియును సత్ గానే చెప్పబడుచున్నవి(27). అర్జునా! శ్రద్ధ లేకుండా చేయు దానమూ,తపస్సూ,యజ్ఞము మరి ఇతర శుభ కర్మలన్నియు అసత్ అని చెప్పబడుచున్నవి.అత్తివానివలన, ఈ లొకములొగానీ, పిత్రులొకములొగానీ ఫలితమెమీ లేదు(28)."

# భగవద్గీత-పరిచయం

18. పదునెనిమిదవ అధ్యాయము –మోక్ష సంన్యాసయోగము—మొత్తము శ్లోకములు 78

అర్జునుడు చెప్పుచున్నాడు:"ఓ, మహాబాహో! హృషీకేశా!కేశిని వధించినవాడా!సంన్యాసము, త్యాగము ల తత్వము వేరు వేరు గా తెలిసికొన ఇచ్ఛగలుగుచున్నది(1)."

శ్రీ భగవానుడు చెప్పుచున్నాడు:"జ్ఞానులు కామ్యకర్మలను విడచుట సంన్యాసమని తెలిసికొనిఉన్నారు. వివేకవంతులు సర్వకర్మల ఫలము త్యజింపుట త్యాగమన్నారు(2).మరికొందరు మనుషులు కర్మలన్నియును దోషయుక్తములు, విడువదగినవన్నారు.కాని యజ్ఞ, దాన, తపస్సు కర్మలను విడువగూడదు(3).**యజ్ఞ,దాన, తపస్సు లు మనుషులకు విద్యుక్త కర్మలుగా తెలిపిరి.వీటిని కృతజ్ఞతాభావముచే ఆచరింప వలయును.అందువలన అందు ఫలా కావు.అవి చేయవలసినదే. ఎందువల్లననగా, ఆ కర్మలవల్ల మనుష్యులను పావనము కలుగుచున్నది(5) ఈ కర్మలు చేయకపోయిన కృతఘ్నత అంటుతుండి. చేయుటవల్ల కృతఘ్నతా పాపము నుడి ముక్తి గలిగి పావనులగుచున్నారు.** కనుక ఓ,పార్థ! యజ్ఞ,దాన,తపస్సు కర్మలను ఫలాపెక్షలేక చేయుట ముఖ్యమని నామతము(6).నియతమైన కర్మలు సంన్యాసము తగదు. మొహమువల్ల ఆ కర్మలు విడుచుట తమోగుణ స్వభావమై ఉన్నది(7)శరీర క్లేశమునకు భయపడి,కర్మలన్నీ దుఃఖ హేతువనే అభిప్రాయముతో,కర్మలను త్యజింపుట రజోగుణ తత్వమనీ అందువల్ల కర్మఫల త్యాగ ఫలము పొందనేరదు(8).ఓ, అర్జునా!నియమితమైన కర్మలు చేయవలసినదేనన్న భావముతో చేసి,దాని ఫలమును త్యాగాముచేసిన అది సాత్విక త్యాగం అవుతుంది(9).సత్వ గుణము వాడు,మేధావి,సంశయరహితుడు, త్యాగాశీలుడు,శోకమయమైన కర్మలను ద్వేషింపడు. అట్లే సుఖమయ కర్మలయందాసక్తి చూపడు(10).**కొన్ని కారణములనిఫలము** ఉంటుంది.త్యాగముచేయనివానికి (కర్మఫలము త్యాగాముచేయనివానికి) మరణానంతరము (శరీర విసర్జన తరువాత)ఎదో ఒక కర్మఫలము అనుభవింపక తప్పదు(అనగాపూర్తిగా స్వర్గసుఖములు, పూర్తిగా నరక కష్టములు లేక మిశ్రమమైన సుఖ, కష్టములు).కాని కర్మఫలము త్యాగాముచేసిన సంన్యాసికి ఈ అనుభవ ముండదు(12).ఓ,మహాబాహో! సర్వకర్మల సిద్ధి కొరకు సాంఖ్య సిద్ధంతము రీత్యా ఐదు కారణములు చెప్పబడినవి(13).కర్మలసిద్ధియండు 1.దేహము(అధిష్టానము),2,కర్త,3.వివిధ ఇంద్రియములు,4.అనేకవిధములైన క్రియలును,5.దైవము కారణములుగా చెప్పబడినవి(14).మానవుడు శాస్త్రాబద్ధమైన కర్మలైనను, శాస్త్రసమ్మత ముగానికర్మలుగానీ, చేయుటకు ఆ ఐదే కారణములు(15) కాని, వివేకహీనుడు ఈ కర్మలకన్నిటికీ ఆత్మనే కారణముగా చెప్పుట ఆ వ్యక్తియొక్క అజ్ఞానమే కారణము(16). **దేహభ్రాంతి విడిచి అన్ని కర్మల ఫలము పరమాత్మకే వదలిన,శరీరగాతుడైన ఆత్మకు కర్మలు అంటవు. ఐనప్పటికీ కర్మలు చేయడానికి కారణము పైన చెప్పిన ఐదు కారణములే.కాని వివేకహీనులు (దేహబుద్ధి వదలని మానవులు) ఆ కర్మలకు తాము కారణముగాక వేరొకరిన (ఆత్మను) కారణముగా చూపింప ప్రయత్నింతురు.** ఎవనికి నేనే కర్తనను భావములేదో ,ఎవని బుద్ధి ప్రాపంచిక విషయముల కతీతమో అట్టివాడు ఈ లోకములోని అన్ని ప్రాణులను చంపినను ఆ కర్మకు బాధ్యుడ కాదు(17). కర్మ చోదనము (కర్మ చేయుట), జ్ఞానము(కర్మ యొక్కవిషయము), జ్ఞేయము(కర్మను గురించి తెలియవలసినది) ,పరజ్ఞాతా(కర్మ ఫలమును తీసికోనువాడు) అను మూడుగానుండును.అట్లే కర్మసంగ్రహము (కర్మ యొక్క భాగములు) సాధనము, కర్త,క్రియ అను మూడు భాగములుగా నుండును(18).సాంఖ్య శాస్త్రమునందు జ్ఞానమును,కర్మను,కర్తను గుణభేదమునను సరించి మూడువిధములుగా చెప్పబడినది(19).విభక్తములైన అన్ని భూతములయందు అవిభక్తమై, నాశనములేని ఒకే ఒక భావమును కాంచుచున్న ఆ జ్ఞానము సాత్విక జ్ఞానము(20). ఎవరు సమస్త ప్రాణులయందున్న పరమాత్మ వేరు

వేరుగా భావించి చూచుచున్నాడో, వాని జ్ఞానము రాజస జ్ఞానమని తెలుసికో(21).ఏదైతే ఆరాధన చేయునదియె పరమాత్మయనియు, నిర్హేతుహముగా దానినేపరమాత్మ యని నమ్ము జ్ఞానము తామసిక జ్ఞానముగానెరుగావలయును(22).సంగరహితమైనదియు (లంపటత్వములేనిది),ధర్మయుక్తముగా నియతమైనదియు , రాగద్వేషారహితమైనదియు, ఫలాపేక్ష లేక చేయబడునదియు కార్యము సాత్విక కార్యమనబాడును(23).ఏ కర్మ,ఫలాపెక్షతో, బహుప్రయాసతో, అహంకారముతో చేయబడుతుందో, అది రాజస కర్మ అని తెలుయవలయును(24) కర్మ యొక్క పరిణామము చూడక, హాని, హింస, తన సామర్థ్యము తెలిసికొనక మూర్ఖత్వముచే చేయు కర్మలు తామసిక కర్మలు(25).మొహమునుండి ముక్తుడు,అహంకారరహితుడు, ధైర్యోత్సాహములుకలవాడు,కార్యము సిద్ధించినా, సిద్ధింపకపోయినా ఒకే ద్రుష్టికలాడు సాత్విక కర్త(26). రాగయుక్తుడు, కర్మఫలాపెక్ష కలవాడు,లోభి, హింసాస్వభావముకలవాడు,శుచిత్వములేనివాడు,హర్ష శోకయుక్తుడు రాజస కర్త గాతెలియవలెను(27)ఇంద్రియముల మీద ఏ మాత్రము నిగ్రహములేనివాడు,పామరుడు,మూర్ఖుడు,వంచకుడు మోసగాడు,సోమరి, కాలయాపనచేయువాడు,దుఃఖముతో నిద్దినవాడు తామసిక కర్త గా తెలియవలెను(28). ,ఓ.అర్జునా!ఇప్పుడు, గుణసంబంధముగా బుద్ధి యొక్కయు,ధృతి (ధైర్యముయొ క్కయు)వేరువేరుగా మూడు విధముల విభాగము చెప్పుచున్నాను,వినుము(29).ప్రవృత్తిమార్గము,నివృత్తిమార్గము,కార్యము,అకార్యము, భయము, అభయము , బంధములు, మోక్షము యదార్థముగా తెలిసికొను బుద్ధి సాత్విక బుద్ధి(30).ఓ,పార్థా!ధర్మమూ, అధర్మము, కార్యము, అకార్యము ల యదార్థ స్థితి తెలియని బుద్ధి రాజస బుద్ధి గా తెలిసికొనుము(31)అర్జునా!తమోగునబుద్ధి అగ్నానముచే ఆవరింపబడడినదై అధర్మమును ధర్మముగాన్, అకార్యమును కార్యమును గాను తెలిసికొనును(32).అర్జునా! ఏ ధృతి(ధైర్యము) యోగమునందు మనసూ, ఇంద్రియములను,ప్రాణము లను చలింపని ధారణ శక్తి తో నిలపగాలుగునో, దానిని, సాత్విక ధృతి అని తెలియవలెను(33).అర్జునా! ఫలాపెక్షచేత ధర్మ కామములను ధరింపచేయుచున్నదో, దానిని రాజస ధృతి యందురు (34) .అర్జునా!, చింత, భయము, నిద్ర, స్వప్నము,శోకము, మదము,విచారము విడువని దుర్బుద్ధియైన వాని ధృతి తామసమని తెలిసికో(35).ఓ, భరతశ్రేష్టా!ఇప్పుడు మూడువిధములని సుఖములను చెప్పుచున్నాను.ఏ సుఖా భ్యాసమువల్ల రమించుచున్నాడో, దుఃఖనాశనము పొందుచున్నాడో దానిని సాత్విక సుకముగా తేలియవలెను (36).**రమించుట, దుఃఖ రహితము శాశ్వతము గా నుండుటను సాత్విక సుఖ రూపము గా గుర్తింపవలెను**.**ఇట్టి శాశ్వ తత్వము ఒక్క పరబ్రహ్మ సేవచేతనే సాధ్యము**. అట్టి సాత్విక సుఖము ప్రారంభమున విషమువలె నుండి, అంతమున అమృతతుల్యమై ఆత్మబుద్ధి ప్రసాద శక్తి గలది గా నుండును(37). విషయేంద్రియ సుఖములు మొదట అమ్రుత తుల్యముగానుండి చివరికి విషముగా మారును. అట్టి సుఖములు రాజస సుఖములుగా తెలియబడు చున్నవి(38).ఆరంభమునందును, అంతమందును మోహము కలుగజేయునది, నిద్ర, అలసత్వము. ప్రమాదము వలన జనించు సుఖము తామస సుఖము(39)ప్రకృతివల్ల జనించిన ఈ మూదుగుణములచేత పృధ్వియండదుగానీ, స్వర్గమందుగానీ దేవతలలయందు గానీ ముక్తులైన వారెవ్వరూ లేరు(40).అర్జునా! బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులకు వారి వారి స్వభావములకు అనుగుణముగావారి వారి కర్మలు విభజింపబడిబడినవి(41).శమః(అంతఃకరణ నిగ్రహము), దమ (ఇంద్రియనిగ్రహము),తపస్సు, శౌచము,సహనము, ఋజుత్వము జ్ఞానము(శాత్రమువలన తెలిసికొన్నవిషయము )విజ్ఞానము(అనుభవమువలన తెలిసికొన్న విషయము),ఆస్తికబుద్ధి (పరమాత్మ యొక్క చింతనా బుద్ధి ) అనునవి బ్రాహ్మణుని ప్రారంవిద్యుక్త కర్మలు(42).శౌర్యము,తేజస్సు, ధైర్యము,దక్షత్వము, యుద్దమందు పారిపోకుండుటఈశ్వర భావము ,దానము,

అనునవి క్షత్రియుని స్వభావ కర్మలు(43).వ్యవసాయము, పసుసంరక్షణ వ్యాపారము వైశ్యుని స్వభావ కర్మలు. అన్ని వర్ణములవారి సేవ శూద్రుల కర్మ(44).మానవుడు తమ తమ కర్మలయందు నిస్సందేహముగా సిద్ధి పొందును.అట్లు సిద్ధి పొందుటకు వారి వారి విధులను చెప్పుతున్నాను (45).జీవులయొక్క ప్రవృత్తి (ఉత్పత్తి, వృద్ధి) ఎవనివలన కలిగినదో, ఎవరు సర్వాంతర్యామియో వాటన్నింటిని మానవుడు స్వకర్మచే ఆరాధించి సిద్ధిని పొందుచున్నాడు(46).స్వధర్మము హేయమనిపించినా,పరధర్మము చక్కగా ఆచరిం పగలిగినా , అట్టి పరధర్మ నిర్వహణ కన్న , హేయమనుకున్న స్వధర్మము చేయుట చే పాపమంటడదు(47). కౌన్తేయా!అన్ని కర్మలు, పొగచే కప్పబడిన అగ్నివలె, ప్రారంభమున దోషములతోనే యుండును (48). సర్వత్రా ఆసక్తిరహితుడై,కోరికలులేనివాడై,ఆత్మనుజయించినవాడైన, సంన్యాసముచేత నైష్కర్మసిద్ధి పొందుచున్నాడు(49). అర్జునా! సిద్ధి పొందినవాడు పరమాత్మ ను ఎటులపపొందుచున్నాడో, అటులనే జ్ఞానముయొక్క ఉత్తమమైన నిష్ఠ ఎదియో సంక్షిప్త ముగా చెప్పెదను(50).విశుద్ధియైనబుద్ధితో,ధైర్యముతో తనను నిగ్రహించుకొని ,శబ్దాదులను విడిచి, రాగాద్వేశారహితుడై (51)పరిశుభ్రమైన ఏకాంతప్రదేశమున త్రికరనశుద్ధిగా ధ్యానయోగ నిష్టతో, వైరాగ్యమును ఆశ్రయిం చి(52)అహంకారమును, బలమును, దర్పమును విడిచి. కామక్రోధములను,పరిగ్రహము(దానము పుచుకోనుట )విసర్జించి,మమతారహితుడై(దేనియందును మోహము పెట్టుకోనక , సర్వ భూతములయందు సమానత్వము గానుందుట మొహముకాదు),శాంతియుతుడైన మానవుడు బ్రహ్మత్వము పొందుటకు యోగ్యుదగుచున్నాడు(53).పర బ్రహ్మ భావము పొందినవాడు,ప్రసన్నాత్మడై దేనికి శోకింపడు,దేనిని ఆశింపడు, సర్వ ప్రాణులయందు సమబుద్ధిగలిగి ఉత్తమ మైన నా భక్తిని పొందుచున్నాడు(54).ఇట్లు భక్తుడైనవాడు,నేనెవరో (పరమాత్మ ఎవరో) ఎటువంటి ప్రభావము గలవాడినో గ్రహింపుచున్నాడు. అటుపిమ్మట నాసాయుజ్యము పొందును(55).అన్ని కర్మలనుఎల్లాప్పుడు చెయుచున్ననూ, పూర్తిగా నాశరణు పొందినవాడు నాఅనుగ్రహమువల్ల శాశ్వత పరమంపదము పొందుచున్నాడు(56) **అనగా ఎవ్వరైతపరబ్రహ్మ తత్వము తెలిసికొని బ్రహ్మ సాయుజ్యముపొందేనో,ఆటువంతివాడు ఎల్లాప్పుడు కర్మలు చేయుచున్నను పరమపదము పొందియే** ఉండును.అందువలన, అర్జునా! సర్వకర్మలను మనసా, వాచా, కర్మణా నాకే వదలి నాపరాయణుదవై, బుద్ధియోగమును అవలంబించి చిత్తము నాయందే నిలుపుము(57). నీవు నీ చిత్తమును సర్వదా నా యందే నిలిపి నా అనుగ్రహము పొందినయడల,నా అనుగ్రహమువల్ల సమస్త సంకటములను అధిగమించగలవు. నీవు, అహంకరింఛి అట్లుచేయనిచో నశించి పోయేదవు(58).అహంకారమువలన నీవు ఈ యుద్ధము చేయననుచున్నావు.నీ ప్రయతనము వ్యర్ధము. నిన్ను నీ ప్రకృతి యుద్దముచేయ నియోగింప గలదు(59).ఓ, అర్జునా! దేనిని మొహమువలన చేయ ఇష్టపడవో, దానిని నీ స్వభావ సిద్ధమైన నీ కర్మ బంధించుట వల్ల, పరవశుదవై కూడ చేసెదవు(60).ఈశ్వరు సర్వ భూతములయందు స్థితుడై (హృదయముననుండి ) యంత్రమువలె సర్వభూతములను తన మాయ చే పరిభ్రమిమ్పచేయుచున్నాడు(61).అర్జునా! అందువల్ల ఆ పరమాత్మనే శరణుకోరుము.అతని అనుగ్రహమువలన పరమ శాంతి, ఉత్తమమైన స్థానమును (పరమపదమును)పొందెదవు(62).ఇది రహస్యములలోకేల్ల రహస్యమైన జ్ఞానము,నీ కొరకు చెప్పబడినది.ఈ జ్ఞానమును పూర్తిగా విశ్లేషించి, నీకు తోచినట్లుచేయుము(63).

**సర్వ ధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ;అహం త్వాసర్వ పాపెభ్యో మొ క్షయిష్యామి మా శుచః 66 ****

సర్వధర్మములను నా యందు విడిచి, నన్నే శరణు పొందుము.అన్ని పాపములనుండి నిన్ను ముక్తుడను చేసెదను.శోకము వీడుము (66).**ఈ శ్లోకము గీతయండలి సారము గా పరిగణింపబడుచున్నది.అన్ని ధర్మములు**

**విడుచుటయనగా, శృతి, స్మృతి చెప్పిన సర్వ కర్మలు (ధర్మములు, అధర్మములు)పూర్తిగా పరమాత్మ పరము చేసి,పరమాత్మ కర్త, కర్మ, క్రియగా తెలిసికొని శరణు పొందుట.** నీ కొరకు చేసిన ఈ బోధ రహస్యము కనుక, తపస్సు చేయని (నిష్ఠ తో ధ్యానముచేయని)వానికిగానీ,భక్తిరహితునికిగానీ,శుశ్రూష చెయనివానికిగానీ,పరమాత్మను ద్వేషింపు వానికిగానీ చెప్పకూడదు(67).నాయందు భక్తిగలిగి యోగ్యునకు ఈ గీతా రహస్యము బోధించినవానికి నా సాయుజ్యము లభించును. ఇందుకు సందేహములేదు(68).అట్లు బోధించినవాడు, మనుష్యులలో నాకు ప్రియముకలిగించు వాడు వేరొకడులేడు.ఆటువంటి వాడు ఈ భూమిపై ఇకముందు కూడా ఉండరు(69). ధర్మ ప్రయోజనమైన మన సంవాదము గీతాశాస్త్రముగానెరిగి ఎవరు పఠించెదరో జ్ఞాన యగ్నుచేత నన్ను పూజించిన వాడగును(70).శ్రద్ధగాలవాడును, అసూయలేనివాడును ఈ గీతాశాస్త్రము వినెదరో వారు పాపములనుండి ముక్తులై, పుణ్య కర్మలు చేసినవారేలోకమునకు పోదురో అచ్చటికి వెళ్ళెదరు(71).అర్జునా ఈ గీతా శాత్రేమును ఎకాగ్రముతో మనసుతో శ్రవణము చేసితివికదా!ఓ, ధనుంజయా! అగ్నానమువలన కలిగిన నీ మోహము నశించినదా?(72)."

అర్జునుడు చెప్పుచున్నాడు:'ఓ, అచ్యుతా!నీ అనుగ్రహమువలన నా మోహము నశించినది.జ్ఞానము పొందితిని.ఇప్పుడు సంశయ రహితుదనైతిని, నీ ఆజ్ఞ నిర్వర్తిమ్చేడను(73)."

సంజయుడు చెప్పుచున్నాడు:'ఈ విధముగా వాసుదేవునియొక్కయు, మహాత్ముడైన పార్తునియొక్కయు అద్భుతమైన, రోమహర్షమైన ఈ సంవాదము వింటిని(74).వ్యాసభగవానుని అనుగ్రహమువల్ల,గుహ్యామైనదియు, పరమ ఉత్తమమైనదియు ఈ యోగమును స్వయముగా యోగీశ్వరుడైన శ్రీ కృష్ణుని వలన స్వయముగా చెప్పబడి నది, నేను ప్రత్యక్షముగా వింటిని(75).ఓ, రాజా! కేశవార్జునుల, అద్భుతమైన, పుణ్యకరమైన ఈ సంవాదమును తలచి, తలచి మాటిమాటికిని నేను సంతసిమ్పుచున్నాను(76).ఓ, రాజా! హరి యొక్క అద్భుత రూపమును తలచి తలచి విస్మయము కలుగుచున్నది.మరల మరల తలచుకొని సంతోషించుచున్నాను(77).ఎక్కడ యోగీశ్వరుడైన శ్రీ కృష్ణుడు ధనుర్ధారుడైన అర్జునుడు ఉందురో అక్కడ, సర్వ సంపదాలు,సర్వ విజయములు సుస్తిరమైననీతి యుండునని నా అభిప్రాయము(78).

ఒక మాట

పరమాత్మ మానుష దేహ గతుడై శ్రీ కృష్ణ పరమాత్మగా బోధించిన గీత, ఆయన వాక్యములు యథాతథము గా తెలుగు లో ఆయనయే వ్రాయించాడు.ముఖ్యముగా గీతను అనేకమందిపండితులు అనేకవిధములుగా అర్థముచేసికొని విశ్లేశించిరి.శంకర భగవద్పాదులు,శ్రీమద్రామానుజాచార్యులు,శ్రీమద్ మధ్వాచార్యులు,శ్రీమద్ వల్లభాచార్యులు ముఖ్యులు. వారి విశ్లేషణ, వారి వైదుష్యము, పాండిత్యం,శృతి, స్మృతి, పురాణాలు, ఉపనిషద్ లు ,బ్రహ్మసూత్రములు లయందు వారికున్న విశేష జ్ఞానము వారిని మానావులకన్న అధికులని తెలిజేయుచున్నది.శంకర భగవత్పాదులు గీతను సర్వ ఉపనిషద్సార న్నారు.ఉపనిషద్ లు వేదసారమైతే, గీత ఉప నిషద్ ల సారము కదా! అనగా వేదరహస్య ములన్ని సామాన్యుడు, పండితుడు అనే భేదములేక అందరికి అందుబాటులోనుంచ గీత అర్జునునకు బోధించినా అందరికి బోధించినట్లే. ఎందుకంటే ఆ గీత బోదన సంజయుడు కూడ విన్నాడు కదా.వివిధ వ్యాఖ్యాన కర్తలు శంకర భగవద్పాదులు చేసిన గీతా భాష్యము ప్రామాణికమై, మహర్షి వ్యాస సమ్మతమైనదని చెప్పుతారు.నాలుగు వేదముల విభాజన కర్త,అద్వైత సిద్ధాంత మును ప్రతిపాదించిన శంకర భగవద్పాదులను సమర్థిరించిరన్న, అద్వైతాన్ని సమర్థించి నట్లేగదా. అసలు వ్యాస

# భగవద్గీత-పరిచయం

మహర్షి సమర్ధన అవసరమా? సమాధానము అవసరమే అని వస్తుంది.ఎందుకంటే మహాభారత కర్త వ్యాస మహర్షి.భగవద్గీత అందులో భీష్మ పర్వగతము. వ్యాసమహర్షి దయవలననే సంజయుడు ఈ బోధ విని మనకు వ్యాస మహర్షి ద్వారా అందించాడు.వ్యాస మహర్షి తానూ మహాభారత కర్త యైనా, భగవద్గీత, మిగిలిన ఉపాఖ్యానములు సంకలనము చేసినట్లు తెలుపుటకు ఎవరు, ఎప్పుడు. ఎట్లు చెప్పిరో స్పష్టము చేసిరి. అనగా భగవద్గితను సంజయుడు చూసిన, వినిన బాధలో ఎవేరెవరు పాల్గొన్నారో నిర్దుష్టముగా వివరించెను. అందువలన భగవద్గీత యొక్క నిజమైన అర్ధము, దానిని ఎట్లు  అర్ధము చేసికోవాలో తెలిసినవాడు . అందునా ఆయన శ్రీ కృష్ణనకు సమకాలీనుడు. కావున ఆయన సమర్ధన అవసరమేగాదా.

భగవద్గీత సాక్షాత్ పరబ్రహ్మ మానవ దేహ రూపములో బోధించెను.  మహాభారతమును వ్రాసిన గణపతి ఓం కార స్వరూపుడు. అనగా పరబ్రహ్మ స్వరూపుడేగదా.కర్త, సంకలన కర్త యైన వ్యాసమహర్షి తన స్వరూపమేనని పరమాత్మ భగవద్గీత లోనే చెప్పెను.అందువలన, భగవద్గీత పరమాత్మ బోధ, పరమాత్మ స్వరూపుని కర్తృత్వములో, పరమాత్మ స్వరూపునిచే వ్రాయబడ్డది.  భగవద్గిత చెప్పిన పరమాత్మ తత్వమువల్ల అది పరమాత్మయే అగుచున్నది. ఫలశ్రుతిలో చెప్పిన వన్నియు యథాతథముగా పరమాత్మ ప్రోక్తములు.

వ్యాసమహర్షి,ధృతరాష్ట్రుడు అధర్మ వృక్షముయొక్కమూలముగా చెప్పను, చెట్టు మూలమ భూమిలోనుండి ఎవరికీ కనబడవు. అట్లే ధృతరాష్ట్రుడు కనబడని అధర్మ స్వరూపుడని వ్యాసమహర్షి చెప్పెను. అట్టి  ధృతరాష్ట్రుడు భగవద్గిత ప్రారంభములో ధర్మ క్షేత్రే అని' ధర్మ' పదమును పలుకుట వింతగాలేదా! ధృతరాష్ట్రుడు తానూ అధర్మము చేసినా, పాండవులు ధర్మపరులని గుర్తించి,ధర్మ యుద్ధము జరిగిన తమకు(అధర్మపరులైనా)జయమునిశ్చయమని నమ్మకముతో ఉన్నాడు."పాండవులు ధర్మయుద్ధమే చేసిన భీష్మ,ద్రోనులను చంపలేరు.భీష్మ ద్రోణులు చావకపోయిన పాండవులు యుద్ధమును గెలువరు." ఇది ధృతరాష్ట్రుని గట్టి నమ్మకము. అందువలననే, సంజయుడు ధర్మరాజు, భీష్మ ద్రోణ,కృపాచార్య, శల్యుల విజయ ఆశీర్వాదము పొందెనని చెప్పినా యుద్ధము ఆప గలిగికూడ ఆపలేదు.అటులనే విశ్వరూప సందర్శనము తరువాత సంజయుడు, భీష్మ ద్రోణులు కాలముచే మ్రింగబడి  హతులౌతచెప్పెను.అప్పుడు కూడా ధృతరాష్ట్రుడు యుద్ధములో జయము తమకేనని,భీష్మ ద్రోణుల కాలంతరమున జరుగునేకాని యుద్ధమందు కాదని నమ్మకముతో యుండేను శ్రీ కృష్ణుడు అర్జునుని యుద్ధముచేయ ప్రోత్సహించి, జయము నీ దేనని చెప్పుట కూడ, సంజయుడు ధృతరష్ట్రునకు నివేదించినను అతని నమ్మకము సడలలేదు. సంజయుచడు, గీతాబోధ తరువాత "ఇక్కడ యోగిశ్వరుదన శ్రీ కృష్ణుడు ఉంటాడో, ఇక్కడ ధనుర్ధారి యిఅన అర్జునుడుఉంటాడో అక్కడ విజయము తప్పదని నా మతము"  అని కూడా చెప్పెను. ధృతరాష్ట్రుని నిశ్చయము మారలేదు. దీనికంతకూ కారణము "ధర్మ"మనేదాని మీద, అధర్మపరుడైనా, అతనికున్న విశ్వాసము. గాంధారి కూడా అదే పంథాలో ఉన్నది.వ్యాసమహర్షి గాంధారి ఒక గొప్ప పతివ్రత, పార్వతీదేవి ఉపాసకురాలు.దివ్యశక్తులున్న వనిత గా చెప్పెను.. కాని ఆమె చాల ఈర్ష్యాళువు. యుధిష్టురిని జననము విని తన గర్భమును ఛిన్నముచేసుకున్నది , ఈర్ష్యచే. ఆమె కూడా యుద్ధమును ఆప లేకపోయింది. దుర్యోధనుడు యుద్ధమునకుముందు ఆమె వద్దకువచ్చి యుద్ధములో విజగెలుయము  కలుగునట్లుగా దీవింపమనియడుగగా, ఆమె ధర్మమే గెలుస్తుందని ఆశీర్వాదమిచ్చినది.  అంతటి ఈర్ష్యాళువు పాండవులు (ధర్మపరులు) గెలువవలెనని అనుకుంటుందా! అదీ తనపుత్రులపై.అమెకూడ పాండవులు" ధర్మ యుద్ధమే చేసెదరు.శ్రీ కృష్ణుడు ఎక్కడ ఉంటె అక్కడే ధర్మముంటుందని నమ్మకము గలది". ఆమె తన కుమారులు ఓడిపోవలెనని

కోరదు.పాండవులు ధర్మయుద్ధముచేయుదురనీ తెలుసు.అటువంటప్పుడు భీష్మ ద్రోణు లను గెలువలేరు. కాబట్టి ధర్మమే గెలుపొందునని ఆశీర్వదించింది.ధృతరాష్ట్రుడు, గాంధారి ధర్మము గా యుద్ధము జర్గిన తమ కుమారుల గెలుపు నిశ్చయమని నమ్మిరి. శ్రీ కృష్ణుడు పాండవుల పక్షములో చేరుటకు ప్రబల కారణము ధర్మరక్షణ,దుష్ట శిక్షణ. ధర్మరాజు, భీష్మ ద్రోణులనుండి విజయము పొందే ఆశీర్వచనము,దుర్యోధనుని దూషణలతో విసిగి భీష్మ ద్రోణులు తమ మరణము తామే కోరుకొను పరస్థితి కలుగజేసింది. శ్రీ కృష్ణుడు గాంధారి ఆశీర్వాద బలము కూడా పాండవులకు లాభమయ్యేటటుల చేసెను.

భగవద్గీత అధర్మపరుడైన ధ్రుతరాష్ట్రున"' ధర్మ" అనుపదము ఉపయోగముతో మొదలై. సంజయునివాక్యం "నీతి" తో ముగుస్తుంది. సంజయుడు ధర్మపరుడు.ధృతరాష్ట్రునకు విశ్వాస పాత్రుడైన బంటు.సదా ధృతరాష్ట్రుని మేలు కోరేవాడు. అందువల్ల ధ్రుతరాష్ట్రునతో కటువైన మాటలు మాట్లాడినా ధృతరాష్ట్రుడు కోపగించుకోలేని పరిస్థితి గలిగింది. అట్టి సంజయుడు శ్రీ కృష్ణుడు, అర్జునుడు ఇక్కడ ఉంటె అక్కడ విజయము,నీతి ఉంటుం దన్నాడు.భగవద్గీతా బోధనలు ప్రత్యక్షముగా పొల్గొందిన సంజయుడు విజయము, నీతి నీ ప్రస్థావించుట ఆలోచింప చెస్తుంది. ధృతరాష్ట్రునకు మరొకసారి చేయు హెచ్చరికలో పాండవులకు విజయముతో పాటు నీతి నీ కూడా ఇచ్చెను.నీతి అనే పదానికి అనేక అర్థాలున్నాయి. వాటిలో ఈ సందర్భమునకు తగినవి,మంచి ప్రవర్తన,రాజనీతిలో దృక్పధము,రాజనీతిలో, సామాజిక ముగా నియమావళి,పథము.ఇవి అన్నియు పాండవులకున్నవని చెప్పుటలో సంజయుని ఆంతర్యము ధృతరాష్ట్రుడు తన కుమారులకు మేలుగలుగుటకు యుద్ధము నివారిమ్పమని సూచన. ఇంకొకవిషయము, మనందరికి ధ్వనింప చేయునది – ధర్మముతో జీవితము మొదలిడిన దొరుకునది" విజయము, నీతి".

భగవద్గీత బోధయంతయు ధర్మమూ, ధర్మసూక్ష్మమూ, ధర్మసంకటమూ ల మధ్య కర్తవ్యము నిరర్వర్తింపు కొనుటకు ఎట్టి మార్గాదర్శములు ఎన్నుకోనవలేనో సూచింపుటకు చేయబడ్డది.ధర్మము శ్రుతి, స్మృతి విధించిన నియమములు. అందు వర్ణాశ్రమ ధర్మములున్నవి.వీటి పరిధిలో సాంఘిక, గృహ్యా ధర్మములు కలువగా ఏర్పడ్డది మానవుని ధర్మము.వీటిని అతిక్రమించినదంతయు అధర్మము. ధర్మ పరిరక్షణలో ఏర్పడు క్లిష్ట పరిస్థితి లో ఎంచుకున్నది ధర్మసూక్షమము.ఒకవ్యక్తి ఒక సమయములో ఏది కర్తవ్యమో నిర్ణయింప కష్టమైనస్థితి ధర్మ సంకటము. వీటన్నిటినీ విశ్లేషించినది భగవద్గీత.